16-12Pg1fV.qxd:16-12Pg1fV.qxd 1/1/02 5:51 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

16-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 315 పేజీలు: 16 వెల: 6.50




**SHOWROOM: ANDHRA PRADESH:** RENAULT **VISAKHAPATNAM** Ph: 8527240397.



సోమవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీ అయిన మంత్రి నారా లోకేష్

# కేంద్రమంత్రి జయంత్ చౌదరితో మంత్రి నారా లోకేష్ భేటీ

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరితో భేటీ అయ్యారు. విశాఖపట్నంలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. విశాఖ జిల్లా పెదగంట్యాడలో 5 ఎకరాల స్థలాన్ని ఈ సంస్థ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గుర్తించిందని లోకేష్ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సంస్థ ఏర్పాటుతో అధ్యాపకుల అభివృద్ధి, పరిశ్రమల అవసరాలకు తగిన నైపుణ్య శిక్షణ, గ్రీన్ స్కిల్స్, డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ వంటి అంశాల్లో ఇది ప్రాంతీయ కేంద్రంగా సేవలందిస్తుందని వివరించారు. అలాగే రాష్ట్రంలో ఎన్‌సిబిఇటి అర్హతలను పెద్ద ఎత్తున స్వీకరించేందుకు ప్రత్యేక అనుమతి మంజూరు చేయాలని కోరారు. అంతకుముందు పార్లమెంట్ ప్రాంగణానికి చేరుకున్న లోకేష్‌కు పలువురు ఎంపీలు, మంత్రులు స్వాగతం పలికారు. టిడిపి పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఎంపీలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో లోకేష్ వెంట కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలు పాల్గొన్నారు.



సోమవారం శాంతివనంలో చెట్ల సంరక్షణ కేంద్రం పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

# విశాఖకు త్వరలో ప్రపంచ ఛాంపియన్లు రాబోతున్నారు

## ఎక్స్‌వేదికలో మంత్రి లోకేష్

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, త్వరలో విశాఖపట్నానికి ప్రపంచ ఛాంపియన్లు రాబోతున్నారని వెల్లడించారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా వైజాగ్ ప్రజల్లో తీవ్ర కుతూహలం నెలకొంది. "వైజాగ్... సిద్ధంగా ఉండు. ఈ నెలలోనే ప్రపంచ ఛాంపియన్లు వస్తున్నారు. వారెవరో ఎవరైనా ఊహించగలరా?" అంటూ లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ చిన్న పోస్ట్ ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. వస్తున్నది క్రీడా రంగానికి చెందినవారా, లేక టెక్నాలజీ లేదా వ్యాపార రంగంలోని దిగ్గజాలా అనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. సాధారణంగా ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల గురించి వెల్లడించే లోకేశ్, ఇలా సస్పెన్స్ క్రియేట్ చేస్తూ పోస్ట్ పెట్టడంతో అందరిలోనూ ఆసక్తి పెరిగింది. విశాఖను అంతర్జాతీయంగా మరింత ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకే ఈ కార్యక్రమం అని పలువురు భావిస్తున్నారు. ఆ ప్రపంచ ఛాంపియన్లు ఎవరు, వారు ఏ రంగంలో నిష్ణాతులు అనే వివరాలు తెలియాలంటే మంత్రి నుంచి రాబోయే అధికారిక ప్రకటన వరకు వేచి చూడాల్సిందేనంటున్నారు.

# సహాకరించండి..

>>విధానం తీసుకొచ్చాం అని వివరించారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే నైపుణ్య గణనకు కేంద్ర సహాయం కావాలని లోకేష్ కోరారు. దీనికి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో యువ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులకు అద్భుతమైన వేదికగా ఏర్పాటుచేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు మీట్ వై స్టార్టప్ హబ్ మద్దతుగా నిలవాలనివిజ్ఞప్తిచేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో ఎవి జిసిఎక్స్ఆర్, వేవ్ ఎక్స్ ఫ్రేమ్‌వర్క్‌కింద ఎఐన్నో ఎక్స్‌సార్ యానిమేషన్, ఏఆర్/విఆర్ ఇమ్మెర్సివ్ టెక్నాలజీస్ కోసం సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటుకు సహకారం అందించండి. ఇండియా ఎఐమిషన్ కింద రాష్ట్రంలో ఎఐ విస్తృతి వేగవంతానికి మద్ద తుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ వెంట కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపిలు ఉన్నారు.

# ఆధ్యాత్మికత ద్వారా విశ్వ చైతన్యం

>> కలిసి చంద్రబాబు దాదాపు నాలుగు గంటల పాటు ఆశ్రమాన్ని సందర్శించారు. కన్హాశాంతి వనంలో ఆధ్యాత్మిక, పర్యావరణ, విద్య, ఆరోగ్యపరమైన సదుపాయాలను గురించి సిఎంకు దాజీ వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన మందిరం, వెల్‌నెస్ సెంటర్, యోగా సదుపాయాలు, హార్ట్‌ఫుల్నెస్ ఇంటర్నేషనల్ స్కూల్, పుల్లెల గోపీచంద్ అంతర్జాతీయ శిక్షణ అకాడమీని ఈ సందర్భంగా సిఎం పరిశీలించారు. అదే విధంగా చెట్ల సంరక్షణ కేంద్రం, వర్షపు నీటి సంరక్షణ, వ్యవసాయ క్షేత్రాలను కూడా సిఎం చంద్రబాబు సందర్శించారు. ధ్యాన మందిరం సందర్శన అనంతరం దాని రూపకల్పన, సామర్థ్యం, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత గురించి సిఎం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దాజీ నివాసానికి వెళ్లిన సిఎం చంద్రబాబు దేశ విదేశాల్లో ఆశ్రమం ద్వారా అందుతోన్న సేవలు, నిర్వహిస్తున్న కార్యకలాపాలను గురించి తెలుసుకున్నారు. ఆధ్యాత్మికత ద్వారానే విశ్వ చైతన్యం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా అన్నారు శాంతి వనంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం ఉంది. అలాగే వెల్‌నెస్ సెంటర్, యోగా చేసుకునేందుకు సౌకర్యం, హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్, పుల్లెల గోపీచంద్ స్టేడియం వంటివి ఉన్నాయి. వీటిని దాజీతో కలిసి సిఎం చంద్రబాబు సందర్శించారు. అలాగే శాంతివనంలో జరుగుతోన్న శాస్త్రీయ, వృక్షశాస్త్ర పరిశోధనల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. శాంతి వనంలో చేపడుతున్న జీవ వైవిధ్యం, పర్యావరణ కార్యక్రమాలను వీక్షి స్తూ సిఎం చంద్రబాబు రెయిన్‌ఫారెస్ట్‌ను సందర్శించారు. రెయిన్ ఫారెస్ట్ రూపకల్పన, దానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను సీఎంకు దాజీ వివరించారు. అలాగే ధ్యాన మందిరం వెలుపల ఉన్న వర్షపు నీటి సంరక్షణ ప్రాంతమైన బాబూజీ వనాన్ని సిఎం సందర్శించారు. హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ ఇంటర్నేషనల్ ట్రైనింగ్ అకాడమీని, ప్రపంచ స్థాయి శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ...కన్హా శాంతి వనంలో ఆధ్యాత్మికత ఉట్టిపడే వాతావరణం ఉందన్నారు. విద్యా రంగంలో కొత్త ప్రమాణాలు పాటిస్తూ... హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ చేపడుతున్న కార్యక్రమాలు బాగున్నాయన్నారు. కన్హా శాంతి వనం స్వర్గాన్ని తలపించేలా ఉందని, పర్యావరణాన్ని కాపాడుతూ శాంతి వనాన్ని తీర్చిదిద్దిన తీరు అద్భుతమని వ్యాఖ్యానించారు. రేపటి తరం నాయకులను తీర్చిదిద్దేలా హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ నడుపుతున్నారని సిఎం ప్రశంసించారు. ఎపి ముఖ్యమంత్రి శాంతివనాన్ని సందర్శించడం సంతోషాన్నిస్తోందని శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీ అన్నారు. అలాగే విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సేవలను అందిస్తున్నామని దాజీ తెలిపారు.

# విశిష్ట అతిథులు

>> మధ్య ధృఢమైన ఆర్థిక, వ్యూహాత్మక మైత్రీ బంధం, భాగసామ్యం కొనసాగుతున్నాయని బాహ్యప్రపంచానికి తేటతెల్లంచేసేందుకే వీరిరువురినీ గణతంత్ర వేడుకల విశిష్ట అతిథులుగా ఆహ్వానించాలని నిర్ణయించారు. కాగా ఈఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకల విశిష్ట అతిథిగా ఇండోనేసియా అధ్యక్షుడు ప్రోబోవో సుబియాంటో హాజరయిన సంగతి తెలిసిందే.ఐరోపా కూటమితో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంకోసం ఇటీవలే చర్చలు వేగవంతం అయ్యాయి. ఈయూ ట్రేడ్ కమిషనర్ మారోస్ సెఫ్కోవిక్ ఈనెల రెండోవారంలోనే భారత్‌లో పర్యటించనున్నారు. ఐరోపాలోని చౌకబారు వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులు భారత్‌లోకి వస్తే స్వదేశీ ఉత్పత్తులకు విఘాతం కలుగుతుందని అంచనావేస్తోంది. ఈకారణంగానే కొంతమేర చర్చల్లో జాప్యం జరిగింది. అయితే ఇపుడు మళ్లీ వేగం పుంజుకున్నాయి. డెయిరీ ఉత్పత్తులు, ఆటోమొబైల్ రంగానికి సంబంధించి కార్బన్ ట్యాక్స్‌వంటివి కొన్నిఅడ్డంకులుగా మారుతున్నాయి. ఇపుడు వీరిద్దరు విశిష్ట అతిథులుగా హాజరయితే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మరింత వేగంగా ఖరారవుతుందని ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు. ప్రతిఏటా నిర్వహించే గణతంత్ర వేడుకలకు విశిష్ట అతిథులుగా విభిన్న దేశాధినేతలను ఆహ్వానించడం సాంప్రదాయంగా వస్తోంది.

# మాన్సాస్ ఎడ్యుసిటీ

>>ఎదుర్కొంటోంది. ఏటా కేవలం 8వేల మంది ఏరోస్పేస్ ఇంజనీర్లు మాత్రమే పట్టభద్రులవుతున్నారు. ఈ నైపుణ్యాల కొరతను అధిగమించే లక్ష్యంతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో 160 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఎడ్యుసిటీని నిర్మించ నున్నారు. ఇది ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు అంకితమైన దేశంలోని మొట్టమొదటి సమీకృత విద్యా, ఆవిష్కరణల కేంద్రంగా (ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్నోవేషన్ హబ్) నిలవనుంది. ఇందులో ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీల బ్రాంచ్‌క్యాంపస్‌లు, పరిశోధన కేంద్రాలు, స్టార్టప్‌ల కోసం ఇంక్యుబేషన్ సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. మేకిన్ ఇండియా, జాతీయ విద్యా విధానం వంటి లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దనున్నారు.

# అమరజీవి స్మృతివనం

>> ర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు తెలుగు ప్రజల ఆస్తి. తెలుగుజాతి గుర్తింపు కోసం పోరాడి, జీవితాన్నే త్యాగం చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. 1952లో మద్రాస్‌లోని బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహార దీక్ష ప్రారంభించారు. నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడి ప్రాణత్యాగం చేశారు. పొట్టి శ్రీరాములు మృతితో తెలుగువాళ్లు బయటకు వచ్చి పోరాడారు. చివరికి తెలుగు వాళ్లకు రాష్ట్రం ఇస్తామని అప్పటి ప్రధాని ప్రకటించారు. అందుకే పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసిన రోజును స్మరించుకుంటున్నాం. పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలను ఏడాదిపాటు జరుపుకుంటున్నాం. త్యాగంచేసిన వ్యక్తి కుటుంబసభ్యులను గౌరవించుకోవడం మన సంప్రదాయం. అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటుచేస్తున్నాం. 6.8 ఎకరాలు కేటాయించాం, 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం. ఆనాడు ఎన్టీఆర్ యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరుపెట్టారు. పొట్టి శ్రీరాములు ప్రాణాలువిడిచిన భవనాన్ని స్మారక కేంద్రంగా మారుస్తాం. ఆయన ఆత్మార్పణ దినాన్ని అధికారికంగా ప్రకటించాం."సంపద సృష్టించటానికి ఏకైక విధానం పిపిపి అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం తెచ్చిన 3 రాజధానులు విధానం మహాకుట్ర అని చంద్రబాబు దుయ్యబట్టారు. రాష్ట్ర రాజధాని ఏదీ అంటే చెప్పుకోలేని పరిస్థితి తెచ్చి అపహాస్యం చేశారని ఆక్షేపించారు. ఇవాళ ఏపీ రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకుంటున్నామన్నారు. అమరావతిలో పొట్టిశ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు వివరించారు. ఈ విగ్రహం స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైజ్‌గా నిలుస్తుందని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములకు గుర్తింపు కోసం పోరాడిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని తేల్చిచెప్పారు. పొట్టి శ్రీరాములు ప్రాణాలు వదిలిన భవనాన్ని అన్ని విధాలా పరిరక్షి స్తామని తెలిపారు. నెల్లూరులో పొట్టిశ్రీరాములు పుట్టిన ఇంటిని ఓ మెమోరియల్‌గా తీర్చిదిద్దుతామని సీఎం ప్రకటించారు. ఇంటికో పారిశ్రామికవేత్త నినాదాన్ని ఆర్యవైశ్యులు అందిపుచ్చుకోవాలన్నారు. అలాగే మూడు ప్రాంతాలను అభివృద్ధి చేసి తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలబెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తెలుగు జాతిని నెంబర్ 1గా నిలబెట్టినప్పుడే పొట్టిశ్రీరాములుకు నిజమైన నివాళి అని గుర్తు చేశారు. మరో 22 ఏళ్లలో తెలుగుజాతి నెంబర్1గా నిలిచి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**పొట్టి శ్రీరాములుకు గుర్తింపు ఇచ్చింది ఎన్టీఆర్..**

పొట్టిశ్రీరాములు త్యాగానికి గుర్తింపుఇచ్చినవ్యక్తి ఎన్టీఆర్. 1985లో తెలుగువర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు పెట్టారు. 2003,మార్చి 10న నెల్లూరు జిల్లాకు ఆయన పేరు పెట్టి కేంద్రానికి పంపాం. ఆ తర్వాతే కేంద్రం జిల్లా పేరును పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నోటిఫై చేసింది. అలాగే చెన్నైలో ఆయన ఆత్మార్పణ చేసిన భవనాన్ని సంరక్షి ంచాలని నిర్ణయించాం. భావితరాలకు గుర్తుండేలా దానిని మెమోరియల్ గా తీర్చిదిద్దుతాం. అలాగే ఆర్య వైశ్యుల సెంటిమెంట్‌ను కూటమి ప్రభుత్వం ఎప్పుడూ గౌరవిస్తుంది. ఆర్య వైశ్యుల కులదైవం వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాం అన్నారు.

**మూడు రాజధానులు మహా కుట్ర..**

గత పాలకులు మూడు రాజధానుల పేరుతో మహా కుట్ర చేశారు. ప్రపంచమంతా మనల్ని అపహాస్యం చేశారు. మన రాష్ట్రం పేరు, రాజధాని పేరు కూడా చెప్పుకోలేని పరిస్థితి. కూటమి ప్రభుత్వం వచ్చాక మన రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పగలుగుతున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేసి తెలుగు జాతిని ముందుకు తీసుకెళ్తున్నాం. అమరావతిని ప్రపంచం మెచ్చే నగరంగా తయారుచేస్తున్నాం. తిరుపతి, విశాఖలను మేటి నగరాలుగా తీర్చిదిద్దుతాం. ఇటీవల ఆర్బీఐ ఇచ్చిన నివేదిక ప్రకారం ఫలాలు, చేపలు పండించే ప్రాంతంగా ఏపీ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు తరలి వస్తున్నాయి. 18 నెలల్లోనే రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజల్ని మభ్య పెట్టేందుకు మెడికల్ కాలేజీల అంశాన్ని కొందరు రాజకీయం చేస్తున్నారు. మెరుగైన చదువు, సేవలు కావాలంటే పిపిపినే సరైన విధానమని పార్లమెంటరీ కమిటీ స్పష్టం చేసింది. పిపిపి విధానంలోనే రహదారులు, ఎయిర్ పోర్టులు వంటి సదుపాయాలు అందరికీ అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు పి4 తెచ్చాం. 2047 నాటికి ప్రపంచంలోనే తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలబెట్టాలన్నదే తమ లక్ష్యమని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# దాఖలు చేసిన ఎన్ఐఎ

>> పేరును కూడా ప్రస్తావించింది. ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదులు ఫైజల్ జాట్, అలియాస్ సులేమాన్‌షా, హబీబుహ తాహిర్ అలియాస్ జిబ్రాన్ హంజా ఆఫ్ఘానీలు ఆపరేషన్ మహాదేవ్‌లో హతమైనట్లు తెలిపింది. ఉగ్రదాదులకు ఆశ్రయం కల్పించిన ఫర్వేజ్ అహ్మద్ బషీర్ అహ్మద్ జోథర్‌లపేర్లను పొందుపరిచింది. సుమారు ఎనిమిదినెలలపాటు సమగ్ర శాస్త్రీయ దర్యాప్తు నిర్వహించిన ఎన్ఐఎ ఈ కేసులో పాక్‌ప్రమేయం ఉందని వెల్లడించింది. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న ఉగ్రవాదులను ఆపరేషన్ మహాదేవ్‌లో అంతం చేసిన సంగతి తెలిసిందే. గుజ్జర్, బక్కర్‌వాల్ సామాజికవర్గాలనుంచి ఉగ్రవాదులకు పక్కా సమాచారం అందుతుండేదని ఈస్థానికులే ఉగ్రవాదులకు తాత్కాలిక ఆశ్రయం కల్పించారని రవాణా సదుపాయం, క్షేత్రస్థాయిలో మార్గ నిర్దేశనంచేసినట్లు కోర్టుకు సమర్పించిన అభియోగ పత్రంలో వివరించింది.

# తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు: వైఎస్ జగన్

**విజయవాడ, డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని వైఎస్.జగన్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. నేడు ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన మహనీయుడు.. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్థంతిని పురస్కరించుకొని వైఎస్.జగన్ నివాళులర్పించారు. "తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక శ్రీ పొట్టి శ్రీరాములు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించిన అమరజీవి, తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు. నేడు పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భంగా నివాళులు" అని వైఎస్.జగన్ ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.

# దేవుడికి విశ్రాంతి ఇవ్వరా?

>> సాగించాలని, దేవుడికి విశ్రాంతి వేళలు ఉంటాయని కానీ ఆసమయంలోనూ ప్రత్యేక పూజలు కొనసాగిస్తున్నారని వారు ఆరోపించారు. విచారణజరిపిన చీఫ్‌జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేసింది. దేవతలకు విశ్రాంతినివ్వకుండాప్రత్యేక పూజలుచేయాల్సి అవసరం ఏమిటని చీఫ్‌జస్టిస్ దర్మాసనం ప్రశ్నించింది. ఆలయ నియమాలు, సాంప్రదాయాలు, వేళలను కచ్చితంగా పాటించాల్సిందేనని ఆలయ అధికారులను ఆదేశించింది. ఆలయ నిర్వణ కమిటీతో సహా సంబంధిత పార్టీలకు నోటీసులు ఇవ్వాలని దర్యాప్తుకమిటీని సుప్రీం బెంచ్ ఆదేశాలు జారీచేసింది. ఆలయ నిర్వహణ ఖమిటీ యుపి ప్రభుత్వానికి కూడా సుప్రీం నోటీసులు జారీచేసి వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

# హాస్టళ్లకు వెళ్లండి

>> ముందుగా రుచి చూడాలని,తర్వాత విద్యార్థులందరితో కలసి భోజనం చేయాలని మంత్రి స్పష్టంచేశారు.విద్యార్థుల సంరక్షణపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకంటామని మంత్రి హెచ్చరించారు.

**హాస్టళ్లను తరచూ సందర్శించండి**

ఏబిసిడబ్ల్యూఈవోలు,డిబిసిడబ్ల్యూఈవోలు,ఎంజేపి కనీ ్వనర్లు తరచూ తమ పరిధిలో ఉన్న హాస్ట్లళ్లను, గురుకులాలను సందరి్శంచాలని మంత్రి సవిత ఆదేశించారు. హాస్టళ్లను ఉన్నతాధికారులు తరచూ సందర్శించడం వల్ల వార్డెన్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తారన్నారు. వార్డెన్లు రాత్రుళ్లు హాస్టళ్ళలో ఉండేలా చర్యలు తీస్కోవాలని లేని వార్డన్లను ఉపేక్షించేంది లేదని విద్యార్థుల భద్రత ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. జూమ్ కాన్ఫరెన్స్‌లో బిసి సంక్షేమ శాఖాధికారులు, అన్ని జిల్లాల ఏబిసిడబ్ల్యూఈవోలు, డిబిసిడబ్ల్యూ ఈవోలు, ఎంజేపి కన్వీనర్లు,ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

**పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు**

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్దంతి సందర్భంగా సచివాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే దీక్ష చేపట్టి ఆత్మార్పణం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.ఆయన వదిలిన ఊపిరే తెలుగు వారి శ్వాస అని అన్నారు.అమరజీవి పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఎంతో ఆదర్శమని,ఆయన లక్ష్యసాధనకు అందరమూ కృషి చెద్దామిని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

# పిపిపి మోడల్‌తో వైద్యంలో విప్లవం

>> తరగతికి, ప్రజలకు అందుబాటులో ఉన్న వనరులను తెలియజేయాలని కోరారు.

**కోటి సంతకాల సేకరణ ఓ మాయాజాలం**

వైఎస్సార్సీ 'కోటి సంతకాల సేకరణ' పేరుతో ప్రజలను మాయాజాలంలో మోసాదుతున్న విధానాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. ఇలాంటి నాటకాలు పేద, మధ్యతరగతి ప్రజలను వంచించడమే కాక, వారి కష్టాలను రాజకీయ ప్రయోజనాలకు తిప్పే ప్రయత్నం మాత్రమే అని మంత్రి అన్నారు. కేవలం సంతకాల సేకరణతోనే గందరగోళం సృష్టించడం వైఎస్సార్సీకి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. కేవలం రాజకీయ మాయాజాలం, ప్రజల కోసం నేరుగా ఉపయోగపడని వ్యర్థ ప్రయత్నమని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం నిజమైన పనితో, ప్రజల శ్రేయస్సుకు, పేదవారి అభివృద్ధికి ముందడుగు వేస్తోంది, వైఎస్సార్సీ చేస్తున్న వ్యర్థ నాటకాలను ప్రజలు గమనించి, తిరస్కరించాలని పిలుపునిచ్చారు.

# వచ్చే రోజుల్లో హెల్త్ డేటాతో ఎఐ అనుసంధానం

## డిజిటలైజేషన్‌లో ఎపి ముందంజ

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ వెల్లడి

**విజయవాడ, డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్య ఆరోగ్య శాఖ వద్ద ఉన్న హెల్త్ డేటా ఆధారంగా కృత్రిమ మేధ (ఎఐ)ను అనుసంధానం చేయబోతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ వెల్లడించారు. తద్వారా ప్రజలు, రోగులకు ప్రివెంటివ్ కేర్, ప్రిడిక్టివ్ ఎనాలిస్, ఆయా ప్రాంతాల్లో రోగాల తీవ్రతను అంచనా వేసేందుకు, వైద్య సేవలు మెరుగుపరచడం సులువు అవుతుందని తెలిపారు. విజయవాడలో సోమవారం రీజినల్ మల్టీ స్టేక్ హోల్డర్స్ కన్వర్జన్స్ వర్క్ షాప్ అన్ నేషనల్ ఏఐ స్ట్రాటజీ ఫర్ హెల్త్ (ఎన్ఎఐఎస్ హెచ్) అంశంపై ఒకరోజు కార్యశాల జరిగింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐసిఎంఆర్, కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సులో తమిళనాడు, తెలంగాణ, కేరళ, కర్ణాటక, ఒడిశా, చత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్, లక్షద్వీప్ నుంచి వైద్య ఆరోగ్య, ఐటీ శాఖల ముఖ్య అధికారులు పాల్గొన్నారు. కార్యశాలలో చర్చించిన వివరాలను వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరరావు, రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎండీ గిరిశా, ఆయుష్ కమిషనర్ దినేష్ కుమార్, ఆర్టీజీఎస్ అడిషనల్ సీఈఓ శౌర్యమన్ పటేల్ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.

**ఫిబ్రవరిలో జాతీయ స్థాయిలో ఏఐపై ముసాయిదా ఖరారు**

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆదేశాల మేరకు ఆరోగ్య సేవల్లో డిజిటలైజేషన్‌లో తీసుకున్న చర్యలవల్ల ఎపి ముందంజలో ఉందన్నారు. అలాగే సిఎం చంద్రబాబు సంకల్పం మేరకు ఎమర్జింగ్ టెక్నాలజీ (ఏఐ/ఎంఎల్/ ఎల్ఎల్ఎం)లో ఎపి ముందు ఉండాలనే లక్ష్యంతో వైద్య ఆరోగ్య శాఖ తరపున తాము అవసరమైన చర్యలు తీసుకోబోతున్నామని తెలిపారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం ఎఐ వినియోగంలో జాతీయ స్థాయిలో ఓ ముసాయిదా (డ్రాఫ్ట్)ను తయారు చేసేందుకు దేశ వ్యాప్తంగా జోనల్ స్థాయిల్లో కార్యశాలలు (సదస్సులు) నిర్వహిస్తుందని తెలిపారు. వచ్చే ఫిబ్రవరిలో ఇండియా ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ ద్వారా డ్రాఫ్ట్ ఖరారు అవుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఖరారుచేసే డ్రాఫ్ట్ ఆధారంగా రాష్ట్రాల స్థాయిలో విడిగా ఆరోగ్య రంగంలో ఏఐ అమలు వ్యూహాన్ని ఖరారు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే అమల్లో ఉన్న డేటా ఆధారిత సేవలను కూడా కేంద్రం పరిగణనలోనికి తీసుకుని జాతీయ స్థాయిలో ఏఐ వినియోగం ఎలా ఉండాలన్న దానిపై ముసాయిదా తయారు అవుతుందని తెలిపారు.

**వాట్సప్ గవర్నెస్ అనుసంధానం**

ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఖాతాలను వ్యక్తిగతంగా తెలుసుకోవడానికి, జనరేట్ చేసుకోవడంపై మనమిత్ర (వాట్సప్ గవర్నెస్) లో అనుసంధానం చేయబోతున్నామని పేర్కొన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీ వినియోగించి కంటిన్యూస్ కేర్ 'సంజీవిని' ద్వారా ప్రజలు, రోగులకు సేవలు అందించబోతున్నట్లు చెప్పారు. ఇప్పటికే సంజీవిని కింద రోగులకు కుప్పం నియోజకవర్గంలో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కుప్పంలో అవుట్ బౌండ్ కాల్ సెంటర్ ద్వారా రోగులకు నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలి, వైద్యులను ఎక్కడ కలవాలన్న దానిపై వ్యక్తిగతంగా సంజీవిని ద్వారా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఆర్టీఐహెచ్ (రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్)లో హెల్త్ టెక్ ఇన్నోవేషన్ ఛాలెంజ్2025 ద్వారా టెక్నాలజీని వివిధ పద్ధతుల్లో అవసరమైనచోట్ల వినియోగించేందుకు 297 అప్లికేషన్లు వచ్చాయని తెలిపారు. వీటిని పరిశీలిస్తున్నామన్నారు.

**డెత్ అలర్ట్ ద్వారా ఎప్పటికప్పుడు వివరాల సేకరణ**

తురకపాలెంలో మెలియోడయోసిస్ వ్యాప్తి, జరిగిన మరణాలపై జిల్లా స్థాయిలో సమాచారం ఉన్నా రాష్ట్ర స్థాయికి చేరుకోవడంలో జరిగిన జాప్యం పునరావృతం కాకుండా ఉండేందుకు ఆన్‌లైన్‌లో డెత్ అలర్ట్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ తెలిపారు.

స్క్రబ్ టైఫస్ జ్వరాల కేసుల గుర్తింపునకు ఆర్టీజీఎస్ అవేర్‌తో అనుసంధానంచేస్తూ డిసీజ్ సర్వైలెన్స్, ర్యాపిడ్ రెస్పాన్స్ టీంల ద్వారా అవసరమైన చర్యలు, ఈ వ్యాధి మూలాలు తెలుసుకునేందుకు వైద్యరంగ నిపుణులతో చర్చించామని పేర్కొన్నారు. నమూనాలను జీనోమ్ సీక్వెన్సింగ్ చేయడం ద్వారా మూలాలపై పూర్తి సమాచారం వెలుగులోనికి వస్తుందని తెలిపారు. ఆరోగ్య సేవలో ఎఐ వినియోగంపై సదస్సులో వివరించిర కార్తీక్ అడపాడబ్ల్యూహెచ్ రీజినల్ అడ్వయిజర్ కార్తీక్ అడపా ఐఎఎస్ సదస్సులో మాట్లాడుతూ ఆరోగ్య సేవల్లో ఏఐను అనుసంధానం చేస్తే జరగబోయే సానుకూల పరిణామాల గురించి సభికులకు వివరించారు. వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. భవిష్యత్తు మొత్తం ఏఐదేనని పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

16-12-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
ద్వాదశి రా.11.57
స్వాతి మ.2.09, మూల కార్తె
వర్జ్యం : రా.8.27-10.16
దు.ఉ.8.43-9.28, 2) రా.10.05-10.50
శుభసమయం : లేదు
రాహుకాలం - మ.3.00-4.30

## వారఫలం

**మేషం** : వచ్చిన ఒక సదవకాశమును సద్వినియోగ పరుచుకోగలిగితే మేలు జరుగుతుంది.మిత్రుల కలయిక.

**వృషభం:** విధుల నిర్వహణలో గానీ, వ్యాపారములలో గానీ, మంచి మార్పులు చోటుచేసుకుంటాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం:** రాజకీయములు, సంఘములు, యూనియన్లు మొదలగు కార్యములకు అనుకూలం.కాంట్రాక్టులు లభిస్తాయి.

**కర్కాటకం** : బంధువులతో కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయ సందర్శన చేస్తారు. ఆర్థికంగా మెరుగుపడుతుంది.

**సింహం:**మీరు చేపట్టే కార్యక్రమములకు చిన్న, చిన్న ఆటంకములు, ఎదురు అవుతాయి. వాహనయోగం కలదు.

**కన్య** : మీ అభిప్రాయములను కొన్ని సలహాలను ఉన్నతాధికారులు సైతం పాటించడం మీకు సంతృప్తిని కలిగిస్తుంది.

**తుల** :గతములో మీరు పోగొట్టుకున్న ఉద్యోగమును తిరిగి పొందగలుగుతారు. ఆస్తి విషయంలో ఒప్పందాలు కుదురుతాయి.

**వృశ్చికం:**మీ అధికార పరిధి, ఆర్థిక స్థితిగతులు మంచి ఫలితములనిస్తాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** చిన్ననాటి స్నేహితులను, తండ్రి సమకాలికులను కలుసుకొనుట జరుగుతుంది.స్వల్ప ధనలాభం పొందుతారు.

**మకరం:**అవకాశము ఉండీ సమాచారము అందని లోపమువలన ఆత్మీయులకు సాయపడలేనందుకు విచారిస్తారు.

**కుంభం:** సహోదర వర్గముతో ఏకత్వమును సాధించు యత్నములు ఓ దశకు చేరుకుంటాయి. రాజకీయరంగాలలోని వారికి విదేశీ పర్యటనలు.

**మీనం** : ముఖ్యమైన కార్యక్రమముల చర్చలు, అమలు చేయు పనులు వాయిదా పడతాయి. సోదరుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బంధం పటిష్టం

>> పర్యటనలో వారు చూపించిన అభిమానం మరువలేనిదని ప్రధాని సోషల్‌మీడియాలోపోస్టుచేసారు. భారత్‌జోర్డాన్ సంబందాలను మరింత ముందుకు తీసుకెళ్లడంలో ప్రవాసభారతీయులు కూడా కీలకభూమిక పోషిస్తారన్నారు. రెండుదేశాలమధ్య నెలకొన్న ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని జాఫర్ హసన్; దేశ రాజు కింగ్ అబ్దుల్లా2 ఇబిన్ అల్‌హుస్సేనీలతో కూడా చర్చలు జరిపి సమీక్షిస్తారు. ప్రవాసభారతీయ కుటుంబాలనుద్దేశించి కూడా మాట్లాడతారు. జోర్డాన్ పర్యటన ముగించుకున్న తర్వాత ఇథియోపియా, ఆ తర్వాత ఒమన్ దేశాలను కూడా పర్యటించే మోడీ తన పర్యటనలో మధ్యప్రాచ్యం, ఆఫ్రికా కూటమి దేశాలతో భారత్ దౌత్య,ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను బలోపేతంచేసుకునే దిశగా ఉంటాయని విదేశాంగశాఖ ప్రకటించింది. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక బంధం అనేది 1947 నుంచే కొనసాగుతోంది. పూర్తిస్థాయిలో సంబంధాలుమాత్రం 1950 నుంచి కొనసాగుతున్నాయి. మొట్టమొదటి పరస్పర సహకార ఒప్పందం 1947లోనే రెండుదేశాలమధ్య జరిగింది. 2018లో జోర్డాన్‌రాజు కింగ్ అబ్దుల్లా భారత్‌లోపర్యటించారు. 2015లో రాష్ట్రపతిహోదాలో ప్రణబ్‌ముఖర్జీ జోర్డాన్‌లోపర్యటించారు. 2018లో కూడా ప్రధానిమోడీ ఒకపర్యాయం ప్రకటించారు. తర్వాత 2020లో జాతీయభద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా పర్యటనకువెళ్లారు.

16-12Pg3exHNMWJQE.qxd:16-12Pg3exHNMWJQE.qxd 1/1/02 6:40 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
16-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 315 పేజీలు: 16 వెల: 6.50

మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

## దేవుడికి విశ్రాంతి ఇవ్వరా?
### పూజలకు బ్రేక్ లేదా?: 'సుప్రీం' ప్రశ్న



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్ ప్రాంతంలో ఉన్న ఒక ఆలయంలోని దర్శన వేళల్లో మార్పు కేసు విచారణలో సుప్రీంకోర్టు సీరియస్ వ్యాఖ్యలుచేసింది. బాంకీ బిహారీజీ ఆలయంలో దర్శనవేళలు, పూజా విధానాల్లో మార్పులను సవాల్‌చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం భక్తులనుంచి డబ్బులు తీసుకుని ప్రత్యేక పూజలుచేయడంపై చీఫ్‌జస్టిస్ బెంచ్ అసహనం వ్యక్తంచేసింది. ఈ కేసులో దర్యాప్తునకు ఉన్నతస్థాయి ఆలయ నిర్వహణ కమిటీని నియమించింది. బాంకీ బిహారీజీ ఆలయ దర్శనవేళల్లోనే కాకుండా మతపరమైన పూజా విధానాల్లోనూ మార్పులుచేసారని పిటిషనర్ల న్యాయవాది శ్యామ్ దివాన్ న్యాయవాది తన్వి దూబే సుప్రీం ధర్మాసనానికి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న సాంప్రదాయం కొన >>2

## పహల్గాం దాడి కేసు
## ఛార్జిషీటు దాఖలు చేసిన ఎన్‌ఐఎ
### 1597 పేజీల అభియోగపత్రం



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** పహల్గాం ఉగ్రదాడి కేసును దర్యాప్తుచేస్తున్న జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్‌ఐఎ ఛార్జిషీటును దాఖలుచేసింది. గత ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంవ్‌ను సందర్శించిన పర్యాటకులపై ముష్కరులు కర్కశంగా జరిపిన కాల్పుల్లో 26మందికిపైగా చనిపోయిన సంగతి తెలిసిందే. ఈకేసులో 1597 పేజీల అభియోగ పత్రాన్ని దాఖలుచేసింది. ఈ దాడివెనుక పాకిస్థాన్ కుట్ర, నిందితుల పాత్రలు సాక్ష్యాలను ఎన్‌ఐఎ తన అభియోగపత్రంలో వెల్లడించింది. పాక్ లష్కరేతోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ దాడికి కుట్రపన్ని అమలు చేసాయని ఎన్‌ఐఎ వెల్లడించింది. పాక్‌లోని సాజిద్ జాట్ అనే హ్యాండ్లర్ >>2

## రిపబ్లిక్ డేకు ఇద్దరు విశిష్ట అతిథులు

**న్యూఢిల్లీ డిసెంబరు 15:** వచ్చే ఏడాది గణతంత్ర వేడుకలకు విశిష్ట అతిథులుగా యూరోపియన్ యూనియన్ ప్రతినిధులను ఎన్డీయే ప్రభుత్వం ఎంపికచేసింది. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్‌లేయెన్, యూరోపియన్ మండలి అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాలను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. భారత్ గణతంత్ర వేడుకలకు తొలిసారిగా యూరోపియన్ యూనియన్‌కు చెందిన ఇద్దరు నేతలు హాజరవుతున్నారు. భారత్ ఐరోపా కూటమి మధ్య బలపడుతున్న వ్యూహాత్మక బంధాలకు నిదర్శనంగా భారత్ ఈనిర్ణయం తీసుకుంది. ఐరోపా కూటమితో స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందం సంప్రదింపులు జరుగుతున్న వేళ వీరిరాక మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. భారత్ ఐరోపాల >>2

## విశాఖలో జిఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ
### 160 ఎకరాల్లో నిర్మాణం

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. దేశంలోనే తొలి ఏవియేషన్,ఏరోస్పేస్, డిఫెన్స్ ఎడ్యుకేషన్ సిటీని విజయనగరంజిల్లా భోగాపురంలో ఏర్పాటు చేయనుంది. జిఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ పేరుతో రానున్న ఈ ప్రాజెక్టును రాష్ట్ర ఐటీ, విద్యాశాఖమంత్రి నారా లోకేశ్ రేపు విశాఖలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో లాంఛనంగా ప్రారంభించనున్నారు. దేశంలో విమానయానం, ఏరోస్పేస్, రక్షణ రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ రంగాల మార్కెట్ విలువ 2034 నాటికి 57 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. అయితే, ఈ వేగానికి తగ్గట్టుగా నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో లేవు. దేశం ప్రస్తుతం పైలట్లు (1215), ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్లు, భద్రతా నిపుణుల కొరతను తీవ్రంగా >>2



సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ దృశ్యం

# నైపుణ్య గణనకు సహకరించండి..


### కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన మంత్రి లోకేష్
### వివిధ ప్రాజెక్టులపై చర్చలు

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులపై చర్చించారు. రాష్ట్రంలో నైపుణ్య గణన కోసం అత్యాధునిక ఎఐ టెక్నాలజీతో రూపొందించిన నైపుణ్యం పోర్టల్ గురించి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు వివరించారు. మంగళగిరిలో నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్, అందులో ఎదుర్కొన్న సమస్యలు అధిగమించడానికి ఎఐ ఆధారిత ఇంటర్వ్యూ >>2

కేంద్రమంత్రి జయంత్ చౌదరితో మంత్రి లోకేష్ భేటీ 2లో

# అమరావతిలో అమరజీవి స్మృతివనం

'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' పేరిట నిర్మాణం
పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో తెలుగుజాతి ముందుకు
అభివృద్ధి వికేంద్రీకరణతో మూడు ప్రాంతాల అభివృద్ధి
శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమంలో సిఎం చంద్రబాబు



సోమవారం విజయవాడలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహంవద్ద నివాళులు అర్పిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుజాతి గుర్తింపు కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన ఏకైక నాయకుడు పొట్టిశ్రీరాములు అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆయన జీవితం భవిష్యత్తు తరాలకు తెలియాలన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన తర్వాత తెలుగుజాతి గుర్తింపు కోసం పోరాడిన మహనీయులని కొనియడారు. పొట్టిశ్రీరాములు ప్రాణత్యాగం తర్వాత తలెత్తిన ఉద్యమం చూసి విధిలేని పరిస్థితుల్లో నాటి ప్రధాని నెహ్రూ ప్రత్యేక రాష్ట్రం ప్రకటించారని చంద్రబాబు గుర్తు చేశారు. 2026 మార్చి 16 పొట్టిశ్రీరాములు శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకుందామని ప్రకటించారు. పొట్టిశ్రీరాములు త్యాగం స్ఫూర్తి శాశ్వతంగా ఉండాలనే కుటుంబ సభ్యుల్ని గౌరవించుకుంటున్నామని తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం అమరజీవి జీవిత విశేషాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌తిలకించారు. పొట్టి శ్రీరాములువిగ్రహానికి పూలమాలవేసి చంద్రబాబు నివాళుల >>2



# పిపిపి మోడల్‌తో వైద్యంలో విప్లవం

- దాదాపు 2 వేలకు పెరగనున్న మెడికల్ సీట్లు
- పేద, మధ్యతరగతికి 850 సీట్లు కేటాయింపు
- ఒక్కరూపాయి ఖర్చు చేయని జగన్ ప్రభుత్వం
- గత ఐదేళ్లలో వ్యయం చేసిన మొత్తం కేంద్ర నిధులే: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** పిపిపి (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) మోడల్ ద్వారా వైద్య విద్యలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న ఈ విధానం పేద ప్రజలకు, మధ్యతరగతి విద్యార్థులకు అనుకూలంగాఉండేలా రూపుదిద్దబడిందని ఆయన అన్నారు. వైఎస్సార్‌సి ధర్నా పేరుతో మాయాజాలం చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, ఈ పార్టీ గత ఐదు ఏళ్లలో రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనుకకి తానీడిచి, ప్రజలను నిరక్ష్యానికి వదిలేసిందని, కేవలం 11 సీట్లు మాత్రమే ప్రజలు ఇచ్చారని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. జగన్ మోహన్ రెడ్డి పులివెందుల ఎమ్మెల్యేగా మిగిలిపోయి, అసెంబ్లీకి రాకుండా చరిత్రలో నిలిచిపోతున్నారని, ఇలాంటి పార్టీకి ప్రజా ఉద్యమాలు చేసే అర్హత లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న పిపిపి మోడల్ ద్వారా మెడికల్ కాలేజీల నిర్మాణం కేవలం 2 సంవత్సరాల్లో పూర్తవుతుందని, గతంలో అదేపనికి 20 యేళ్ల పడుతుందని వివరించారు. పిపిపి విధానం ద్వారా మొత్తం మెడికల్ సీట్లు 500 నుంచి 1700-2000కి పెరుగుతాయని, ప్రత్యేకంగా పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం 850 సీట్లు కేటాయింపుగా ఉంటాయని చెప్పారు. అదనంగా 220 సీట్లు ప్రభుత్వ కోటాలో 110 సీట్లు పెరుగుతాయని,పిపిపి ఆసుపత్రుల్లో అంతర్జాతీయ స్థాయి వసతులు, హైక్వాలిటీ సిబ్బంది, సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు అందుబాటులో ఉంటారని, యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**వైఎస్సార్‌సి పాలనలో వైఫల్యాలు..**

గత ఐదేళ్లలో వైఎస్సార్‌సి పాలనలో మెడికల్ రంగంలో చేసిన విఫలతలనుకూడా మంత్రి అచ్చెన్నాయుడు ఎత్తిచూపారు. ఈ సమయంలో ఖర్చు చేసిన రూ. 1550 కోట్లు కేవలం కేంద్ర నిధులే, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, 18 శాతమే కాలేజీలు నిర్మాణంలో పూర్తయిందని తెలిపారు. జగన్ ప్రారంభించిన ఐదు కాలేజీలను నేషనల్ కౌన్సిల్ పాఠశాల స్థాయిలో నిర్మాణం అని గుర్తించి సీట్లు తగ్గించిం దని, కోవిడ్ సమయంలో ఎమ్మెల్యేలు, మంత్రులు రాష్ట్రంలో లేరని, పేదవారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస మౌలిక వసతులు కూడా పొందలేకపోయా రని, ప్రజలకు కఠిన పరిస్థితులు ఎదురయ్యా యన్నారు.

**ప్రజలకు భవిష్యత్ లాభాలు..**

మహిళలు, పిల్లలు, పేదవారికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో, కూటమి ప్రభుత్వం పిపిపి మోడల్‌ద్వారా 2 సంవత్సరాల్లో మెడికల్ కాలేజీలు పూర్తిచేయగలుగుతుందని, మొత్తం సీట్లు 1700- 2000కి పెరుగుతాయని, పేదవారికి ప్రత్యేకంగా 850 సీట్లు కేటాయించబడుతాయని, ఆసుపత్రుల్లో 1500 బెడ్స్ వరకు విస్తరణ జరుగుతుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వైఎస్సార్సీ చేసే నాట కాన్ని ప్రజలు తెలుసుకోవాలన్నారు. పిపిపి మోడల్ ద్వారా పేదలకు, మధ్య >>2



సోమవారం అమ్మాన్‌లో జోర్డాన్‌రాజు కింగ్ అబ్దుల్లా ఇబిన్ అల్‌హుస్సేన్‌తో భేటీ అయిన ప్రధాని నమోదీ

# బంధం పటిష్టం

### అమ్మాన్‌లో ప్రధాని మోడీకి ఘనస్వాగతం
### జోర్డాన్ రాజు అబ్దుల్లా హుస్సేన్‌తో భేటీ

**అమ్మాన్, డిసెంబరు 15:** మూడుదేశాల పర్యటనకు బయలుదేరిన ప్రధాని నరేంద్రమోడీకి మొదటి పర్యటన జోర్డాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అపూర్వస్వాగతం లభించింది. అమ్మాన్ ఎయిర్‌పోర్టులో జోర్డాన్‌ప్రధాని జాఫర్ హసన్ మోడీకి సాదరస్వాగతం పలికారు. భారత్ జోర్డాన్‌ల మధ్య దౌత్యసంబంధాలు 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న తరుణంలో ప్రధానిమోడీ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. 75 వసంతాల రెండు దేశాల దౌత్యబంధం మరింత బలపడుతుం దని, వ్యూహాత్మక భాగస్వామ్యంతో పాటు ఇరుదేశాల మధ్య వాణిజ్యం మరింత పెరుగుతుందనే తాను విశ్వసిస్తున్నట్లు ప్రధాని ఈసందర్భంగా పేర్కొన్నారు. జోర్డాన్‌రాజు కింగ్ అబ్దుల్లా ఇబిన్ అల్ హుస్సేన్ ఆహ్వానంమేరకు జోర్డాన్‌లో పర్యటిస్తున్న ప్రధానిమోడీ సోమవారం జోర్డాన్ రాజును కూడా మర్యాదపూర్వకంగా కలిసారు. భారతీయ సంతతికి చెందిన కుటుంబాలు ప్రధానికి ఘనస్వాగతం పలికారు.

ప్రధాని బసచేసిన హోటల్‌వద్దకు చేరిన వీరంతా భారత పతాకాలను చేతబట్టి మోడీ మోడీ అంటూ నినాదాలుచేసారు. భారత్‌జోర్డాన్‌ల మధ్య దౌత్య సాంస్కృతిక సంబంధాలను బలపడటానికి ప్రవాస భారతీయులేమూలం అని జోర్డాన్ >>2

# కొరికేస్తున్న చలి!

### అరకులో అతి తక్కువగా 4.4°

**విజయవాడ, డిసెంబరు 15, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలను చలి గజగజలాడిస్తోంది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. కోస్తాంధ్ర, యానంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 1.6 నుంచి 3 డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో తీవ్రత ఎక్కువగా ఉంది. చిన్నరులు,వృద్ధులు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రానున్న మూడు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు తగ్గే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. గత రాత్రి రాష్ట్రంలోనే అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో కనిష్ట ఉష్ణోగ్రత 4.4 డిగ్రీలుగా నమోదైంది. డుంబ్రిగుడలో 5.1, జి.మాడుగులలో 5.5., ముంచంగిపుట్టులో 6,హుకుంపేటలో 7.3,చింతపల్లిలో 7.5,పాడేరులో 8.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అల్లూరి సీతారామరాజు శ్రీసత్యసాయి అన్నమయ్య,అనంతపురం చిత్తూరు, పార్వతీపురం, మన్యం,నంద్యాల,కర్నూలు జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 12 డిగ్రీలలోపే ఉంటున్నాయి.ఏజెన్సీ ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కురుస్తుండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విజయవాడ- హైదారాబాద్ నడుమ 65వ జాతీయ రహదారి,ఎన్‌హెచ్- 15 దట్టంగా పొగమంచు ఉంటుంది. విజయవాడతో సహా ఎన్టీఆర్ జిల్లా అత్యల్ప ఉష్ణోగ్రతలుంటున్నాయి.9-11 నడుమ ఇవి ఉంటున్నాయంటున్నారు.



# హాస్టళ్లకు వెళ్లండి

### ఉన్నతాధికారులకు మంత్రి సబిత ఆదేశం
### విద్యార్థుల ఆరోగ్య భద్రత ముఖ్యం
### టెన్త్, ఇంటర్‌లో 100% ఫలితాలు వచ్చేట్లు చూడాలి

**సచివాలయం, డిసెంబరు15,ప్రభాతవార్త :** రాబోయే టెన్త్,ఇంటర్ పరీక్షల్లో వందశాతం ఫలితాలు రాబట్టాలని, ఇందుకోసం ఇప్పటినుంచే విద్యార్థులను సమాయాత్తం చేయాలని రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత,జౌళీ శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఫలితాలతోపాటు విద్యార్థుల ఆరోగ్యం, సంరక్షణ ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థుల సంరక్షణపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఎబిసిడబ్ల్యూ ఈవోలు, డిబిసిడబ్ల్యూ ఈవోలు, ఎంజేపి కన్వీనర్లు,ప్రిన్సిపాళ్లతో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ,డైరెక్టర్ మల్లికార్జున,ఎంజేపి కార్యదర్శి మాధవీలతతో కలసి మంత్రి సవిత జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే టెన్త్,ఇంటర్ పరీక్షల నేపథ్యంలో జిల్లాల వారీగా ఆయాన హాస్టళ్లు, ఎంజేపి గురుకులాల్లో తీసుకుంటున్న చర్యలగురించి మంత్రి అడిగి తెలుసు కున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి,వారిపై ప్రత్యేకశ్రద్ధ సారించాలన్నారు.

**విద్యార్థుల ఆరోగ్యం,భద్రత ఎంతో ముఖ్యం**

ప్రస్తుతం రోజు రోజుకూ పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలోపెట్టుకొని విద్యార్థులకు తాజా,వేడి ఆహారం, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వాలన్నారు .విశ్రాంత,తరగతి గదుల్లో దోమలు చొరబడకుండా ద్వారాలు,కిటికీలదగ్గర దోమతెరలు వాడాల న్నారు. వార్డెన్లు హాస్టల్లో భోజనాన్ని >>2



సోమవారం కన్హా శాంతి వనాన్ని సందర్శిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు, పక్కన రామచంద్ర మిషన్ అధ్యక్షుడు కమలేష్ డి పటేల్

# ఆధ్యాత్మికత ద్వారా విశ్వ చైతన్యం

### హైదరాబాద్ శివారులోని కన్హా శాంతివనం సందర్శించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 15.ప్రభాతవార్తప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా చేగూరులోని కన్హా శాంతి వనాన్ని సిఎం చంద్రబాబు సోమవారం సందర్శించారు. వనానికి విచ్చేసిన ముఖ్యమంత్రికి శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షుడు కమలేష్ డి పటేల్ ఘన స్వాగతం పలికారు. శాంతి వనాన్ని సందర్శించిన తరువాత దాజీతో సిఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కన్హా శాంతి వనంలో హార్ట్ ఫుల్నెస్ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను గురించి చర్చించారు. శాంతి వనంలో జరుగుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి, పర్యావరణం, వ్యవసాయం, ధ్యానం, యోగా శిక్షణపై చంద్రబాబుకు దాజీ వివిధ అంశాలను వివరించారు. ఎపిలో హార్ట్ ఫుల్నెస్ కార్యాలయం ఏర్పాటు చేయడంపై దాజీతో ముఖ్యమంత్రి సమాలోచనలు చేశారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో మొత్తం 1400 ఎకరాల్లో కన్హా శాంతి వనాన్ని శ్రీరామచంద్ర మిషన్ అభివృద్ధి చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద మెడిటేషన్ సెంటర్‌ను ఈ ఆశ్రమంలో ఉంది. 8 లక్షలకు పైగా వివిధ జాతుల వృక్షాలతో బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ ఆశ్రమం పెద్దఎత్తున పర్యాటకుల్ని ఆకర్షిస్తోంది. కన్హా ధ్యానమందిరం అధ్యక్షులు దాజీతో >>2

'ఓటు చోరీ'పై రగడ..
రాహుల్, ఖర్గే వెంటనే క్షమాపణ చెప్పాలన్న బిజెపి సభ్యులు
కొలంబియాలో లోయలో పడిన బస్సు 17 మంది విద్యార్థులు దుర్మరణం
ఢిల్లీని కమ్మేసిన పొగమంచు 5లో

వార్త

ఒక మంచి పని చేసి ఊరుకో!
దాని బాగోగుల గురించి చర్చించుకోవలసింది
ఇతరులు నీవు కాదు.

-పైథాగరస్

# విశ్వ 'దీపావళి'!

భారతీయుల సంస్కృతి, జీవన విధానంలో వేలాది సంవత్సరాలుగా దీపావళి వెలుగులు నింపుతోంది. తాజాగా అంతర్జాతీయంగా యునెస్కో వారసత్వ సంపద జాబితాలెక్కి మరింత ప్రపంచవ్యాప్త సొబగులందుకుంటోంది. యునెస్కో ఇన్‌టాంజిబుల్ కల్చరల్ హెరిటేజ్ జాబితాలో ఈ పండుగను చేర్చారు. ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో యునెస్కో తన నిర్ణయాన్ని ప్రకటించింది. దీపావళి అనగానే నరకాసుర వధ అనంతరం జనం కేరింతలతో ఆనందమైఉత్సాహంతో ఇంటింటా దీపాలను వెలిగించి చేసుకున్న సంబరం గుర్తొస్తుంది. పురాణ కథలు వింటుంటే అలనాడు త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు 'దీపావళి'ని జరుపుకున్నట్లు పౌరాణిక కథకులు చెప్తుంటారు. అమావాస్య నాటి చీకట్లను తొలగించుకుని జిలుగువెలుగులు విరజిమ్ముతూ జనాన్నిఆనంద డోలికల్లో ముంచెత్తేదే దీపావళి. ఇప్పటికే భారత్‌కు సంబంధించిన కళా సాంస్కృతిక వారసత్వ సంపదలో 10అంశాలకు యునెస్కో గుర్తింపు లభించింది. కోల్‌కతా దుర్గాపూజ, కుంభమేళా, యోగా, వేదపఠన సంప్రదాయం, గుజరాత్‌లోని గర్బా నృత్యం రామాయణ ఇతిహాసగాథను ప్రస్ఫుటింపచేసే రామ్‌లీలా సంప్రదాయ ప్రదర్శనలతోపాటు 16వ అంశంగా నవ్య దీపావళి స్థానం దక్కించుకుంది. ఈ సంప్రదాయాలన్నీ చిరకాలంభద్రంగా కాపాడుకోవాల్సిందే. తరతరాలకు అందించాల్సిందే. భారతీయత నుంచి విడ దీయలేని, విడదీయరాని పండుగ. భారత్‌లో తొలిసారి జరిగిన యునెస్కో ఇంటాంజిబుల్ కల్చరల్ హెరిటేజ్ సమావేశంలో 80 దేశాలు సమర్పించిన 67 నామినేషన్లను కమిటీ పరిశీలించింది. 'దీపావళి'ని ప్రస్తుతించిన ఈ సందర్భంలో ప్రధాని నరేంద్రమోడీ ఈ పండుగను,దానికి వచ్చిన విశేష గుర్తింపును భారతీయ సంస్కృతి, నైతిక విలువలకు దగ్గర సంబంధమున్న పండుగగా మరింత ప్రతిభావంతంగా జరుపుకునేవారసత్వ సంప్రదాయానికి వచ్చినట్లుగా కొనియాడారు. ఈ విధమైన గుర్తింపుతో ప్రపంచవ్యాప్తంగా ఈ పండుగకు మరింత ప్రజాదరణ పెరుగుతుందని అభిలషించారు.కాగా ఈ విషయాన్ని ఈ వేడుకను ప్రపంచానికి బలంగా తెలియచేయడానికి ప్రత్యేక దీపావళి వేడుకలను నిర్ణయించడానికి కేంద్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది.యునెస్కో గుర్తింపుతో 'దీపావళి' విశ్వవేదికకు ఆలంబనగా మిరుమెట్లు గొలుపుతోంది. దీపాలు వెలిగించి 'తిమిరం మీద సమరా'నికి సన్నద్ధమైనట్లు వెలుగులు విరజిమ్మేదే ఈ పండుగ. ఈ పండుగను లక్ష్మీదేవి మన ముంగిటకొచ్చినట్లుగా కూడా భావిస్తారు.అందుకే ఆ రోజున ప్రతి ఒక్కరూ ఉదయాన్నే తమ లోగిళ్లను శుభ్రపరుచుకొని రంగవల్లులు, ఫలపుష్పా లతో అలంకరించి దీపాలు వెలిగిస్తారు. మహిమాన్వితమైన లక్ష్మీ పూజ చేసి ఆ దేవతను ఆహ్వానిస్తారు. అలాంటి పండుగలు సంపద వృద్ధికి,వెలుగుల సంవృద్ధికి ప్రతీకలుగా విరాజిల్లుతుంటాయి. ఇంతటి ఆధ్యాత్మిక భావనలతో పాటు లౌకికంగా కూడా ప్రాశస్త్యమున్నఈ పండుగను ఇతర దేశాల్లో ఉన్న మన వాళ్లంతా ఆచరించి తరిస్తారు.ఇప్పుడు ఆ పండుగకు యునెస్కో గుర్తింపుతో విశ్వభావన మొదలౌతుంది. ప్రతి భారతీయుడికి, దీపావళి అనేది లోతైన భావోద్వేగం.ఇది తరతరాలుగా అనుభూతి చెందుతోంది. జీవిస్తోంది. ఆస్వాదిస్తోంది అంటూ దీపావళిని యునెస్కో గుర్తింపుకు స్వీకరించినవేళ కేంద్ర సాంస్కృతిక శాఖమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఎంతో భావోద్వేగంతో ప్రసంగించారు.ఈగుర్తింపు నేపథ్యంలో యునెస్కో పునరుద్ధరణ, శాంతి చెడుపై మంచి విజయం సాధించాలన్న మానసిక భావనను మానవాళి వాంఛను గౌరవిస్తోందని అన్నారు. దీపావళిని యునెస్కో వారసత్వం సంపద జాబితాలో చేర్చినందుకు పాకిస్థాన్ దౌత్యవేత్త షోయాజ్‌స ద్వారా భారత్‌ను అభినందించారు. ఇదే సమ యంలో బంగ్లాదేశ్ ప్రతిపాదన తంగైల్ సంప్రదాయ చీర నేత కళ, అఫ్ఘానిస్థాన్ నుంచి బెహజాద్ శైలిలో సూక్ష్మ చిత్రలేఖనాన్ని కూడా యునెస్కో జాబితాలో చేర్చారు. పురుషులు ప్రత్యేకించి చేసే అబా బిస్త్ తయారీ కళ. అభ్యాసాలను కూడా యునెస్కో స్వీకరించడం సర్వే సర్వత్రా అందరూ సంతోషించారు.ఇరాక్, జోర్డాన్, కువైట్ దేశాలకు చెందిన కొన్ని సాంస్కృతిక కళాంశాలకు కూడా భారత్‌వేదికగాయునెస్కో తన జాబితాలోకి తీసుకోవడం శోభస్కరమైన కార్యాచరణగా భావించారు.యునెస్కో అంతర ప్రభుత్వ కమిటీసమావేశానికి భారత్ ఆతిథ్యమివ్వడం అదే సభలో యునెస్కో నిర్ణయాలు ప్రకటించడం భారతీయ కళా జగతికి ప్రాణం పోసినట్లయింది. దీపావళిని యునెస్కో మానవజాతి అవ్యక్త సాంస్కృతిక వారసత్వ సంపదగా లిఖించడం సర్వమానవాళికి పాటించదగిన వేడుకలా కీర్తించబడడమే. ఎంతోమంది వ్యాపారస్తులు కొత్తఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభించే ధనలక్ష్మి పూజలకు పక్రమిస్తారు.నూతనవాణిజ్య దస్త్రాలను ప్రారంభిస్తారు. దీపావళి అనగానే మానవ కుటుంబ బంధాలను సామాజిక బంధాలను ఒకే వేదికపై తెచ్చే వేడుకగా భాసిల్లుతుంది. ఒక విధంగా అజ్ఞానాంధకారంలో మునిగిన ప్రపంచాన్ని దీపావళి శాసిస్తుందని వెలుగులు నింపుతుందని ఆశిస్తుంటారు. అందుకే టపాసుల వంటి బాణసంచాలతో దేశం యావత్తూ దేదీప్యమానంగా వెలిగిపోతుంది. దీపావళి గుర్తుగా వరుసగా దీపాలను వెలిగిస్తారు.చెడుపై మంచిని సాధించిన విజయానికి గుర్తుగా 'దీపావళి'పండుగ జరుపుకుంటారని, 'తమసోమా జ్యోతిర్గమయా' అనేవేదవాక్కు ఈ సందర్భంలో ప్రస్తావనార్హం. చీకటిలోంచి నన్ను వెలుగులోకి నడిపించు అనే ప్రగతి శీల దృక్పథాన్ని ప్రతిఫలించేదే దీపావళి.

అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనా శక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.



వి. జాన్సన్

ఒక వ్యక్తి గుణగణాలు పరీక్షించి చూడాలంటే అతనికి అధికారం ఇచ్చి చూడాలి.



అబ్రహాంలింకన్

## ప్రజావాక్కు



### ఆదిలాబాద్‌కు పర్యాటక బలం

ఆధ్యాత్మికతకు,ప్రకృతి సౌందర్యానికివిడదీయలేని సంబంధం ఉంది. ఆధ్యాత్మిక ప్రశాంతతను కోరుకునే భక్తులకు కొండలపై కొలువైన దేవాలయాలు ప్రత్యేకఆకర్షణగా నిలుస్తున్నాయి.ఆదిలాబాద్ జిల్లాలోని కైలాస్ టేకిడీ శివాలయం, బహరాంపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయం ఇటువంటి ఆధ్యాత్మిక కేంద్రాలుగా వెలుగులోకి వస్తున్నాయి. సహజ వనరులతో నిండిన కొండ ప్రాంతాల్లో నెలకొన్న ఈఆలయాలు భక్తులను విశేషంగాఆకర్షిస్తున్నాయి. కైలాస్ టేకిడీ శివాలయం శివభక్తులకు పవిత్ర క్షేత్రంగా పేరుగాంచింది. కొండపైఉన్న ఈఆలయానికి చేరుకునే ప్రయాణం భక్తులకు ఒక ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. రవాణా, చిన్నవ్యాపారాలు, వసతి సదుపాయాలు వంటి రంగాలు అభివృద్ధి చెందుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక చైతన్యం రావడానికి ఇది దోహదపడుతోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టాలి

సమాజంలో చిన్నారులు భవిష్యత్తు పౌరులు మాత్రమే కాదు, నేటి బాధ్యతగా కూడా భావించాలి. కానీ ఇటీవల చిన్నారులపై లైంగిక దాడులసంఖ్య ప్రమాదకరంగా పెరుగుతోంది.యునిసెఫ్‌నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 53శాతంబాలికలు లైంగిక వేధింపులకు గురవు తుండగా, వాటిలో90శాతం దాడులు కుటుంబసభ్యులు లేదా పరిచయస్తులచే జరుగుతుండటం మన మానవత్వాన్ని కలవరపెడుతోంది.ఇలాంటి దాడులు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తున్నాయి.బాధితులు భయంతో మౌనంగా ఉంటూ జీవితాంతం ఆ గాయాలతోనే బతకాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.

- కె.ఎల్. రామారావు, హైదరాబాద్

### గురుకులాల్లో ఎలుకలు?

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వివిధ గురుకులాల్లో ఎలుకల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి. భోజన శాల, స్టోర్ రూమ్, వంట సామాగ్రి, ఆహార పదార్థాలనుపాడు చేయడం, విద్యార్థులు నిద్రపోతున్నప్పుడు కొరకడం వంటివి ఎక్కువగా జరుగుతున్నాయి. ఆరోగ్య శాఖకు సంబంధించిన అధికారులు ఎలుకల నివారణకు బోన్‌లు, మందులు పిచికారీ వంటి తగిన చర్యలు తీసుకోవాలి.

- రాపాక రవీందర్, జనగాం

### రసాయనాలను నియంత్రించాలి

ఆధునిక వ్యవసాయంలో అధికదిగుబడి కోసం రసాయన పురుగుమందుల వాడకం అనివార్యమైంది. అయినప్పటికీ, వీటి అశాస్త్రీయ వినియోగం మానవఆరోగ్యంపై, పర్యావరణంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఈ స్థితిలో, వీటి వాడకాన్ని నియంత్రించి,సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్స హించడం అత్యవసరం.రసాయన శేషాలు పంటలలో నిలిచిపోయి, వాటిని తినే ప్రజల్లో క్యాన్సర్, నాడీ వ్యవస్థ లోపాలు, వంధ్యత్వం వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి. సరైన రక్షణ లేకుండా మందులు కొట్టే రైతులకు ఊపిరితిత్తులు, చర్మ సంబంధిత రుగ్మతలు వస్తున్నాయని పరిశోధనలు నిరూపించాయి. అంతేకాక, ఈ మందులు పంటలకు మేలు చేసే తేనెటీగలు వంటి స్నేహపూర్వక కీటకాలను నాశనం చేసి, పరాగ సంపర్కానికి అడ్డుకట్ట వేస్తున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ముప్పైఐదు పాస్ మార్కులు!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖలో విప్లవాత్మకమైన మార్పులు చేస్తూ ఉన్నారు.భారత ప్రధానిగా ముచ్చటగా మూడుసార్లు ఎన్నికైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు పరీక్ష పై చర్చ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు చదువు చెబుతున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు విధిగా అత్యధిక సంఖ్యలో పాల్గొనమనివిజ్ఞప్తి చేస్తూఉన్నారు. ప్రచారం మాధ్యమాల ద్వారా కోరుతూ ఉన్నారు. మరీ ముఖ్యంగా విద్యాశాఖ అధికారులు విద్యార్థిని విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా చేయమని రిజిస్ట్రేషన్ చేయమని చెబుతూ ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇది జరుగుతూ ఉన్నది.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### భారతదేశ ఆస్తి యువతే

తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు ప్రజాస్వామ్య పండుగ నడుస్తోంది. ఒకవైపు ఐడియాస్ ఫర్ ఇండియా సంస్థ భారత దేశంలో ప్రజాస్వామ్యం తిరోగమనంలో ఉంది అంటూ అంటున్న వేళా యువత రాజకీయాలను బాగా ప్రభావితం చేస్తున్నారు. మరోవైపు యువతే విధాన నిర్ణయాలు చేసే స్థాయికి చేరుకున్నారు. అయితే అన్నిరాష్ట్రాలలో ఇదేకదా జరిగేది అని మీకు అనుమానం రావొచ్చు. కలాం గారు అన్నట్టు భారత దేశ ఆస్తి ఈ యువతే కాబట్టి ఈ యువత ప్రోత్స హించాలి.

- భారత అవినాష్, జనగామ

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# యాచక రహిత దేశంగా భారత్?

**పట్టణాలలో మెట్రోనగరాలలో యాచక వృత్తిలో వున్నవారిని గుర్తించి వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు దోహదపడే 'స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలలో' శిక్షణ ఇవ్వాలి. యాచక వృత్తిలో వున్న పెద్దలు పనుల్లో ఉండేట్లు యాచక వృత్తిలో వున్న బాలలు బడుల్లో ఉండేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం యాచక వృత్తిలో వున్నవారికి ఉచిత విద్య, వైద్యం అందించాలి. అలాగే బాలలకు విద్యా హక్కుచట్టం వర్తింప చెయ్యాలి. ఇంటర్మీడియేట్ వరకు ఉచిత విద్య, వృత్తి విద్య అందించాలి. వారి సామాజిక, ఆర్థిక సాంస్కృతిక, వికాసానికి దోహద పడే వృత్తి విద్యా కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రభుత్వం అధికారులు మున్సిపాలిటీల పరిధిలో నగరాలలో మెట్రోనగరాల్లో పోలీస్ అధికారులు యాచకులు ఎక్కువగా కేంద్రీకృతమైన ప్రదేశాలను గుర్తించి యాచక వృత్తి నిషేధచట్టాల అమలు, వారి పునరావాసం కోసం 'నోడల్ అధికారిని' నియమించి యాచకులు బెడదను అరికట్టాలి.**

నేదునూరి కనకయ్య

సమాజంలో ఆదుకోవడం (యాచక వృత్తి) సంప్రదాయమైంది. నాటి రాజుల కాలం నుండి నేటి ప్రజాస్వామ్య వ్యవస్థ వరకు కొనసాగుతూనే వుంది. ఆనాడు ధర్మంకోసం ప్రజా రక్షణ కోసం ఉండేది కానీ నేడు యాచక వృత్తివిధానాలు మారాయి. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకులు ఎన్నికల వేళ డబ్బుల కొరకు'నోట్ దేవో వోట్ లేవో' నినాదంతో యాచక వృత్తి కొత్త రూపురేఖలు మార్చుకుంది.1956లో హైదరాబాద్ నగరం ఎ.పి. రాజధానిగా ఏర్పాటైన రోజుల్లో యాచక వృత్తి ప్రభుత్వం దృష్టికి వచ్చింది. యాచకరహిత నగరంగా ఏర్పడటానికి ప్రభుత్వం యాచకవృత్తి (భిక్షాటన)పై ఆధారపడి జీవిస్తున్న వారిపై సర్వే చేసింది. 1956లో ప్రభుత్వం హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలోయాచక వృత్తిపై ఆధారపడిన వారి సాంఘిక 'సామాజిక ఆర్థిక' ఆరోగ్య స్థితిగతులపై ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ సంస్థ చేత సర్వే చేయించింది.1956లో భిక్షాటన వృత్తిలో వున్న వారిసంఖ్య 5000మంది వుండగా 2016 నాటికి 25000కు పెరిగింది. గత 60ఏళ్ల హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో యాచకుల సంఖ్యలో పెరుగుదల400 శాతం వుంటే ఇదే సమయంలో హైదరాబాద్ జనాభా వృదిరేటు 500 శాతం నమోదైంది. దాదాపు హైదరాబాద్లో పెరిగిన జనాభాతో సమానంగా భిక్షగాళ్ల(యాచకుల)సంఖ్య పెరిగింది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఎకనామిక్స్ సంస్థ చేసిన సర్వేలో పలు ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. వ్యక్తులు భిక్షాటనను వృత్తిగా ఎంపిక చేసుకోవడానికి గల కారణాలలో అంగవైకల్యం 'వృద్ధాప్యం' పేదరికం నిరుద్యోగం బతుకు తెరువు కోసం గ్రామాల నుండి వలస వచ్చిన వారు గ్రామాలలో వడ్డీ వ్యాపారుల ఆర్థిక ఒత్తిడి అప్పుల బాధలు తట్టుకోలేని వారు హైదరాబద్ వచ్చి భిక్షాటన వృత్తిని జీవనోపాధిగా ఎంచుకున్నారని తమ అధ్యయనంలో వెల్లడించింది. 2008లో హైదరాబాద్ కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ వెల్ఫేర్ స్వచ్ఛంధ సంస్థ జరిపిన సర్వే ప్రకారం హైదరాబాద్లో యాచకవృత్తిపై ఆధారపడినవారు 10466వరకు ఉన్నారని వారి వార్షికాదాయం రూ.15కోట్లవరకు ఉంటుందని అంచనా వేసింది. వీరి ఆదాయంలో ఎక్కువ భాగం ఆహారం,నివాసం, తాగుడు 'డ్రగ్స్' సినిమా మొన్నగువాటి మీద ఖర్చు చేస్తున్నారని సంస్థ జరిపిన సర్వేలో తేలింది. యాచకవృత్తిలో(భిక్షాటన వృత్తి) వున్న 82 శాతం సమాజంలోని ఎస్సీ,ఎస్టీ, బిసి వర్గాలకు చెందిన వారేనని స్వచ్ఛంధ సంస్థ జరిపిన సర్వేలో తేలింది.వాస్తవంగా యాచక వృత్తి లోవున్న వారు2 శాతం మాత్రమే మిగతా వారుఇతర వృత్తులు చేసుకునే శక్తి వుండి కూడా బద్ధకించో మాఫియాగా మారో ఈ వృత్తిపై స్థిరపడ్డారని సర్వేలో తేలింది. దేశం గణనీయమైన అభివృద్ధి జరిగిన యాచకవృత్తి ఒక సామాజిక సమస్యగా నిలిచింది. దేశంలో భిక్షాటన పేరు మీద పలు అక్రమ కార్యకలాపాలు చోటుచేసుకుంటున్నాయి. కొందరు అక్రమార్కులు భిక్షాటన చేస్తున్న పిల్లలకు మత్తు మందు ఇచ్చి అక్రమ రవాణా చేస్తున్నారని వారిపై నిషేధిత ఔషధాలు ప్రయోగిస్తున్నారని సామాజిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో ఉపాధి అవకాశం లేనివారు పొట్టకూటి కోసం భిక్షాటన చేస్తున్నారు.వర్ధమాన పేద దేశాలతో పాటు అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా యాచకుల సమస్య ఉంది. భిన్న సంస్కృతులు,ఆచారాలు,జీవన విధానాలు, తీవ్ర జీవవైవిధ్యం ఉండే భారత్ లాంటి దేశంలో యాచకులపై కఠిన చర్యలు తీసుకోవడం కుదరని పని. అయితే శారీరకంగా ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు



లేని వారు భిక్షాటన చేయడాన్ని నేరంగా పరిగణించాలనీ భారత న్యాయస్థానాలు పలుమార్లు స్పష్టం చేశాయి. 1959లో బాంబే భిక్షాటన నిషేధిత చట్టం అమలుకునోచుకోలేదు. దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు,మసీదులు, చర్చిల వద్ద భిక్షగాళ్లు ఎక్కువ సంఖ్యలో ప్రత్యక్షమోతున్నారు. దేశంలో 2011జనాభా లెక్కల ప్రకారం4లక్షల మందికి పైగా యాచకులున్నారు.వీరిలో పురుషులు 2.21లక్షలు, మహిళలు1.91 లక్షలు వున్నారని తేలింది. వెస్ట్ బెంగాల్‌లో 81 వేల మంది భిక్షాటనలో ప్రథమ స్థానంలో ఉన్నారు. ఉత్తరప్రదేశ్,బీహార్ మధ్యప్రదేశ్, రాజస్థాన్ తర్వాత స్థానాల్లో ఉన్నాయి.భిక్షాటన ముసుగులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. పసి పిల్లలను ఎత్తుకవెళ్లి వారిని వికలాంగులను చేసి దేవాలయాలు, మసీదులు, చర్చిల వద్ద ప్రధాన కూడళ్లలో భిక్షాటన చేయిస్తున్న సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చాయి. ట్రాఫిక్ జంక్షన్లలో యాచకుల ద్వారా ఆక్సిడెంట్లు జరిగిన కేసులు కూడా నమోదైనాయి. పట్టణాలలో గంజాయి వర్తకులు భిక్షగాళ్లను ఉపయోగించి వారితో గంజాయిని మార్కెట్లో యధేచ్ఛగా విక్రయిస్తున్నారు. డ్రగ్స్,మాదకద్రవ్యాల అమ్మకందార్లు భిక్షగాళ్లను రక్షణ కవచంగా వాడుకొని వ్యాపారం చేస్తున్నారు. అలాంటి వారిని కట్టడిచేయాలని సుప్రీం కోర్టు ప్రభుత్వానికి సూచించింది. భిక్షాటనలో వున్నవారి సంఖ్యపై సర్వే చేయాలని, వారి పునరావాసానికి తీసుకునే చర్యల మీద అధ్యయనం చెయ్యాలని ప్రభుత్వానికి నిర్దేశించింది. దేశంలో వున్న పురపాలకసంఘాలు భిక్షాటనలో వున్నవారికి నివాసం,ఆహారం, ప్రాణరక్షణ మందులు ఉచితంగా అందించాలని అందుకు అవసరమయ్యే చర్యలు చేపట్టాలని సూచించింది.భిక్షగాళ్ల పునరావాసం సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం "స్మైల్" పేరిట పథకాన్ని ప్రవేశపెట్టింది. రాబోయే ఐదేళ్లలో20 వేల మంది భిక్షగాళ్లను భిక్షాటన వృత్తి నుండి విముక్తి కలిగించి గౌరవ ప్రదమైన జీవితాన్ని గడిపే విధంగా జీవనోపాధి అందించాలని నిర్ణయించింది. 'స్మైల్ పథకంలో హిజ్రాలను చేర్చారు.'హిజ్రాల పట్ల' సమాజంలో వున్న చిన్నచూపు పోగొట్టి వారికి జీవనోపాధి గౌరవ ప్రథమైన జీవితానికి భరోసా,భద్రత కల్పించాలని నిర్ణయించడమైంది.'యాచక వృత్తి' నిషేధిత చట్టాలు అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలేదే అయినప్పటికీ కొన్ని ప్రభుత్వాలు చట్టాల అమలులో ఉదాసీనత 'నిరక్ష్య వైఖరి' అవలంబిస్తున్నాయి. యాచకుల పునరావాసం, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రాష్ట్రప్రభుత్వాలు వినియోగించకపోవడం లేదా వేరే కార్యక్రమాల కొరకు నిధులను మళ్లిస్తున్నాయి.కర్ణాటక రాష్ట్రప్రభుత్వం బెంగుళూర్‌లో భిక్షగాళ్లు ఎక్కువ వున్న 70 ప్రాంతాలను గుర్తించింది. భిక్షాటన చేస్తున్న101మంది పిల్లలను సంరక్షణ కేంద్రాలకు తరలించింది. బెంగుళూరులో 720 మంది భిక్షాటనలో వున్నట్లు లీగల్ సర్వీసెస్ అథారిటీ గుర్తించింది.భిక్షాటన చేస్తున్న పిల్లల రక్షణ కొరకు1098 టోల్ ఫ్రీనెంబర్ ఏర్పాటు చేసింది. బీహారులో కూడా భిక్షాటన వృత్తి నిర్మూలన చర్యలు చేపడుతున్నారు. అమెరికా మాజీ అధ్యక్షులు ట్రంప్ అతని కూతురు ఇవాంఖ ఢిల్లీకి వచ్చిన సందర్భంగా 'భారత్‌ను యాచక రహిత దేశంగా' చెయ్యాలన్న ప్రతిపాదన వచ్చింది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం' పైలెట్ ప్రాజెక్టుగా' రూ.100 కోట్లతో హైదరాబాద్‌ను ఎంపిక చేసింది.ఈనిధులను సద్వినియోగం చేసుకుంటే యాచకులను భిక్షాటన నుండి తప్పించవచ్చు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనా పథకాలను అమలుచేసి హరిజన,గిరిజన, బిసి,మహిళా మైనార్టీ వర్గాల సంక్షేమానికి యువత సాధికారిత సాధనకు పాటుపడాలి. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం యాచకులు వర్తింప చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించి పేదరికం నుండి విముక్తి కలిపించాలి. పట్టణాలలో మెట్రోనగరాలలో యాచక వృత్తిలో వున్నవారిని గుర్తించి వారికి ఉపాధి,ఉద్యోగ అవకాశాల కల్పనకు దోహదపడే 'స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలలో' శిక్షణ ఇవ్వాలి.యాచక వృత్తిలో వున్న పెద్దలు పనుల్లో ఉండేట్లు యాచక వృత్తిలో వున్న బాలలు బడుల్లో ఉండేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వం యాచక వృత్తిలో వున్నవారికి ఉచిత విద్య,వైద్యం అందించాలి. అలాగే బాలలకు విద్యా హక్కుచట్టం వర్తింప చెయ్యాలి. ఇంటర్మీడియేట్ వరకు ఉచిత విద్య,వృత్తి విద్య అందించాలి.వారి సామాజిక,ఆర్థిక సాంస్కృతిక,వికాసానికి దోహద పడే వృత్తి విద్యా కోర్సులద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలి.ప్రభుత్వం అధికారులు మున్సిపాలిటీల పరిధిలోనగరాలలోమెట్రో నగరాల్లో పోలీస్ అధికారులు యాచకులు ఎక్కువగా కేంద్రీకృతమైన ప్రదేశాలను గుర్తించి యాచక వృత్తి నిషేధచట్టాల అమలు, వారి పునరావాసం కోసం 'నోడల్‌అధికారిని' నియమించి యాచకులు బెడదను అరికట్టాలి.యాచకుల కొరకు షెల్టర్లు నెలకొల్పాలి.షెడ్స్‌ల్లో మౌలికసదుపాయాలుకల్పించాలి. యచకులకు గుర్తింపుకార్డులు రేషన్‌కార్డులు ఇవ్వాలి. •

# రాజకీయ వారసత్వానికి చరమగీతం లేదా?

బుగ్గన మధుసూదనరెడ్డి

రాజకీయ వారసత్వం అనే ఈ అనాగరిక పోకడకు తక్షణమే చరమగీతం పాడేలా ప్రజలంతాఉద్యమించాలి. ఎందుకంటే తమ వారసులను పెంచి పోషించడంతోనే, వారికి రాజకీయ తర్ఫీదు ఇవ్వడంలోనే కొంతమంది నాయకులకు, పాలకులకు పుణ్య కాలం కాస్త గడిచిపోతుంది. ఇక వీరికి ప్రజలకు సేవ చేయడానికి టైం ఎక్కడిది, తీరిక ఎక్కడి నుంచి వస్తుంది. కాబట్టి ప్రజలు వారసత్వ రాజకీయాలకు అవకాశం ఇవ్వకుండా వాటిని తిప్పి కొట్టాలి.అంటే ఎలక్షన్స్ సందర్భంలో అలా చేసేవారికి ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లో ఓటు వేయరాదు. అలాగే అలా వారసత్వాన్ని బలవంతంగా ప్రజలపై రుద్దాలనుకునే వారిని ప్రజలు ప్రశ్నించాలి, నిలదీయాలి. ఎందుకంటే ఇలా దేశవ్యాప్తంగా వారసత్వ రాజకీయాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లినంత కాలం ప్రజలకు ఒరిగేదేమి ఉండదు. మన నోట్లో మట్టి కొట్టడం తప్ప. అనాదిగా ఇలాంటి అనాగరిక వారసత్వ రాజకీయాల మూలాన ఇప్పటికే భారతదేశం అభివృద్ధికి నోచుకోకుండా సగం భ్రష్టు పట్టి పోయింది. ఉదాహరణకు కేంద్ర ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీయే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. జవహర్ లాల్ నెహ్రూ మొదలు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వరకు కూడా ఇలాంటి వారసత్వ రాజకీయ మాయాజాలంలో మన భారతవని ఇరుక్కుపోయింది అనేది జగమెరిగిన సత్యం. వాటి నుంచి నేటికీ భారత మాత ప్రజలు బయట పడలేకపోవడం అనేది ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఒక పెద్ద బలహీనతగా మారిపోవడం మన ప్రజలు చేసుకున్న ఒక దౌర్భాగ్య స్థితిగా,ఒక దురదృష్టకరమైన పరిణామంగా చెప్పవచ్చు. కాబట్టి ఇప్పటికైనా ప్రజలలో జ్ఞానోదయం కలిగి ఈ రాజకీయ వారసత్వానికి తమ ఓటు ద్వారా చరమగీతం పాడకపోతే మాత్రం మనమంతా ఇంకా,మరింతగా వెసలుబాటుతనానికి గురి అయ్యి మున్ముందు భారీమూల్యం చెల్లించాల్సిన దారుణ పరిస్థితి మనకు ఉత్పన్నం అవ్వడం తథ్యం. కాబట్టి ఆలస్యం అమృతం విషం అంటారే ఆ విధంగా ఇప్పటికైనా అశేష ప్రజానీకం ఈ నిద్రాణావస్థ నుంచి మేల్కొని ఈ రాజకీయ వారసత్వానికి పాతర వేసేలా, సమాధి చేసేలా మనం చైతన్యమవ్వాలి. లేకపోతే మన పరిస్థితి చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందలా తయారు అవుతుంది అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఏదిఏమైన సుదీర్ఘ కాలంగా భారతదేశాన్ని పట్టి పీడిస్తున్న ఈ రాజకీయ వారసత్వం అనే మహమ్మారిని, రుగ్మతను రూపుమాపకపోతే మాత్రం మన ప్రజానీకానికి ఇక భవిష్యత్ అనేది ఒక శూన్యంగా, ప్రశ్నార్థకంగా మారి పోవడం తథ్యం.ఏమైనా అలాంటి దయనీయ పరిస్థితి మన భారతదేశ ప్రజానీకానికి తలెత్తకుండా ఉండాలంటే మాత్రం యావత్ ప్రజానీకం ఒకే త్రాటిపై నిలిచి ముక్తకంఠంతో ఈ వారసత్వ రాజకీయాల వాసన కూడా తగలకుండా ప్రతిఘటించాలి.అందుకు అందరూ చెయ్యి చెయ్యి కలిపి ఈ వారసత్వ రాజకీయాలను తరిమితరిమి కొట్టి కనీసం నామరూపాలు లేకుండా చూడాల్సిన గురుతర బాధ్యతఅందరి భుజస్కంధాలపై ఎంతైనా వుంది.అప్పుడే మన ముందు తరాల ప్రజలకు ఒక మంచి భవిష్యత్‌ను ఇచ్చిన వారమవుతాము. కాబట్టి మన ప్రజలంతా ఈ రాజకీయ వారసత్వంపై కన్నెర్ర చేసి మరీ మన ఉనికిని కాపాడుకోవాల్సిన మంచి శుభ తరుణం ఇదే! ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి! రాజకీయ వారసత్వం అనే అనాగరిక పోకడకు తక్షణమే చరమగీతం పాడేలా ప్రజలంతా యుద్ధప్రాతిపదికన ఉద్యమించాలి! •

# సంక్షోభం అంచున రైతులు

బొల్లిముంతసాంబశివరావు

నేడు ఆంధ్రప్రదే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. సమస్యల వలయంలో కొట్టుకొట్టుమిట్టాడుతున్నారు. పంటలకు సరైన ధరలు లభించకపోవడం, పెట్టుబడికి తగినంత ఆదాయం రాకపోవడం, అప్పుల భారం, మార్కెట్ దోపిడీ, రుతుపవనాల మార్పు, కరువు,వరదలు, తెగుళ్లు, సరైన మౌలికసదుపాయాలు లేకపోవడం వంటి సమస్యలు ఆంధ్రప్రదే రైతులను ముట్టడించి ఉన్నాయి. రైతురోజువారి సంపాదన 27 రూపాయల కన్నా తక్కువ ఉందంటే రైతుల పరిస్థితి ఏమిటో తెలుస్తుంది. పంటల సేద్యపు ఖర్చులు పెరుగుతున్నా, పంటలకు న్యాయమైన ధరలు మాత్రం లభించడం లేదు. కేంద్రప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరలు రైతాంగ ప్రయోజనాలకు కాకుండా, బడావ్యాపారుల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటున్నాయి. అసలుకేంద్రం ప్రకటించే మద్దతు ధరల నిర్ణయమే రైతాంగ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉంది. సేద్యం ఖర్చు, కుటుంబ శ్రమ, కౌలుఖర్చు, అప్పులకు వడ్డీ తదితరాలు కలిపి పంటఖర్చును నిర్ణయించకుండా, పంటఖర్చు, కుటుంబ శ్రమను మాత్రమే లెక్కించి, దానిపై 50శాతం పెంచి మద్దతుధర ప్రకటించి స్వామినాథన్ సిఫార్సులు అమలు జరిపినట్లు కేంద్రప్రభుత్వం మోసంచేస్తున్నది. ఫలితంగా మద్దతుధర రైతుకు ప్రయోజనంగా ఉండడం లేదు. కేంద్రప్రభుత్వం మద్దతు ధరల ప్రకటన, ధాన్యం కొనుగోళ్ల నుంచి తప్పుకోవడానికి మూడు వ్యవసాయ చట్టాలనుచేసి, రైతాంగ తీవ్ర ప్రతిఘటన వల్ల వాటిని విరమించుకున్నట్లు ప్రకటించినా, దొడ్డిదారిన వాటిని అమలు జరుపుతూనే ఉంది. నేడు కొత్త విత్తన చట్టం ముసాయిదాను ప్రకటించి దాన్ని చట్టంగా మార్చి విత్తనంపై బహుళజాతి సంస్థల ఆధిపత్యాన్ని నెలకొల్పనుంది. వ్యవసాయాన్నిదేశ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పే విధానాలు అమలు చేస్తున్నది.అందులో భాగమే పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించకపోవడం, వరి క్వింటాల్ వాస్తవ ఉత్పత్తి ఖర్చు 2,090రూపాయలు. స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం 3,135 రూపాయల మద్దతుధర ప్రకటించాలి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరమేలు రకానికి 2,388 రూపాయలు,మిగతా పంటలకు ప్రకటించక మద్దతు ధరలు కూడా ఈవిధంగానే ఉన్నాయి. కేంద్రప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటించి చేతులు దులుపుకుంటున్నది. మద్దతుధరల ప్రకారం పంటల కొనుగోళ్లను పక్కనపెడుతున్నది. కేంద్ర ప్రభుత్వ సంస్థలు కొన్నామంటే, కొన్నామన్న విధంగా వ్యవహరిస్తూ ఉన్నాయి. ఏరాష్ట్రంలోనూ కనీసం మద్దతుధర కూడా పంటలకు లభించడంలేదు.ఆంధ్రప్రదేశ్‌లో ఏపంటకు మద్దతుధర లభించడం లేదు. వరి రైతుల పరిస్థితి దుర్భరంగా మారింది.తుఫాన్, భారీవర్షాలకు పంట దెబ్బతినగా, మిగిలిన పంట అమ్ముకుందామంటే మార్కెట్లో ధర ఒక్కసారిగా పడిపోయింది. తాలు, తేమశాతం, మట్టి వంటి నిబంధనల పేరుతో రైతుకు మద్దతు ధర దక్కడం లేదు.నూర్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేయమని కేంద్ర ప్రభుత్వ సంస్థలు తిరస్కరించడంతో వరిరైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చిన్న,సన్నకారు రైతులు అవసరాల రీత్యానూర్చిన వెంటనే అమ్మడం జరుగుతుంది.వారి అవసరాలను గమనించిన వ్యాపారులు 75బస్తాకుఅదనంగా మరో రెండు కేజీలు తీసుకుని రూ.1450 మాత్రమే ఇస్తున్నారు. ఫలితంగా రైతులు బాగా నష్టపోతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ మనం పండించే వరిని మనమే తినడంలేదని, అలాంటి వరిని ప్రభుత్వం కొనుగోలు చేసి ఏమిచేస్తుందని ప్రశ్నించారు.బియ్యం తినడంవల్ల దయాబెటీస్తో పాటు ఇతరజబ్బులన్నీ వస్తాయని, రాబోయే రోజుల్లో ఎవరూ వరిని తినరని చెప్పారు. రైతులు క్రిమిసంహారక మందులు ఎక్కువ వాడుతున్నారని, వాటి కొనుగోలుకు ఎవరూ ముందుకు రావడంలేదని, ఈసంవత్సరం 55 లక్షలటన్నులు కొనుగోలు చేశామని, వచ్చే సంవత్సరం కొనుగోలు చేయమని చెప్పారు.ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన మాటలు చాలా వింతగా ఉన్నాయి. రాష్ట్రప్రజలే కాకుండా,దేశ, విదేశాల్లో కూడా ప్రజలు బియ్యాన్ని ఆహారంగా తీసుకుంటున్నారు. బియ్యం తినకుండా మరి ఏమితినాలో ముఖ్యమంత్రిగారు చెప్పలేదు.బియ్యం ఎవరూ కొనడం లేదనిచెప్పే చంద్రబాబు గారు, రేషన్ బియ్యంతో సహాపెద్దఎత్తున విదేశాలకు బియ్యం ఎగుమతి ఎలా జరుగుతున్నది. అమెరికా తదితర దేశాల నుంచి దేశంలోకి బియ్యం దిగుమతి ఎలా జరుగుతున్నది. బహుళజాతి సంస్థల దోపిడీ ప్రయోజనాల కోసం క్రిమిసంహారక మందులు దిగుమతి చేసుకుంటున్నది కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలేగదా!వాటిని ఎందుకు నియంత్రణ చేయలేకపోతున్నారు. చంద్రబాబు చెప్పే మాటలన్నీ ధాన్యం ఉత్పత్తిని విడనాడి విదేశాల నుంచి దిగుమతి చేసుకునే విధానం మాత్రమే.ఇది కేంద్రప్రభుత్వ విధానంలోభాగమే.గత మూడు సంవత్సరాలుగా పెసరకు మద్దతు ధర లభించడంలేదు.ఎకరాకు దిగుబడి 2నుంచి4క్వింటాళ్లు వస్తుంది. క్వింటాఉత్పత్తి ఖర్చు 5 వేలు. ప్రభుత్వ ప్రకటించిన మద్దతు ధర8,768 రూపాయలు. మద్దతు ధరకు ప్రభుత్వసంస్థలు కొనుగోళ్లు చేయడం లేదు. ప్రైవేట్ వ్యాపారులు 6 వేలకు మించి ధర ఇవ్వడంలేదు. కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునే చర్యలు తీసుకోలేదు.మొక్కజొన్నకు కేంద్రప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర 2,400రూపాయలు. మొక్కజొన్న కొనుగోళ్లను ప్రభుత్వ సంస్థలు చేపట్టకపోవడంవల్ల ప్రైవేట్ వ్యాపారులు 17 వందలకు మించి ధర ఇవ్వకపోవడంవల్ల తీవ్రంగా నష్టపోతున్నారు.కందికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర 7,550రూపాయలు.బహిరంగ మార్కెట్లో 6వేలు మాత్రమే క్వింటాల్‌కి లభిస్తున్నది.శనగ,జొన్న,మినుములు,పత్తి,మిరప మొదలైన పంటలకు కూడా మద్దతుధరలు లభించడంలేదు. 2024 సాధారణ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు పంటలన్నింటికి ధరలు పెంచిచేసి రైతులకు మేలుజరిగేలా చేస్తానని, ధరల స్థిరీకరణ కోసంనిధిని ఏర్పాటు చేస్తానని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన మాటలు మర్చిపోయారు. ఏపంటరైతుకు ఆశించిన ధర కల్పించలేకపోయారు.ధరల స్థిరీకరణ నిధికి వైసిపిప్రభుత్వం 3వేలకోట్లు కేటాయిస్తే,చంద్రబాబు ప్రభుత్వం 300వందల కోట్లు మాత్రమే కేటాయించారు.దీనిద్వారా పంటలు కొనుగోళ్లు ఎలాసాధ్యం. కేంద్ర,రాష్ట్రప్రభుత్వ రైతాంగవ్యతిరేక విధాలకు వ్యతిరేకిస్తూ, స్వామినాథన్ కమీషన్ సిఫార్సులకు అనుగుణంగా మద్దతు ధరలు ప్రకటించి కేంద్ర, రాష్ట్రప్రభుత్వ సంస్థలే కొనుగోళ్లు చేయాలని,కార్పొరేట్ సంస్థలకు భూములు అప్పగించే విధానాలు విరమించాలని రాష్ట్రరైతాంగం ఉద్యమించాలి. •

# అమెరికాలో భారీగా హెచ్-1బి హెచ్-4 వీసాలు 'రద్దు'!




**వాషింగ్టన్, డిసెంబరు 15:** హెచ్-1బి వీసా దరఖాస్తుదారులపై 'వెట్టింగ్'ను ప్రారంభించిన అమెరికా ప్రభుత్వం మరో బాంబు పేల్చింది. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా భారీ ఎత్తున హెచ్-1బి, హెచ్-4 వీసాలను 'ప్రుడెన్షియల్ రద్దు' చేసింది. ఈ మేరకు వర్కింగ్ వీసాలు రద్దయినట్లు ప్రభావిత వీసాదారులకు కాన్సులేట్ నుంచి ఈ మెయిల్స్ వచ్చినట్లు తెలుస్తోంది. హెచ్-1బి, హెచ్-4 వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించే ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమైన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. అయితే ఈ ప్రుడెన్షియల్ రద్దు తాత్కాలికమేనని తెలుస్తోంది. ఇది శాశ్వత వీసా తిరస్కరణ కిందకు రాదని ఇమిగ్రేషన్ అటార్నీ ఎమిలీ నాయ్‌మెన్ వెల్లడించారు. 'ఈ తాత్కాలిక వీసా రద్దు వీసాదారుల చట్టబద్ధ నివాస హక్కును ప్రభావితం చేయదు. కానీ, తదుపరి వీసా అపాయింట్‌మెంట్ సమయంలో దీన్ని పరిగణనలోకి తీసుకుని వారి దరఖాస్తులను మరింత క్షుణ్ణంగా పరిశీలించే అవకాశం ఉంది' అని ఎమిలీ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. ఏమిటీ ప్రుడెన్షియల్ రద్దు.. వీసాదారుల చట్టబద్ధ నివాస అర్హతలో ఏదైనా సమస్య ఉందని ప్రభుత్వం అను మానించిన సమయంలో విదేశాంగ శాఖ వివేకవంతంగా వీసా రద్దుపై నిర్ణయం తీసుకుంటుంది. దీన్నే ప్రుడెన్షియల్ వీసా రివోకేషన్‌గా పిలుస్తారు. అయితే, ఇలా తాత్కాలికంగా రద్దు చేసిన ప్పటికీ.. వీసాదారులు తమ గడువు పూర్తయ్యే వరకు అమెరికాలో నివాసం కొనసాగించొచ్చు. అయితే, ఒకసారి అగ్రరాజ్యం నుంచి బయటకు వెళ్తే.. వీసా గడువు ఉన్నప్పటికీ మళ్లీ అమెరికాలోకి ప్రవేశించే అవకాశం ఉండదు.

తాత్కాలిక రద్దు సమయంలో వీసాల స్టాంప్ చెల్లుబాటు కాదు. మొదలైన వెట్టింగ్.. ఇదిలా ఉండగా.. హెచ్-1బి, హెచ్-4 వీసా దరఖాస్తు దారుల ఆన్‌లైన్ ఉనికిని సమీక్షించే వెట్టింగ్ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభమైంది. హెచ్-1బి, హెచ్-4, ఎఫ్, ఎం, జె వీసాలకు దరఖాస్తు చేసిన వారంతా వెట్టింగ్‌కు వీలుగా తమ సోషల్ మీడియా సెట్టింగ్‌లను ప్రైవేటు నుంచి పబ్లిక్‌కు మార్చుకోవాల్సి ఉంటుంది. ఈ నిబంధనల వల్ల ఇప్పటికే భారతీయులు సహా అనేకమంది హెచ్- 1బి వీసాల ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయి.

# 'ఓటు చోరీ' పై రగడ

## రాహుల్, ఖర్గే వెంటనే క్షమాపణ చెప్పాలన్న బిజెపి సభ్యులు - పార్లమెంట్ ఉభయ సభలు పలుమార్లు వాయిదా - వాయుకాలుష్యంపై చర్చకు విపక్షాల పట్టు - లోక్‌సభలో రెండు కీలక బిల్లులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన ఓట్ చోరీ ర్యాలీలో పార్టీ కార్యకర్తలు ప్రధాని మోడీనుద్దేశించిన చేసిన వ్యాఖ్యలు సోమవారం పార్లమెంట్‌ను కుదిపేశాయి. తక్షణమే రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే క్షమాపణలు చెప్పాలని బిజెపి సభ్యులు ఉభయ సభల్లో డిమాండ్ చేశారు. సభ్యుల ఆందోళనలు, నిరసనలతో సభా కార్యకలాపాలకు అంతరాయం కల్గించడంతో పలుమార్లు వాయిదా పడ్డాయి. పార్లమెంట్ వెలుపల కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ... ప్రధాని మోడీపై అలాంటి వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరం, విషాదకరమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి వాటికి తావు లేదన్నారు. కార్యకర్తల తప్పుడు చేష్టను కాంగ్రెస్ నేతలు నామమాత్రంగా ఖండించి వదిలేస్తే సరిపోదన్నారు. దీనిపై పార్లమెంటు వేదికగా లోక్‌సభ విపక్ష నేత రాహుల్, కాంగ్రెస్ చీఫ్ ఖర్గే క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు. కాంగ్రెస్ నేతల్లో మానవత్వం మిగిలి ఉంటే, దేశ ప్రజలపై గౌరవం ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా పార్లమెంటు ఉభయసభల్లో క్షమాపణ చెబుతూ ప్రకటన చేయాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సూచించారు. విపక్ష నేతలను రాజకీయ ప్రత్యర్థులుగా చూస్తానే తప్ప, శత్రువులుగా చూడనని ప్రధాని మోడీ నిత్యం చెబుతుంటారని ఆయన గుర్తుచేశారు. "పార్లమెంటులో అన్ని అంశాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నాం. విపక్షాలే చర్చ నుంచి తప్పించుకుంటున్నాయి. ప్రధానిపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే దేశానికి ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ తన తప్పును గుర్తిం చాలి. లోక్ సభ, రాజ్యసభలకు క్షమాపణ చెప్పాలి" అని కిరణ్ రిజిజు తెలిపారు.

**లోక్‌సభలో కీలక బిల్లులు**

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజన పథకంగా మార్పు చేసిన కేంద్ర ప్రభుత్వం, తాజాగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుకు మోడీ ప్రభుత్వం యోచిస్తోంది. అందుకు సంబంధించిన బిల్లు ప్రతులను సోమవారం లోక్ సభ సభ్యులకు అందించింది. ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఈ బిల్లు ఉద్దేశం తెలుపుతూ పార్లమెంట్‌లో ఓ ప్రకటన చేశారు. అందులో గత 20 ఏళ్లుగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం వల్ల కోట్లాది మంది పల్లె ప్రజలు ఉపాధి పొందారని తెలిపారు. అయితే సామాజిక భద్రత పథకాల ప్రయోజనాలను మరింత విస్తరించేందుకు, ప్రభుత్వ పథకాలను మంత సంతృప్త స్థాయిలో అమలు చేయాల్సి న అవసరం ఉందన్నారు. అందుకే ఈ పథకాలను మరింత బలోపేతం చేయాల్సి న అవసరం ఉందని ఆయన తెలిపారు. వికసిత్‌భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా, భారతదేశం లోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసే దిశగా ఈ కొత్త పథకాన్ని రూపొందించినట్లు బిల్లులో పేర్కొన్నారని సమాచారం. కొత్త బిల్లులో, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి సంవత్సరంలో కనీసం 125 రోజుల పాటు వేతనంతో కూడిన ఉపాధి కల్పించనున్నారు. దీని ద్వారా సుసంపన్న, సుస్థిర గ్రామీణా భివృద్ధిని సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. అలాగే వికసిత్ భారత్ శిక్ష అధిష్టాన్ బిల్లును కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. విద్యకు సంబంధించి అన్ని వ్యవస్థలను ఒకే గొడుగు కిందకు తేవడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

**మోడీ సర్కారుపై ప్రియాంక గాంధీ విమర్శలు**

ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయబోతున్నారన్న వార్తలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, వాయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ మండిపడ్డారు. పార్లమెంట్ వెలుపల ఆమె మీడియాతో మాట్లాడుతూ, "ఏదైనా పథకం పేరు మార్చినప్పుడల్లా, కార్యాలయాల్లో, స్టేషనరీలో చాలా మార్పులు చేయాల్సి వస్తుంది. దీని కోసం చాలా డబ్బు ఖర్చు అవుతుంది. ఇంత చేసినప్పటికీ దీని వల్ల కలిగే ప్రయోజనం ఏమిటి? ఎందుకు ఇలా చేస్తున్నారు? ముఖ్యంగా మహాత్మా గాంధీ పేరును ఎందుకు తొలగిస్తున్నారు? మహాత్మా గాంధీ మన దేశంలోనే కాకుండా, ప్రపంచమంతా ఆయనను గొప్ప నాయకుడిగా పరిగణిస్తుంది. అయినప్పటికీ ఆయన పేరును తొలగించడం వెనుక ఉద్దేశం ఏమిటో నాకు నిజంగా అర్థం కావడం లేదు?

# మెస్సీతో సిఎం భార్య ఫోటోపై ఫ్యాన్స్ ఫైర్!




**ముంబయి, డిసెంబరు 15:** ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ భారత పర్యటనలో ఊహించని వివాదం చోటుచేసుకుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ భార్య అమృత ఫడ్నవిస్, మెస్సీతో సెల్ఫీ దిగిన తీరుపై అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ప్రవర్తన అగౌరవంగా ఉందంటూ సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మూడు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన మెస్సీ ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నాడు. మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ప్రాజెక్ట్ మహాదేవ" అనే ఫుట్‌బాల్ అభివృద్ధి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించాడు. ఈ కార్యక్రమానికి క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, భారత ఫుట్‌బాల్ కెప్టెన్ సునీల్ ఛెత్రీతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం సందర్భంగా అమృత ఫడ్నవిస్ ప్రవర్తన వివాదాస్పదమైంది. ఆమె పదేపదే మెస్సీతో సెల్ఫీల కోసం ప్రయత్నించడం, చూయింగ్ గమ్ నములుతూ ఫొటోలకు పోజులివ్వడం వంటివి ఒక వీడియోలో రికార్డ్ అయ్యాయి. మెస్సీ పక్కన నిలబడటం కోసం ఫుట్‌బాలర్ రోడ్రిగో డి పాల్‌ను పక్కకు జరగమని ఆమె కోరినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వీడియో వైరల్ కావడంతో మెస్సీ అభిమానులు మండిపడుతున్నారు. అసలు ఆమెకు మైదానంలో ఏం పని అని, ఒక లెజెండరీ ఆటగాడి పట్ల ఇంత అగౌరవంగా ప్రవర్తిస్తారా అని ప్రశ్నిస్తున్నారు. అనంతరం అమృత ఫడ్నవిస్, మెస్సీతో దిగిన ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకోగా ఆపోస్టుపైనా వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# దేశ రాజధానిని కమ్మేసిన దట్టమైన పొగమంచు!

## 300 విమానాలు ఆలస్యం

## ఆలస్యంగానే ప్రధాని మోడీ జోర్డాన్ పయనం



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** దేశ రాజధాని ఢిల్లీని ఈరోజు ఉదయం దట్టమైన పొగమంచు కమ్మేసింది. వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరడంతో నగరం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. గాలి నాణ్యత సూచీ ప్రమాదకర స్థాయికి పడిపోవడంతో దృశ్యమానత తగ్గింది. ఫలితంగా విమాన, రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అలాగే ప్రధానిమోడీ జోర్డాన్ పర్యటన విమానం కూడా మంచుకారణంగా ఆలశ్యంగా బయలుదేరింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం, ఇవాళ ఉదయం 6 గంటలకు ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ 456గా నమోదైంది. ఇది ఈ సీజన్‌లోనే రెండో అత్యంత గరిష్ఠ స్థాయి. ఆదివారం ఏక్యూఐ 461గా నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అక్షర్‌ధామ్ వద్ద ఏక్యూఐ 493గా, బారాఖంబా రోడ్డులో 474గా నమోదైంది. కాలుష్యం కారణంగా ఏర్పడిన పొగమంచుతో ఢిల్లీ విమానాశ్రయంలో సుమారు 100 విమాన సర్వీసులు రద్దు కాగా, 300కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# కొలంబియాలో అదుపుతప్పి లోయలో పడిన బస్సు

## 17 మంది విద్యార్థులు దుర్మరణం.. మరో 20 మందికి తీవ్రగాయాలు



**బొగోటా, డిసెంబరు 15:** స్కూల్ బస్సు అదుపుతప్పి లోయలో పడింది. ఈ ఘటనలో 17 మంది విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. కొలంబియా నైరుతి ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. విద్యార్థులు కొలంబియా తీరంలోని కరేబియన్ బీచ్‌లో తమ గ్రాడ్యుయేషన్‌ను సెలబ్రేట్ చేసుకుని తిరిగి వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. యాంటియోక్వియా గవర్నర్ ఆండ్రెస్ జులియన్ రెండాన్ ఈ ప్రమాదంపై స్పందించారు. బస్సు కరేబియన్ బీచ్ నుంచి మెడిల్లిన్‌కు వస్తుండగా ప్రమాదానికి గురైందని చెప్పారు. ఒక్కసారిగా బస్సు 40 అడుగుల లోతైన లోయలోకి జారిపోవడంతో భారీ ప్రాణనష్టం జరిగిందని రెండాన్ అన్నారు. మృతుల్లో డ్రైవర్ కూడా ఉన్నారని చెప్పారు. క్షతగాత్రులను మెడిల్లిన్ లీగల్ మెడిసిన్ ఇన్‌స్టిట్యూట్‌కు తరలించినట్లు తెలిపారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందన్నారు.

# 'నేను చచ్చిపోతున్నా.. నా కుటుంబానికి చెప్పు'

## సిడ్నీ 'హీరో' అహ్మద్



**కాన్‌బెర్రా, డిసెంబరు 15:** ఆస్ట్రేలియాలోని సిడ్నీలో యూదులపై ఉగ్రదాడి యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపాటుకు గురిచేసింది. ఈ భయానక ఘటనలో ఉగ్రవాదులకు ఎదురొడ్డి ఎంతోమంది ప్రాణాలు కాపాడారు 'రియల్ హీరో' అహ్మద్ అల్ అహ్మద్. దాడి సమయంలో ఆయన అన్న మాటలు అందరి హృదయాల్ని కదిలిస్తున్నాయి. ఈ పోరాటంలో తాను చనిపోతానేమోనని, తన కుటుంబానికి చెప్పాలని అహ్మద్ పక్కనున్న వారితో అన్నారు. సిరియా నుంచి వచ్చి.. అహ్మద్ అల్ అహ్మద్ స్వదేశం సిరియా. నిత్యం అంతర్యుద్ధంతో నలిగిపోయే ఆ దేశాన్ని వీడి భవిష్యత్తుపై కలలు కంటూ దశాబ్దం క్రితం ఆస్ట్రేలియాకు వలస వచ్చారు. కుటుంబంతో కలిసి దక్షిణ సిడ్నీలోని సదర్లాండ్ షైర్‌లో కొత్త జీవితాన్ని ప్రారంభించారు. ఈయనకు ఇద్దరు చిన్నపిల్లలు. స్థానికంగా ఓ పండ్ల దుకాణం పెట్టి కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఉగ్రదాడి జరిగిన ఆదివారం ఉదయం అహ్మద్ బోండి బీచ్‌లో తన బంధువు జోజీ అల్కాంజ్‌తో కలిసి కాఫీ షాప్‌లో ఉన్నారు. ఒక్కసారిగా కాల్పుల శబ్దాలు వినిపించగానే వీరిద్దరూ భయపడిపోయారు. కాసేపటికి అహ్మద్ తేరుకున్నారు. ఉగ్రవాదులను చూడగానే వారిని ఎలాగైనా అడ్డుకోవాలనుకున్నారు. ఈ క్రమంలోనే తన ప్రాణాలు పోతాయని తెలిసినా ఆయన వెనకడుగు వేయలేదు. 'నేను చనిపోబోతున్నా.. నా కుటుంబాన్ని చూసుకో. ఒకవేళ నాకేదైనా జరిగితే ఇతరుల ప్రాణాలను కాపాడే క్రమంలో నేను నేలకొరిగానని నా కుటుంబానికి చెప్పు' అని అహ్మద్ తన బంధువుతో చెప్పారు. ఈ విషయాన్ని అల్కాంజ్ మీడియాకు వివరంచారు. ఈ ఘటన సమయంలో కాల్పులు జరుపుతున్న దుండగుల్లో ఒకడిని అహ్మద్ అడ్డుకున్నాడు. వెనక నుంచి వచ్చి తుపాకీ లాక్కున్నాడు. దీంతో దుండగుడు అక్కడి నుంచి పారిపోయాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఉగ్రవాదిని అడ్డుకునే సమయంలో అహ్మద్ గాయపడగా.. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ట్రంప్ ప్రశంసలు.. అహ్మద్ సాహసాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసించారు. ఆయన ఎంతో ధైర్యంగా ఉగ్రవాదులకు ఎదురు నిలిచారని, ఆయన చేసిన పనికి గర్వపడుతున్నానని అన్నారు. అహ్మద్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చేపల వేటకని వచ్చి ఉగ్రదాడి.. సిడ్నీలోని బోండీ బీచ్‌లో ఉత్సవం సమయంలో ఉగ్రవాదులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనలో 16 మంది మరణించారు. కాల్పులు జరిపిన వారు తండ్రీకొడుకులని, వీరిని సాజిద్ అక్రమ్ (50), నవీద్ అక్రమ్ (24)గా పోలీసులు గుర్తించారు. వీరి కుటుంబం పాకిస్థాన్ నుంచి వచ్చి కొన్నేళ్లుగా ఆస్ట్రేలియాలో నివాసం ఉంటోంది. సాజిద్ స్థానికంగా పండ్ల దుకాణం నడుపుతుండగా.. నవీద్ రెండు నెలల కిందటే ఉద్యోగం కోల్పోయినట్లు తెలిపారు. చేపల వేటకు వెళ్తున్నామని వీరిద్దరూ చెప్పారు.

# చైనా, టర్కీల అండతో రెచ్చిపోతున్న పాకిస్థాన్

## ఆపరేషన్ సిందూర్ మళ్లీ తప్పేలాలేదు..

## విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ దుశ్యంత్‌సింగ్

**అహ్మదాబాద్, డిసెంబరు 15:** చైనా, టర్కీల అండదండలతో కశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్ పదేపదే రెచ్చగొడుతున్న నేపథ్యంలో, భారత్‌కు ఆపరేషన్ సిందూర్ 2.0 తప్పదనిపిస్తోందని విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ దుశ్యంత్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత సాయుధ దళాలు దీనికి సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం సెంటర్ ఫర్ ల్యాండ్ వార్‌ఫేర్ స్టడీస్ డైరెక్టర్ జనరల్‌గా ఉన్న ఆయన, గుజరాత్‌లోని సౌత్‌వెస్టర్న్ ఎయిర్ కమాండ్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాకిస్థాన్ నిరంతరం ఉల్లంఘిస్తోందని దుశ్యంత్ సింగ్ మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్ ఒక ముగింపు కాదు, యుద్ధ నిర్వహణలో ఒక కొత్త అధ్యాయానికి నాంది. భవిష్యత్తులోనూ శత్రువులతో వివాదాలు తప్పవు. అందుకే, ఆపరేషన్ సిందూర్ 2.0 కోసం మనం ఎంత త్వరగా సిద్ధమైతే అంత మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆనాటి ఆపరేషన్ పాకిస్థాన్ బలహీనతలను బయటపెట్టిందని, 1971 యుద్ధం తర్వాత మన త్రివిధ దళాలు పూర్తి సమన్వయంతో పనిచేయడం అదే తొలిసారని గుర్తుచేశారు. అంతర్జాతీయంగా దేశ వ్యతిరేక ప్రచారాన్ని తిప్పికొట్టడంలో భారత్ వెనుకబడి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రభుత్వ నెట్‌వర్క్‌లపై సైబర్ దాడులు ఏడు రెట్లు పెరిగాయన్నారు.

# రెండేళ్లక్రితం తప్పిపోయిన బెల్జియం యువతి కేసు కీలక క్లూ లభ్యం

**టాస్మేనియా, డిసెంబరు 15:** ఆస్ట్రేలియాలోని టాస్మేనియాలో రెండేళ్ల క్రితం తప్పిపోయిన బెల్జియం యువతి కేసులో కూ దొరికింది. ఆమె మొబైల్ ఫోన్ దొరకడంతో నిలిచిపోయిన గాలింపు చర్యలను పోలీసులు తిరిగి ప్రారంభించారు. సెలిన్ క్రీమర్ అనే బెల్జియం మహిళ జూన్ 2023లో ఫిలాసఫర్ ఫాల్స్ సమీపంలోని అటవీ ప్రాంతంలో అదృశ్యమైంది. అప్పట్లో పోలీసులు ఆమె కారును గుర్తించినా, ఎంత గాలించినా ఆచూకీ మాత్రం లభించలేదు. దీంతో ఆమె స్నేహితులు, కుటుంబ సభ్యులు తాజాగా స్వయంగా గాలింపు చేపట్టారు. బెల్జియం నుంచి వచ్చిన ఆమె స్నేహితులు శనివారం గాలిస్తుండగా, గతంలో అధికారులు వెతికిన ప్రదేశంలోనే సెలిన్ మొబైల్ ఫోన్‌ను కనుగొన్నారు. ఈ విషయాన్ని నిర్ధారించిన పోలీసులు, ఫోన్‌ను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపినట్లు తెలిపారు. చీకటి పడుతుండటంతో సెలిన్ తన కారు వద్దకు త్వరగా వెళ్లేందుకు ఫోన్‌లోని యాప్ సహాయంతో షార్ట్ కట్ మార్గంలో వెళ్లి ఉండొచ్చని భావిస్తున్నాం. ఆ క్రమంలో ఆమె ఫోన్ జారవిడుచుకుని, దట్టమైన అడవిలో దారి తప్పిపోయి ఉండొచ్చంటున్నారు.

# సంక్షిప్తంగా..

## శబరిమలకు పోటెత్తుతున్న భక్తులు



**పతనంతిట్ట, డిసెంబరు 15:** కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలకు భక్తులు పోటెత్తుతున్నారు. ఈ ఏడాది మండల మకరవిళక్కు వేడుకలు గత నెల 17వ తేదీ నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. దీంతో అయ్యప్ప దర్శనానికి కేరళ, తమిళనాడు సహా దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ 25 లక్షల మందికిపైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతేడాది ఈ సమయానికి సుమారు 21 లక్షల మంది భక్తులు అయ్యప్ప ఆలయాన్ని సందర్శించారు. ప్రస్తుత సీజన్‌లో ఆ సంఖ్య 25 లక్షలు దాటినట్లు శబరిమల చీఫ్ పోలీస్ కోఆర్డినేటర్ ఎడీజీపీ ఎస్ శ్రీజిత్ తెలిపారు. డిసెంబర్ చివరినాటికి రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా దర్శనాలు సజావుగా సాగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

## విజయ్ ఈరోడ్ ప్రచారానికి 84 షరతులు

**ఈరోడ్, డిసెంబరు 15:** కరూర్ తొక్కిసలాట తర్వాత ప్రముఖ నటుడు, టీవీకే చీఫ్ విజయ్ మరో ర్యాలీకి సిద్ధమయ్యారు. ఇటీవలే పుదుచ్చేరిలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించిన విజయ్ ఈసారి తమిళనాడు లోని ఈరోడ్‌లో ప్రచార ర్యాలీకి సిద్ధమయ్యారు. ఈ ర్యాలీకి ఈరోడ్ పోలీసులు తాజాగా పర్మిషన్ ఇచ్చారు. ఈనెల 18న ఈరోడ్‌లోని విజయపురిలో విజయ్ తన తదుపరి ఎన్నికల ప్రచార ర్యాలీని నిర్వహిస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ ర్యాలీ జరగనుంది. దాదాపు 16 ఎకరాల ప్రైవేట్ ఆలయానికి సంబంధించిన ల్యాండ్‌లో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ ర్యాలీకి పోలీసులు షరతులతో కూడిన అనుమతులు మంజూరు చేశారు. కరూర్ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో శాంతిభద్రతలకు సంబంధించి 84 కండిషన్స్ పెట్టారు. నిర్వాహకులు రూ.50 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలని కోరారు.

## ఐసిఐసిఐ బ్యాంకు రికవరీ ఏజెంట్ సజీవదహనం



**ముంబయి, డిసెంబరు 15:** మహారాష్ట్రలోని లాతూర్ జిల్లాలో అత్యంత దారుణమైన ఘటన వెలుగుచూసింది. ఓ యువకుడిని గోనె సంచిలో కట్టి, కారులో బంధించి నిప్పంటించి సజీవదహనం చేశారు. ఈ ఘటన నిన్న జరుగగా, పోలీసులు దీనిని హత్యగా నిర్ధారించి దర్యాప్తు ప్రారంభించారు. ఆసా తాండకు చెందిన గణేశ్ చవాన్ అనే యువకుడు ఐసీఐసీఐ బ్యాంకులో రికవరీ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. గుర్తుతెలియని వ్యక్తులు అతడిని ఓ సంచిలో బంధించి, అతని కారులోనే ఉంచి నిప్పంటించారు. గణేశ్ ఫోన్ స్విచాఫ్ వస్తుండటంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, స్నేహితులు అతని కోసం గాలించారు.

## నటిపై లైంగిక దాడి కేసులో ఆరుగురికి 20యేళ్ల జైలు శిక్ష

**తిరువనంతపురం, డిసెంబరు 15:** మలయాళ చిత్ర పరిశ్రమను కుదిపేసిన ప్రముఖ నటిపై లైంగిక దాడి కేసులో ఎర్నాకుళం సెషన్స్ కోర్టు ఆరుగురిని దోషులుగా నిర్ధారించి, వారికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ తీర్పుపై బాధిత నటి సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ, 8 ఏళ్ల 9 నెలల 23 రోజుల బాధాకరమైన ప్రయాణంలో ఇప్పుడు ఉపశమనం కలిగిందని పేర్కొన్నారు. ఆమె పోస్టును ప్రముఖ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ షేర్ చేస్తూ, నమస్కారం ఎమోజీతో తన మద్దతు తెలిపారు. ఈ తీర్పుపై నటి మంజు వారియర్ కూడా స్పందిస్తూ, బాధితురాలికి పూర్తి న్యాయం జరగలేదని అభిప్రాయపడ్డారు. "నేరం చేసిన వారికి శిక్ష పడింది. కానీ, ఈ దారుణానికి ప్లాన్ చేసిన అసలు వ్యక్తి స్వేచ్ఛగా తిరుగుతున్నాడు. అది భయంకరమైన విషయం.


## తమిళనాడులో బిజెపి ఆటలు సాగనీయం: సిఎం స్టాలిన్

**చెన్నై,డిసెంబరు 15:** ఇది తమిళనాడు ఇక్కడ బీజేపీ ఎప్పటికీ గెలవలేదు. ఇక్కడ ఆ పార్టీ ఆటలు సాగవు. అహంకారం కలిగిన ఏ పార్టీకి ఇక్కడ అవకాశం లేదు. అలాంటి ఏ రాజకీయ శక్తినైనా మేం ప్రతిఘటిస్తామని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత తమ లక్ష్యం తమిళనాడు అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో స్టాలిన్ పైవిధంగా మాట్లాడారు. తిరువణ్ణామలై జిల్లాలో జరిగిన పార్టీ యూత్ వింగ్ నార్త్ జోన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అమిత్ షా లేదా సంఘ పరివార్ తమిళనాడులో విజయం సాధించలేరని అన్నారు. బీజేపీ తమిళ ప్రజల ఆలోచనను ఎప్పటికీ అర్థం చేసుకోలేదని ఆయన అన్నారు. ప్రేమతో మా వద్దకు వస్తే ఆలింగనం చేసుకుంటామని, అహంకారంతో వస్తే మాత్రం తలవంచే పరిస్థితి లేదని అన్నారు.

# శాశ్వత భద్రత హామీ ఇస్తే నాటో సభ్యత్వం డిమాండ్ వదులుకుంటాం!

## మా భూభాగాలను వదులుకునే ప్రసక్తే లేదు

## శాంతిచర్చల్లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**కీవ్, డిసెంబరు 15:** రష్యాతో యుద్ధాన్ని ముగించే దిశగా ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ కొత్త ప్రతిపాదన చేశారు. పశ్చిమ దేశాలు తమకు స్పష్టమైన భద్రతా హామీలు ఇస్తే, నాటో కూటమిలో చేరాలన్న తమ ప్రయత్నాలను విరమించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన ప్రకటించారు. అయితే, రష్యాకు భూభాగాన్ని అప్పగించాలన్న అమెరికా ఒత్తిడిని మాత్రం తీవ్రంగా వ్యతిరేకించారు. ఆదివారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేక రాయబారులు స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్‌లతో జరిపిన చర్చల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా, కొన్ని ఐరోపా దేశాలు నాటో సభ్యత్వానికి అంగీకరించనందున, కనీసం ఆ కూటమి సభ్యులకు లభించే తరహాలో తమకు భద్రతా హామీలు ఆశిస్తున్నామని జెలెన్‌స్కీ తెలిపారు. భవిష్యత్తులో రష్యా మళ్లీ దాడి చేయకుండా ఈ హామీలు నిరోధిస్తాయని, ఇది తమ వైపు నుంచి ఒక రాజీ సూత్రమని ఆయన పేర్కొన్నారు. ఈ హామీలకు అమెరికా కాంగ్రెస్ చట్టబద్ధమైన మద్దతు ఉండాలని ఆయన తెలిపారు. తూర్పు దొనెట్స్క్ ప్రాంతం నుంచి ఉక్రెయిన్ వైదొలగినట్లు చెప్పారు.

# అణునిఘా పరికరం ఏర్పాటు కాంగ్రెస్ పాపమే!

## బిజెపి సీనియర్‌నేత నిషికాంత్ దూబే

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** మాజీ ప్రధాన మంత్రులు జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీలు భారత్‌లోని ఒక పర్వతంపై నిఘా పరికరం అమర్చేందుకు అమెరికా కు అనుమతిచ్చారని బీజేపీ సీనియర్ నేత, ఎంపీ నిషికాంత్ దూబే సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు సోమవారం ఎక్స్ వేదికగా ఆయన ఒక పోస్టుపెట్టారు. చైనా కార్యకలాపాలపై నిఘా కోసం మన దేశంలో అమెరికాకు చెందిన సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ నేతృత్వంలో కోవర్ట్ ఆపరేషన్ దశలవారీగా జరిగిందని, నెహ్రూ హయాంలో తొలిసారి అణు ఆధారిత నిఘా పరికరాన్ని నందాదేవీ పర్వత శిఖరాన ఉత్తరాఖండ్‌లో అమర్చేందుకు అనుమతించారని దూబే తన పోస్టులో పేర్కొన్నారు. తర్వాత ఇందిరాగాంధీ హయాం లోనూ అందుకు అనుమతి లభించిందని ఆరోపించారు. ఆ తర్వాత అగ్రరాజ్యం నందాదేవి నుంచి తన కార్యకలాపాలను ఉపసంహరించుకుందని దూబే తెలిపారు. పర్యావరణపరంగా సున్నితమైన హిమాలయన్ ప్రాంతంలో ఆ ప్రమాదకర పరికరాన్ని వదిలేసి వెళ్లిపోయిందని పేర్కొన్నారు.



పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా

# కల్యాణం శివశ్రీనివాస్

**- హోంమంత్రి అనిత సమక్షంలో బాధ్యతలు స్వీకరణ**

విజయవాడ, డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా కల్యాణం శివ శ్రీనివాస్ (కె. కె) నియమితులయ్యారు. మంగళగిరి ప్రైమ్ హిల్ క్రెస్ట్‌లోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ హౌసింగ్ హెడ్ క్వార్టర్స్‌లో సోమవారం పదవీ బాధ్యతల చేపట్టారు. కార్యాలయంలో శాస్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం సీటులో ఆశీనులయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హోం మంత్రి వంగలపూడి అనిత, జనసేన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, చిల్లపల్లి శ్రీనివాసరావు, చక్రవర్తి, పలువురు కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరించిన శివ శ్రీనివాస్‌కు హోం మంత్రి అనిత, కార్పొరేషన్ ఎండి రవిప్రకాష్, జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) సీతారామరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ ఏపీ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ తరపున అనేక మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.509 కోట్లతో అనేక భవనాల నిర్మాణం చేశామన్నారు. అలాగే అనేక మోడల్ పోలీస్ స్టేషన్‌ల నిర్మాణం చేపట్టామని వివరించారు. నేడు పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చేతిలో వెయ్యి కోట్ల ప్రాజెక్టులు ఉన్నాయని తెలిపారు. ఎపి రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ కళ్యాణం శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కారు ఢీకొని వైద్య విద్యార్థిని మృతి



**హైదరాబాద్ (హాయత్‌నగర్), డిసెంబరు 15, ప్రభాతవార్త:** కారు ఢీకొని వైద్యవిద్యార్థిని మృతి చెందగా ఆమె తండ్రి గాయపడిన సంఘటన హాయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం హాయత్ నగర్‌లోని వినాయక నగర్‌కాలనీకి చెందిన కంసాని పాండు కుమార్తె ఐశ్వర్య(19) మహబూబ్ నగర్‌లో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. 15న ఉదయం 7 గంటలకు ఐశ్వర్య తన తండ్రితోపాటు హాయత్‌నగర్‌లో ఆర్టీసీ కాలనీ వద్ద రోడ్డు దాటుతుండగా ఎల్‌బీనగర్ వైపు నుండి అతివేగంగా వచ్చిన క్రెట్ట కారు వారిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐశ్వర్య తీవ్రంగా గాయ పడి ఘటనాస్థలంలోనే మృతి చెందగా.. ఆమె తండ్రికి కాలు విరిగింది. పాండు హాయత్‌నగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పాండు సోద రుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రెవెన్యూలో సమస్యలు కోకొల్లలు!

## డాట్ ల్యాండ్ సమస్యలు ఎన్నెన్నో...

- చుక్కల భూముల సమస్యలపై దళారుల కన్ను
- అమాయక రైతులను మోసం చేస్తున్న వైనం
- గ్రీవెన్స్ సెల్స్‌లోనూ ఫిర్యాదుల వెల్లువ
- కలెక్టర్ల సదస్సులోనైనా పరిష్కారం జరిగేనా?

సచివాలయం, డిసెంబరు 15 ప్రభాతవార్త: రెవెన్యూ లోపాలు సవరించడంలో అధికారులతో పాటు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి విఫలమయ్యారని ఆరోపణలు రైతుల నుండి వినవస్తున్నాయి. 22ఏ లో ఉన్న భూములకు మినహాయింపు ఇవ్వాలంటూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలినాళ్ళలోనే ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ ఇంతవరకు అది ఆచరణ సాధ్యం కాలేదు. ఆ సమస్యపై రెవెన్యూ మంత్రి పలుమార్లు అధికారులతో సమీక్షలు నిర్వహించినప్పటికీ రైతులకు మాత్రం న్యాయం జరగలేదు. అమరావతి మండల పరిధిలోని వైకుంఠపురం రెండో విడత ఫూలింగ్‌కి తీసుకుంటున్నప్పటికీ అక్కడ అది ప్రధాన సమస్యగా ఉండడం గమనార్హం.ఆ గ్రామంలోల దాదాపు 20శాతం భూములు 22ఏ లోనే ఉండడంతో సిఆర్డీఏ అధికారులకు తల పట్టుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది రైతులు ఆర్థిక ఇబ్బందులు తీర్చుకునేందుకు సన్న చిన్నకారు రైతులు భూములు అమ్ముకోవాలంటే 22ఏ అడ్డంకిగా మారటం తెలిసిన విషయమే. ఈ విషయంపైనే గతంలో ఎన్నికల పర్యటనకు వచ్చినప్పుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పలు జిల్లాల నుండి ఈ సమస్యల ఎదురైంది దీన్ని అధికారం చేపట్టిన మరుక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో జరిగే ప్రతి క్యాబినెట్ సమావేశంలోనూ రెవెన్యూ సమక్షలో ముఖమంత్రి రెవెన్యూశాఖ మంత్రికి రెవెన్యూ అధికారులకు పలుమార్లు సూచించినప్పటికీ పరిష్కారానికి నోచుకోకపోవడంతో రైతులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. మరి ముఖ్యంగా దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అంతరంగంపై ఉండగా ఆ విషయాలపై కూడా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఇటీవల రెవెన్యూ సమస్యల్లో ప్రధానంగా ఫిర్యాదుల వచ్చాయి. ఈ నెలలో జరిగిన రెవెన్యూ సమీక్షలో ప్రతి జిల్లాకు ప్రత్యేకంగా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో డాట్ ల్యాండ్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే క్షేత్రస్థాయిలో రెవెన్యూ యంత్రాంగం ఈ సమస ్యపై దృష్టి సారించక పోవడం ఉన్నతాధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడం జరుగుతుందని రైతులు విమర్శిస్తున్నారు. చుక్కల భూములను సాకుగా చూపి రెవెన్యూ అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని పలుమార్లు ఫిర్యాదులు అందినా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై అధికారులను రైతులు తప్పుపడుతున్నారు. అసైన్డ్ భూములను క్రమబద్ధీకరించే క్రమంలో చుక్కల భూములకు పరిష్కారం చూపిస్తామంటూ కొందరు దళారులు రెవెన్యూ యంత్రాంగంతో పరిచయాలను సాకుగా చూపి అమాయక రైతులను మోసం చేస్తున్న సంఘటనలో భాగంగా పలు ఫిర్యాదులు అందాయి. రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు తీవ్రంగా రైతన్న ఎదుర్కొంటున్నప్పటికీ పరిష్కరించే క్రమంలో రెవెన్యూ మంత్రి కఠినంగా వ్యవహరించక పోవడంపై రాష్ట్ర వ్యాప ్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి ముఖ్యమంత్రి ఆదేశాలను నెరవేర్చాలని లేదంటే ధర్నాలు చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు పలువురు రైతులు వివరిస్తున్నారు.




## కదం తొక్కిన కలువాయి ప్రజలు

**- ప్రజల వద్దకే కలెక్టర్ శుక్ల వచ్చి అర్జీ స్వీకరణ**

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబరు 15 ప్రభాతవార్త: ఆత్మకూరు రెవెన్యూ డివిజన్లో ఉన్న కలువాయి మండలాన్ని గూడూరు రెవిన్యూ డివిజన్‌కు మారుస్తూ వెలువడిన గెజిట్ వలన కలువాయి మండల ప్రజల్లో ఆందోళన నెలకొంది. అందులో భాగంగా సోమవారం కలువాయి మండల ప్రజలు 100 కార్లతో, 5 ప్రవైట్ బస్సులలో 500 మంది నెల్లూరు చేరుకొని నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి కలెక్టరేట్ వరకు తిరుపతి జిల్లా వద్దు నెల్లూరు జిల్లా ముద్దు, సేవ్ కలవాయి, ఐ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలతో ర్యాలీ చేస్తూ మండల ప్రజలు హోరెత్తించారు. భారీ సంఖ్యలో మండల ప్రజలు పాల్గొన్నారు. కలువాయి మండల ప్రజలు నెల్లూరు జిల్లాలోనే కలువాయి మండలం ఉండాలని కోరుతూ తిరుపతి వద్దు, నెల్లూరు ఏ ముద్దు అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ కలువాయి మండల ప్రజలు భారీ ప్రదర్శన చేపట్టి అనంతరం 50 మంది జేఏసీ నాయకులకు కలెక్టరేట్ ప్రాంగణంలో స్వయాన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వారి వద్దకు వచ్చి అర్జీ స్వీకరించారు. కలవాయి మండల ప్రజల ఆకాంక్షను తప్పకుండా ప్రభుత్వానికి నివేదిస్తానని కలెక్టర్ హిమాన్షు శుక్ల జేఏసీ నాయకులకు హామీ ఇచ్చారు. జేఏసీ నాయకులతో పాటు ఏడిపిఎస్ ఎంఆర్‌పిఎస్ సంఘాలు, టీచర్స్ యూనియన్ నాయకులు కూడా నెల్లూరులోని ఉంచాలని కోరుతూ అర్జీని సమర్పించారు.

# అటల్ సంస్కరణలే నేటి అభివృద్ధి




- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్
- నెల్లూరులో వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబరు 15 ప్రభాతవార్త: దేశంలో అతి పెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించేందుకు భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజ్ పేయి తెచ్చిన సంస్కరణలే కారణమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. సోమవారం నెల్లూరులోని హరనాథపురం సెంటర్ వరకు సాగిన బస్సు యాత్రలో భాగంగా కూటమి నేతలు, మంత్రులతో కలిసి హరనాథపురం కూడలిలో ఏర్పాటు చేసిన అటల్ బిహారి వాజ్ పేయి విగ్రహాన్ని పీవీఎన్ మాధవ్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన అటల్ మోడీ పరిపాలన యాత్ర బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అటల్ బిహారి వాజ్ పేయి శత్ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన బస్సు యాత్రను చేపట్టాలని తెలిపారు. మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి ఒక సామాన్య కుటుంబంలో పుట్టి సుదీర్ఘ రాజకీయం నేతగా ఎదిగి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని వెల్లడించారు. భారత్ పాకిస్థాన్ ఏ వ్యవస్థ కారణంగా రెండుగా విడిపోయిందో అలాంటిది మళ్లీ జరగకూడదని ఆయన ఆశించారని చెప్పారు. 70 ఏళ్లకు పైగా సుదీర్ఘ రాజకీయ జీవితంలో 60 ఏళ్ల పాటు పార్లమెంటేరియన్‌గా కొనసాగిన మహోన్నత వ్యక్తి వాజ్‌పేయి అన్నారు. ఆయన తెచ్చిన సంస్కరణల్లో భాగంగా జాతీయ రహదారుల నిర్మాణం గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, పనికి ఆహార పథకం, సర్వశిక్ష అభియాన్, గ్యాస్ కనెక్షన్లు, టెలికం కనెక్షన్లు తదితర రంగాల దేశాభివృద్ధికి ఆయన ఆధ్యుడని కొనియాడారు. నెల్లూరులోని హరినాథపురం కూడలిని అటల్ బిహారి వాజ్‌పేయి కూడలిగా నామకరణం చేయాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందిస్తూ ఈ సెంటర్ రూరల్ నియోజకవర్గ ప్రాంతంలో ఉంది గనుక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో సంప్రదించి వాజ్‌పేయి లాంటి మహనీయుల పేరు ఈ జిల్లాలో నిలిచిపోయేలా ముఖ్యమంత్రి అనుమతితో ఈ సెంటర్‌కు ఆయన పేరును నామకరణం చేసేందుకు కంకణబద్ధులం అవుతామని హామీ ఇచ్చారు. తొలుత సభను ఉద్దేశించి మంత్రి రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్ల విధ్వంసకర పరిపాలన అనంతరం అభివృద్ధి, సుస్థిర పాలన వైపు నడిపించేందుకు మూడు పార్టీలు కృషి చేస్తున్నామని చెప్పారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన వాజ్‌పేయి మహోన్నత వ్యక్తిగా అసాధారణ స్థాయికి చేరుకున్నారని ఆయన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని మూడు సార్లు దేశానికి ప్రధానిగా పని చేసినా, అవినీతి మరక అంటని వ్యక్తిగా కొనసాగారని వెల్లడించారు. అనంతరం సభను ఉద్దేశించి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేందర్‌రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ మంత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, తదితరులు ప్రసంగించారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి సేవలనుగుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేతలు కర్నాటి ఆంజనేయరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వాకాటి నారాయణరెడ్డి, దుగ్గిశెట్టి సుజయ్ కుమార్, కందుకూరు సత్యనారాయణ, ఆర్డీ విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

# వామపక్షనేతలపై కేసులు కొట్టివేత

విజయవాడ, డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి: సిపిఎం, సిపిఐ నేతలపై నాటి వైసిపి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కోర్టు కొట్టివేసింది. 2021 ఫిబ్రవరి 14 వ తేదీన విజయవాడలో అధిక ధరలు, పెట్రోల్, డీజిల్ రేట్ల పెంపుదలకు వ్యతిరేకంగా .. సిపిఎం, సిపిఐ నేతలు, కార్యకర్తలు శాంతియుతంగా ఆందోళన నిర్వహించారు. నాటి వైసిపి ప్రభుత్వం.. సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి. మధు, సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్‌పై సెక్షన్లు 341, 188, 269, 143 ఆర్/డబ్ల్యు 149 ఐపిసి కింద కేసులు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ 2013 / 21గా నమోదయింది. అప్పటినుండి పలు దఫాలుగా విచారించిన కోర్టు కేసును కొట్టివేసింది. విజయవాడ మూడవ అడిషనల్ మెజిస్ట్రేట్ కేసుపై విచారణ చేపట్టి అక్రమ కేసుగా నిర్ధారించి కొట్టివేశారు. ఈ కేసులో ప్రముఖ న్యాయవాదులు ఎస్.రమేష్, ఎన్. సాయిశంకర్, జివి రాజు న్యాయసహాయం అందించారు.

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను

# బిఎల్ఓ విధుల నుంచి తప్పించాలి

**సిఎంకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య లేఖ**

విజయవాడ, డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి: గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను ఎన్నికల బూత్ స్థాయి అధికారి (బీఎల్‌వో) విధుల నుంచి తప్పించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. పని ఒత్తిడితో అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆయన సీఎం చంద్రబాబుకు ఒక లేఖ రాశారు. సచివాలయ ఉద్యోగులు అదనపు పనిభారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సచివాలయ ఉద్యోగులు ఇప్పటికే 16 రకాల సర్వేలతో పాటు ఇతర పనులతో తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ పని భారానికి అదనంగా ఎన్నికల విధులు కూడా తోడవడంతో వారు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలల్లోనే పని ఒత్తిడి కారణంగా నలుగురు సచివాలయ ఉద్యోగులు మరణించడం అత్యంత బాధాకరమని ఆయన తెలిపారు. ఇదే సమయంలో కర్నూలు జిల్లాలో 600 మందికి పైగా సచివాలయ ఉద్యోగులకు అధికారులు షోకాజు నోటీసులు జారీ చేయడాన్ని ఆయన తప్పు బట్టారు. ఇది దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సచివాలయ ఉద్యోగులపై పని భారం తగ్గించాలని, వారిని బీఎల్‌వో విధుల నుంచి మినహాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఈశ్వరయ్య విజ్ఞప్తి చేశారు.

# తీర ప్రాంత అభివృద్ధికి మణిహారం వందేభారత్ రైలు



**- నరసాపురం నుండి మరిన్ని రైళ్లకు కృషి**

**- కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ**

నరసాపురం, డిసెంబరు 15 ప్రభాతవార్త: రైలు ప్రయాణం వర్తక, వాణిజ్య వ్యాపారాలకు, తీర ప్రాంత మత్స్య పరిశ్రమ అభివృద్ధిలో కోస్తా జిల్లా మణిహారంగా నిలుస్తుందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. సోమవారం నరసాపురం చెన్నై వందే భారత్ రైలును కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అశేష జనవాహిని మధ్య లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయ్మా అస్మి, నరసాపురం, తాడేపల్లి గూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ లు బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్, భీమవరం శాసనసభ్యులు మరియు పి ఎస్ సి చైర్మన్ పులపర్తి రామాంజనేయు లు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, రాష్ట్ర మహిళా ఆర్థిక కార్పొరేషన్ చైర్పర్సన్ పీతల సుజాత, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ షరీఫ్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ వర్తక, వాణిజ్య వ్యాపారా లకు, మత్స్య పరిశ్రమ అభివృద్ధికి వందే మాతరం రైలు నరసాపురం వరకు పొడిగింపుతో ఈ ప్రాంతం విశేషంగా అభివృద్ధి చెందుతుందన్నారు. మత్స్య పరిశ్రమ పురోభివృద్ధి చెందాలంటే రైలు కనెక్టివిటీ చాలా ముఖ్యమన్నారు. నర్సా పురం నుండి హైదరాబాద్, బెంగళూరు వెళ్లే వందే భారత్ రైలు సర్వీసుల కోసం సంబంధిత కేంద్ర మంత్రితో, అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు శ్రీనివాస వర్మ తెలిపారు. సికింద్రాబాద్ నుండి విశాఖ పట్నం వెళ్లే వందే భారత్ రైలు తాడేపల్లి గూడెంలో కూడా ఆగేలా ఏర్పాటు చేస్తాన న్నారు. జిల్లా అభివృద్ధికి నరసాపురం లూప్ లైన్‌లో ఉన్న ప్రాంతాన్ని కూడా కలుపుతూ కొత్త రైల్వే సర్వీసుల కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## డిఫాల్ట్ బెయిలు రద్దు... పిటిషన్లపై సుప్రీంలో విచారణ వాయిదా

విజయవాడ, డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి మద్యం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేసులో నిందితులుగా ఉన్న బాలాజీ గోవిందప్ప, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి దాఖలు చేసిన పిటీషన్లపై సుప్రీంకోర్టు విచారణను వాయిదా వేసింది. ఈ ముగ్గురు నిందితుల పిటీషన్లపై విచారణను వచ్చే నెల జనవరి 21వ తేదీకి సుప్రీంకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

# చర్చకు సిద్ధం

**వైఎస్సార్సీ నాయకులకు మంత్రి కొండపల్లి సవాల్**



విజయనగరం, డిసెంబరు 15 ప్రభాత వార్త ప్రతినిధి; మెడికల్ కళాశాలలకు సంబంధించి పిపిపి విధానంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. అసలు పిపిపి విధానంపై వైసీపీకి గానీ ఆ పార్టీ నాయకులకు గానీ ఎలాంటి అవగాహనా లేదని విమర్శించారు. ఒకవేళ ఉంటే పిపిపి విధానంపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, వేదిక వాళ్ళు డిసైడ్ చేసినా సరే తనను డిసైడ్ చెయ్యమన్నా సరే... తాను రెడీ అని వైసీపీ నాయకులను సవాల్ చేశారు. విజయనగరంలో సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ పిపిపి విధానానికి సంబంధించి వైసీపీ నాయకులు అనుసరిస్తున్న ధోరణిని తప్పుబట్టారు. కోటి సంతకాల సేకరణ అనేది ఒక విడ్డూరమని ఆక్షేపిస్తూ నిజానికి వైసీపీ నాయకులు గ్రామాల్లోని అమాయక ప్రజలను తప్పుదోవ పట్టించి వాళ్ళ చేత బలవంతంగా సంతకాలు చేయిస్తున్నారని విమర్శించారు. పిపిపి విధానానికి సంబంధించి ప్రభుత్వాన్ని తప్పుబట్టేందుకు ఏమీ లేదని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో పదిహేడు మెడికల్ కళాశాలలు మంజూరైతే కేవలం నాలుగైదే ఎందుకు మొదలుపెట్టారని, మిగిలినవి ఎందుకు చెయ్యలేదు, చెయ్యలేకపోయారు అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వైసీపీని ప్రశ్నించారు. పిపిపి విధానంపై వైసీపీ చేస్తున్న కోటి సంతకాల సేకరణ, ర్యాలీలను ఓ ఈవెంట్ మేనేజ్‌మెంట్‌గా టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు, డిసిసిబి ఛైర్మన్ కిమిడి నాగార్జున అభివర్ణించారు. గత ఎన్నికల్లో తమ సంఖ్యా బలం పదకొండు సీట్లకు పడిపోయిన నేపథ్యంలో కేవలం ఉనికి కోసం తాపత్రయపడుతూ వైసీపీ ఇలాంటి చేష్టలన్నీ చేస్తోందని అపహాస్యం చేశారు.

# అసెంబ్లీకి రండి

**- వైఎస్సార్సీ ఎమ్మెల్యేలకు మంత్రి మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి పిలుపు**



కడప, డిసెంబరు 15 ప్రభాతవార్త బ్యూరో: వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై వైసిపి నాయకులు కోటి సంతకాల పేరుతో నానా యాగి చేస్తున్నారని మంత్రి మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి మండి పడ్డారు. వైసిపి సభ్య లుగా ఎక్కువగా ఉన్న శాసనమండలికి వెళ్తారు తప్ప 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నా అసెంబ్లీకి ఎందుకు హాజరవ్వడం లేదో చెప్పాలన్నారు. రాష్ట్రంలో కోటి సంతకాలు చేసిన పుస్తకాలను గవర్నర్‌కు అందజేస్తామనే బదులు, వచ్చే శీతాకాల సమావేశల్లో అసెంబ్లీకి వస్తే ప్రజా సమస్యలపై చర్చిద్దాం అన్నారు. ప్రజలు మనకు ఓట్లేసి మనల్ని గెలిపించినప్పుడు మాట్లాడే హక్కు మనకు ఉంటుందని, ఏదైనా అసెంబ్లీ సాక్షి గా తేల్చుకోవాలే తప్పా మీ కింద ఉన్న క్యాడర్‌ను ఉత్తేజపరిచేందుకో లేక మీ ఉనికిని కాపాడుకునేందుకో కాదన్నారు. బిర్యానీ పొట్లాలు, మందు బాటిల్ ఇచ్చి కలెక్టరేట్లను ముట్టడించడం భావ్యం కాదని, ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి మేల్కొని ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాడాలన్నారు. ఇప్పుడు ప్రజలు ఎంతో చిత్తశుద్ధితో ఉన్నారని, రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా వైసీపీకి పరాభవం తప్పదని జోష్యం చెప్పారు. ఇవన్నీ తెలిసే వైసిపి ఇలాంటి పనులు చేస్తున్నారని ఆరోపించారు.


Vi!

## మాతో చెప్పండి

మేము మీకు సాధ్యమైనంత మెరుగైన సేవలను అందించాలని ప్రయత్నిస్తుంటాము. కారణం ఏదైనా సరే, మేము అందించే సేవలతో మీరు సంతృప్తిగా లేకుంటే లేదా ఏదైనా సందేహాలు ఉంటే, దయచేసి మమ్మల్ని సంప్రదించండి. సాధ్యమైనంత త్వరగా మేము పరిష్కరిస్తాము.

**Vi కేర్**

మీరు సంవత్సరంలోని అన్ని రోజులు, అన్ని సమయాలలోనూ అనగా 24 గంటలూ మమ్మల్ని Vi కేర్ పై సంప్రదించవచ్చు. ఏదైనా ఫిర్యాదులు లేదా సర్వీసు అభ్యర్థనలు ఉంటే, దయచేసి మా కస్టమర్ కేర్ నంబర్ 198 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి. మా ఉత్పత్తులు మరియు సర్వీసుల వివరాల కోసం, దయచేసి డయల్ చేయండి *199# మరియు మీ అకౌంట్ వివరాల కోసం, సాధారణ సమాచారం నంబర్ 199 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి మీ Vi మొబైల్ ఫోన్‌తో. వ్యక్తిగత సహకారం కోసం మీరు మా కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్‌తో కూడా మాట్లాడవచ్చు. ఖాతాకు సంబంధించిన సమాచారం, ప్లాన్స్, బిల్లు చెల్లింపులు, మరింత సమాచారం కోసం గూగుల్ ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుంచి Vi యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి. Vi ఖాతా, అత్యుత్తమ ఆఫర్స్, ఇంకా మరిన్ని అప్‌డేట్స్ కోసం 9654297000 పైన వాట్సాప్ ద్వారా మమ్మల్ని సంప్రదించవచ్చు.

**VAS డియాక్టివేటింగ్ ప్రక్రియ**

మీరు సబ్‌స్క్రైబ్ చేసుకున్న వ్యాల్యూ యాడెడ్ సర్వీసులను IVR లేదా SMS ద్వారా సులభంగా డియాక్టివేట్ చేయవచ్చును.

- మీరు మా టోల్-ఫ్రీ నంబర్ 155223కి ఫోన్ చేయవచ్చు. భాషను ఎంచుకున్న తర్వాత, డియాక్టివేట్ ఎంపికతో సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితాను తెలియజేయడం జరుగుతుంది.
- ప్రత్యామ్నాయంగా, మీరు 155223కి STOP అని SMS చెయ్యవచ్చును. బదులుగా సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితా SMS ద్వారా పంపించబడుతుంది. మీరు డియాక్టివేట్ చేసుకోవలసిన సర్వీసుని ఎంచుకొని SMS చేయవలెను. మీ SMS అందిన సమయం నుండి 4 గంటలలోపు సర్వీసును డియాక్టివేట్ చేయబడుతుంది.

**సిమ్ వాడుకలో లేని యెడల వినియోగదారునికి సమాచారం**

- వాడుకలో ఉంచని ప్రీపెయిడ్ వినియోగదారులు అంటే, వరుసగా 90 రోజుల వ్యవధి వరకు ఇన్‌కమింగ్/ఔట్‌గోయింగ్ వాయిస్ లేదా వీడియో కాల్ ఔట్‌గోయింగ్ SMS, డేటా వినియోగం లేకుండా మరియు ₹20 లేదా అంతకుమించి బ్యాలెన్స్ ఉంటే, Vi ₹20 డెబిట్ చేసి మరియు ఆటోమేటిక్ నంబర్ రిటెన్షన్ స్కీమ్ (ఏఎన్ఆర్ఎస్) కింద వినియోగం లేని వ్యవధిని 1 నెల వరకు పొడిగిస్తుంది.
- బ్యాలెన్స్ ₹20 కంటే తగ్గేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది, దాని తర్వాత నంబర్ శాశ్వతంగా డిస్కనెక్ట్ చేయబడుతుంది.
- ₹20 చెల్లించి వినియోగదారులు డిస్కనెక్షన్ అయిన 15 రోజులలోపున నంబర్‌ని తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు.
- పోస్ట్‌పెయిడ్ వినియోగదారులు నామమాత్రపు ఛార్జీలు ₹150/3 నెలలకు మాత్రమే చెల్లించి వారి నంబర్‌ని సురక్షితం చేసుకోవచ్చు.

**అప్పీలేట్ అధికారికి ఫిర్యాదు**

Vi కేర్ అందించిన పరిష్కారంతో మీకు సంతృప్తి కలగకుంటే, మా అప్పీలేట్ అధికారి శిరీష్ తుంగారే, కస్టమర్ సర్వీస్ హెడ్‌కి మీరు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు నంబర్‌ని తెలియజేస్తూ మా కస్టమర్ సర్వీస్ ఏజెంట్స్ ద్వారా 198 (టోల్-ఫ్రీ)/ 9948002240 పై కాల్ చేసి లేదా; appellate.ap@vodafoneidea.comకి ఈమెయిల్ చేసి లేదా శిరీష్ తుంగారే, వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ ఆదిత్యా బిర్లా గ్రూప్ మరియు వొడాఫోన్ భాగస్వామ్యం, (CIN - L32100GJ1996PLC030976), Vi, 2వ అంతస్తు, వరుణ్ టవర్స్ II, బేగంపేట్, హైదరాబాద్ - 500016 కి పోస్ట్ చేయడం ద్వారా, మీ ఫిర్యాదు పరిష్కరించబడిన తర్వాత 30 రోజులలోపు అప్పీలేట్ ఫిర్యాదు నమోదు చేయవచ్చు. మీరు ఫిర్యాదు చేసిన ప్రతిసారి డాకెట్ నంబర్ మరియు ఫిర్యాదు పరిష్కరించడానికి పట్టే సమయం, SMS ద్వారా పొందుతారు. మరింత సమాచారం, ఇంకా నియమ మరియు నిబంధనల కోసం www.myvi.inకి లాగ్ ఇన్ అవ్వండి.

**రిజిస్టర్డ్ కార్యాలయం**

వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ సుమన్ టవర్, ప్లాట్ నం. 18, సెక్టర్ 11, గాంధీనగర్- 382011, గుజరాత్
ఫో: +91 796671 4000

Vi వెబ్‌సైట్: www.myvi.in
9848012345

16-12Pg7exHMNWJQECKT.qxd:16-12Pg7exHMNWJQECKT.qxd 1/1/02 6:34 AM Page 1





## వసతి సముదాయాల్లో మరింత మెరుగైన సేవలు

### - సౌకర్యాలపై భక్తులతో మాట్లాడిన చైర్మన్ నాయుడు

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై సామాన్యభక్తులకు ఉచితంగా వసతి సదుపాయం కల్పిస్తున్న యాత్రికుల వసతిసముదాయాల్లో(పిఎసి)మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించి,నాణ్యమైన సేవలందించేలా చూస్తామని టిటిడి చైర్మన్ బిఆర్నాయుడు వెల్లడించారు. యాత్రికుల వసతి సముదాయాల్లో ఇప్పటికే భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ, కల్యాణకట్ట, లాకర్లు,విశాలమైన హాళ్ళలో విశ్రాంతి తీసుకుంటున్నారు. తిరుమలలో ఐదు వసతి సముదాయాలు ఉన్నాయి. వీటిల్లో పిఎసి 2ను సోమవారం మధ్యాహ్నం చైర్మన్ బిఆర్నాయుడు బోర్డు సభ్యులు శాంతారాం, నరేశ్, టిటిడి డిప్యూటీ ఇఒ భాస్కర్, ఇఇ వేణుగోపాల్,తో కలసి తనిఖీలు చేశారు. సామాన్యభక్తులకు ఇక్కడ లాకర్ల కేటాయింపు, కల్యాణకట్టలో క్షురకుల సేవలు, అందుతున్న సదుపాయాలపై స్వయంగా నేరుగా భక్తులతో మాట్లాడి అభిప్రాయాలు సేకరించారు.భక్తులు వసతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. భోజనశాలలో నాణ్యత పరిశీలించారు.దాతల సహాయంతో యాత్రికుల వసతి సముదాయాలను మరిన్ని అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దనున్నట్లు చైర్మన్ నాయుడు తెలిపారు.

# కల్తీనెయ్యి కేసులో చిన్నఅప్పన్నకు గడ్డుకాలమే!

## -బెయిల్ పిటిషన్ కొట్టివేత



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరాచేసిన కేసులో టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డికి కీలకమైన మాజీ వ్యక్తిగత సహాయకుడు(పిఎ)చిన్నఅప్పన్నకు హైకోర్టులో ఊహించని పరిణామం ఎదురైంది. ఆయన తరపున న్యాయవాదులు వారంరోజుల క్రిందట దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. కల్తీనెయ్యి కేసులో చిన్నఅప్పన్న పాత్ర అత్యంత కీలకమని, అటు డెయిరీల నిర్వాహకులతో ఇటు టిటిడి అధికారులతో మాట్లాడి కమీషన్లు దండుకున్న వ్యక్తి ఇతనేనని సిబిఐ సిట్ ఆధారాలు సమర్పించింది. ఇప్పటికేచిన్నఅప్పన్న నెల్లూరు జైల్లో రిమాండ్లో ఉన్నాడు. ఇప్పుడు ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ను ధర్మాసనం కొట్టివేయడంతో తదుపరి ఏమిటనేది ఉత్కంఠ నెలకొంది. కల్తీనెయ్యి సరఫరాచేసిన పాపంలో అసలు సూత్రధారులైన గత టిటిడి పెద్దల అవినీతిగుట్టు రట్టయ్యే అవకాశం కూడా ఉండటంతో సిట్ అధికారులు అన్ని కోణాల్లో కార్యాచరణ సిద్దంచేసుకొంటున్నారు. 2022లో అప్పటి టిటిడి బోర్డు లో కొందరు అక్రమాలు భారీగానే ఉన్నాయని సిట్ అధికారులు ఆధారాలు సేకరించారు.మరింత కీలక సమాచారం సేకరించడానికి అప్పన్నను కస్టడీకి తీసుకునే విషయంలో మరోసారి ముందుకు కదలనుంది. భోలేబాబాడెయిరీతోబాటు ఏఆర్ డెయిరీ,వైష్ణవి డెయిరీ, ప్రీమియర్అగ్రిఫుడ్స్ తో ఒప్పందంతో భారీగా కమీషన్లు 50లక్షల వరకు రాబట్టారనేది సిట్ విచారణలో వెలుగుచూసిన అంశాలు. అప్పన్న బ్యాంకు లావాదేవీలోల్ల 4.50కోట్ల రూపాయలు నిల్వ ఉండటం, ఆయనపేరున కొన్ని చోట్ల 14వరకు స్థలాలు, ప్లాట్లు ఉన్నాయని సిట్ విషయాలు రాబట్టింది.ఇప్పటికే అతనిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు సోమవారం వాదప్రతివాదనలు పూర్తయిన తరువాత ధర్మాసనం ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. టిటిడి తరపున ,సిబిఐ తరపున న్యాయవాదులు చేసిన వాదనలతో హైకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. మరీ చిన్నఅప్పన్న బెయిల్ పిటిషన్ తిరస్కరణకు గురవడంతో ఇక ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోనుందనేది హాట్టాఫిక్గా మారింది.

# తిరుపతిలో 'హెల్మెట్' టెర్రర్!

## - స్వయంగా జిల్లా కలెక్టర్,ఎస్పీలు ధరించి ఆదర్శం



**తిరుపతి,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** రోడ్డుప్రమాదాల నియంత్రణతోబాటు ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరుతూ తిరుపతి జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. హెల్మెట్ ధరించండి..ప్రాణాలు కాపాడుకోండి అనే నినాదంతో చేపట్టిన ర్యాలీలో ఇందులో భాగంగా తొలిరోజు సోమవారం ఉదయం వాహనదారుల్లో అవగాహన, చైతన్యం తీసుకవచ్చేలా స్వయంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెలసుబ్బరాయుడు హెల్మెట్ ధరించి బుల్లెట్పై సవారీ చేశారు. వాహనం ఎక్కేముందు తలకు హెల్మెట్ పెట్టుకోవాల్సిందేనని ఆ ఇద్దరు అధికారులు ఆదర్శంగా నిలిచారు. సోమవారం ఉదయం తిరుపతి నగరంలో చేపట్టిన ర్యాలీలో నో హెల్మెట్ నో పెట్రోల్ నిబంధన కఠినంగా అమలుచేస్తూ పెట్రోల్ బంకుల్లో ,ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. సుమారు 700మంది ద్విచక్రవాహనదారులు పాల్గొని ప్రజలకు బలమైన సందేశాన్ని ఇచ్చారు. నేటి యువత వేగం,నిర్లక్ష్యం కారణంగా ద్విచక్రవాహనాల్లో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించడం వల్ల తీవ్రమైన ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడుకోవచ్చని హితవు చేశారు. హెల్మెట్ ధరించడం పోలీసుల కోసం కాదని, పూర్తిగా మీ ప్రాణాల రక్షణ కోసమేనని స్పష్టం చేశారు. హెల్మెట్ భారం కాదని రక్షణకవచమని ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు.



## వైకుంఠ ద్వార దర్శనాలకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు

### - టిటిడి చైర్మన్ బిఆర్నాయుడు

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి వచ్చే భక్తులకు అసౌకర్యం తెలియకుండా ఏర్పాట్లు చేస్తున్నామని టిటిడి చైర్మన్ బిఆర్నాయుడు వెల్లడించారు.ఈ ఏడాది విభిన్నంగా తొలిమూడురోజులకు ఇ డిప్ద్వారా టోకెన్లు జారీచేసి, అందుకున్న భక్తులకు మాత్రమే ఆలయంలోనికి ప్రవేశం కల్పిస్తామన్నారు. తొలిమూడురోజులు డిసెంబర్ 30,31తోబాటు జనవరి 1న టోకెన్లు ఉన్న భక్తులనే వైకుంఠ ద్వారం అనుమతిఉంటుందన్నారు. ఈ ఏడాది విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సోమవారం మధ్యాహ్నం తిరుమలలోని చైర్మన్ కార్యాలయంలో ఆయన బోర్డు సభ్యుడు శాంతారాం, నరేశ్తో కలసి వైకుంఠ ద్వార దర్శనాలపై వివరించారు. జనవరి 2నుండి 8వరకు ఏడురోజులు సాదారణ సర్వదర్శనంలోనే భక్తులను వైకుంఠ ద్వార దర్శనాలకు అనుమతినిస్తామన్నారు. గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది పూర్తిగా లక్కీడిప్ ఆన్లైన్లో దర్శన టోకెన్లు, టిక్కెట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. ఆ పదిరోజులు భక్తుల రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఏర్పాట్లు, సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తానన్నారు. కల్యాణకట్టలో తలనీలాలు తీసేందుకు ఏడునెలలకు సరిపడే బ్లేడ్లను ప్రముఖ బ్లేడ్ తయారీ సంస్థ విరాళంగా అందజేయనుందని చైర్మన్ తెలిపారు.



## గోవిందా.. హెల్మెట్ ధరించి రండి

### -అలిపిరి టోల్గేట్వద్ద తిరుమల ట్రాఫిక్ పోలీసుల వినూత్న వినతి

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఘాట్లో ద్విచక్రవాహనదారులు తలకు హెల్మెట్ ధరించి బండి నడపాలని తిరుమల ట్రాఫిక్ పోలీసులువినూత్నరీతిలో స్వాగతం పలికారు. తిరుపతి నుండి తిరుమలకు ప్రతిరోజూ ఉదయంనుండి రాత్రి వరకు పలు రకాలుగా నాలుగువేలమంది వరకు ద్విచక్రవాహనాల్లో టిటిడి ఉద్యోగులు, వ్యాపారులు, ప్రైవేట్ వ్యక్తులు, తిరుమల స్థానికులు ప్రయాణిస్తుంటారు. వీరంతా తిరుపతి అలిపిరి టోల్గేట్కు చేరుకునే ముందు హెల్మెట్లు బండిపై పెట్టుకునో,బండిలో పెట్టుకుని వస్తుంటారు. వీరంతా తలకు హెల్మెట్ ధరించి సురక్షితంగా ఘాట్లో ప్రయాణించాలని పోలీసులు సూచిస్తుంటారు.అయితే ఇప్పటికీ కొంతమంది హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడిపేస్తున్నారు. సోమవారం ఉదయం తిరుమల ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్, ఎస్ఐలు, సిబ్బందితో అలిపిరి టోల్గేట్లో నిలబడి హెల్మెట్లు దరించకుండా వాహనాలను నడిపిన వారిని ఆపి గోవిందా ..తలకు హెల్మెట్ పెట్టుకుని రండి అంటూ రెండు చేతులా ధణ్ణం పెట్టి పోలీసులు అవగాహన కల్పించారు. ఘాట్లో హెల్మెట్ ధరించి ద్విచక్రవాహనాలను నడపాలని విజ్ఞప్తి చేశారు.

## మార్చినెల ఆర్జితసేవల టిక్కెట్లు 18న విడుదల

### - ఆన్లైన్లో వెంకన్న దర్శనాలకు టిటిడి సిద్ధం

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న 2026 మార్చి నెలకు సంబంధించి ఆన్లైన్ టిక్కెట్లు ఈనెల 18వతేదీ నేడు విడుదల చేయనుంది. 18వతేదీ గురువారం ఉదయం 10గంటలకు విడుదల చేసేలా టిటిడి ఐటి విభాగం ఏర్పాట్లుచేసింది. ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వతేదీ శనివారం ఉదయం 10గంటలకు ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు 20వతేదీ నుండి 22వతేదీ మధ్యాహ్నం 12గంటల లోపు లక్కీడిప్ద్వారా టిక్కెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి టిక్కెట్లు అందుకోవచ్చు. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపా లంకరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవల టిక్కెట్లు 22న మధ్యాహ్నం 3గంటలకు ఆన్లైన్లో విడుదల చేస్తారు. మార్చినెల అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్లైన్లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు ఆన్లైన్లో విడుదల చేయనుంది. దివ్యాంగులు,

వృద్ధుల కోటా 23న మధ్యాహ్నం 3గంటలకు,24న గదుల కోటా విడుదలచేస్తారు. 25న శ్రీవారి సేవా కోటా విడుదలవుతుంది. భక్తులు ఈ టిక్కెట్లను ఆన్ లైన్లో టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్ వెబ్ సైట్లోమాత్రమే బుక్చేసుకోవాలి.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి - శ్రీవారిసేవలో ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రముఖులు ఆకాంక్షించారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్లో కేంద్ర విజిలెన్స్ కమిషనర్ పికె శ్రీవాస్తవ, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చైర్మన్ జస్టిస్ పుష్పాసత్యనారాయణ, సింగర్ రాహుల్సిప్లిపుల్గుంజ్, ఎంఎల్సి రాంగోపాల్రెడ్డి, ఎంఎల్ఎ నల్లారి కిశోర్కుమార్రెడ్డి, బిజెపి నేత విష్ణువర్ధన్రాజు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు . ఉదయం విఐపి బ్రేక్లో వేంకటేశ్వరస్వామిని దర్శించు కున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి దివ్యప్రసాదములు పుస్తకావిష్కరణ



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి తిరుమల శ్రీవారి ఆలయ మాజీ ప్రధాన అర్చకుడు డాక్టర్ ఏవి రమణదీక్షితులు రచించిన 'శ్రీవారి దివ్యప్రసాదములు' పుస్తకాన్ని టిటిడి చైర్మన్ బిఆర్నాయుడు ఆవిష్కరించారు. ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి సుదీర్ఘకాలం సేవలందించిన, నిత్య కైంకర్యాల్లో భక్తితో పాల్గొన్న రమణదీక్షితులు పూర్తి సమాచారంతో ఈ పుస్తకం వెలువడించారు. తిరుమలేశుని వైఖానస ఆగమంప్రకారం నిర్వహించే కైంకర్యాల్లో నివేదించే అన్నప్రసాదాలు గురించి రమణదీక్షితులు తెలియజేశారు. ఈ పుస్తకం బావుందని మంచి సమాచారం అని చైర్మన్ బిఆర్నాయుడు అభినందించారు.

## భక్తుల భద్రతకు సమన్వయంతో సేవలు

### - టోకెన్లు ఉన్నవారికే ఆలయంలోనికి అనుమతి

### - జనవరి 2నుండి వ్యూహాంపై అదనపు ఇఒ చౌదరి నిర్దేశం



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాత వార్తప్రతినిధి:** పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు టోకెన్లు పొందిన భక్తులు తిరుమలకు చేరుకుంటే భద్రతతోబాటు వారిని క్యూలైన్లలో అనుమతించే విషయంలో సంయమనంతో, సమన్వయంతో సేవలందించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి నిర్దేశం చేశారు. తొలి మూడురోజులు దర్శన టోకెన్లు కలిగిన వారిని మాత్రమే ఆలయంలోనికి అనుమతించాలని, లేనివారిని తిరుమలలోనే పలు ఆలయాలు సందర్శించేలా చూడాలన్నారు. ఎక్కడా లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల నియంత్రణ, వాహనాల పార్కింగ్, భక్తులను అనుమతించే విషయంలో వ్యూహాత్మకంగా పనిచేయాలని ఆదేశించారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలపై టిటిడి విజిలెన్స్, తిరుమల పోలీసు అధికారులతో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మాం, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ మురళీకృష్ణ, అదనపు ఎస్పీ రామకృష్ణ, ఐటి జిఎం ఫణికుమార్నాయుడుతో కలసి సోమవారం రాత్రి పద్మావతి విశ్రాంతి భవనంలో సమీక్షించారు. భక్తులకు చిన్నపాటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. భక్తులు ప్రశాంతంగా సాఫీగా వైకుంఠ దర్శనం చేసుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## ఇక స్థానిక ఆలయాల్లోనూ యుపిఐ చెల్లింపులు

### - కియోస్క్యంత్రాలు, క్యూఆర్ కోడ్స్ - టిటిడి ఇఒ ఎకె సింఘాల్



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల కొండపై అమలవుతున్న తరహాలో టిటిడి పరిధిలోని 60 స్థానిక ఆలయాల్లో భక్తులు సులభతరంగా యూపిఐ ద్వారా నగదు చెల్లింపులు చేసే సౌలభ్యం కల్పిస్తున్నట్లు టిటిడి ఇఒ అనిల్కుమార్సింఘాల్ తెలిపారు. ఇందుకు అవసరమైన కియోస్క్యంత్రాలు, క్యూఆర్ కోడ్స్ స్కానర్లు ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. కర్నాటక బెలగావిలో ఆలయం నిర్మాణం, బీహార్లోని పాట్నాలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయింపుపై ఆయా రాష్ట్ర అధికారులతో సంప్రదించి ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ సత్యనారాయణ, డిప్యూటీ సిఎఫ్ ఫణికుమార్నాయుడు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి,రవాణాజిఎం శేషారెడ్డితో కలసి ఇఒ సింఘాల్ పలు అంశాలపై సమీక్షించారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో టిటిడి నిర్మించదలచిన ఐదువేల ఆలయాలకు అసవరమైన రెండు మూడు డిజైన్లు సిద్దంచేయాలని సిఇని ఆదేశించారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణ ప్రక్రియ వేగవంతమవుతుందని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో సిసి కెమెరాల ఏర్పాటు పనులను కూడా వేగవంతం చేయాలని ఇఒ సింఘాల్ ఆదేశించారు. తిరుమలలో శ్రీవారి ఆలయంలో ఉన్న కదిలే వంతెన మరమ్మతు పనులను వైకుంఠ ఏకాదశిలోపు పూర్తిచేయాలన్నారు. ముంబైలోని బాంద్రాలో ఆలయంలో జెఇఒ,సిఇ సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇఒ సింఘాల్ స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

### తిరుచానూరు శ్రీనివాస ఆలయానికి వెండి కాసుల హారం విరాళం



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆద్వర్యంలోని తిరుచానూరులో వెలసిన శ్రీనివాస ఆలయానికి గండ పేరుండంతో పొదిగిన వెండి కాసుల హారాన్ని దాత విరాళంగా అందించారు. సోమవారం తిరుపతికి చెందిన ఎన్.నిత్యశ్రీ దంపతులు వెండి కాసుల హారంను బహుకరించారు.

## రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య సమర యోధుల ఆశయాలుకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి. అరుణ బాబు పిలుపు నిచ్చారు.

అమరజీవి శ్రీ పొట్టి. శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా సోమవారం విజయవాడ లోని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప మహనీయులు శ్రీ పొట్టి. శ్రీరాములు అని, ఆయన త్యాగాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని ఆయన ఉద్యోగులుకు విజ్ఞప్తి చేసేరు.

ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ ఇంజినీర్ జయరామా చారి, జనరల్ మేనేజర్ వెంకట రమణ, చీఫ్ జనరల్ మేనేజర్ అన్నపూర్ణ, సూపరేండెంట్ ఇంజినీర్ కృష్ణయ్య, ఇతర అధికారులు, ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కూటమి పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయనడానికి ఆర్బీఐ నివేదికే నిదర్శనం

### - ప్రభుత్వ చర్యలతో పండ్లు, ఆక్వా ఉత్పత్తుల్లో దేశంలోనే ఎపి నెంబర్ వన్ - మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక చర్యలతో పండ్లు, ఆక్వా ఉత్పత్తుల్లో దేశంలోనే నెంబర్ 1గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని పూర్వపు ఉద్యోగుల సంఘనాయకుడు,మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడ్డయడానికి ఆర్బీఐ నివేదికే నిదర్శనమని పేర్కొన్నారు. 193 లక్షల టన్నుల పండ్లు ఉత్పత్తిలో భారతదేశంలో నెంబర్ 1గా ఏపీ నిలిచిందన్నారు. పరిశ్రమల వృద్ధి, పవర్ ప్రొడక్షన్, ఆక్వా, పర్ క్యాపిటా ఇన్ కాం, జీఎస్ డీపీలో ఆర్బీఐ నివేదక ప్రకారం ఆంధ్రప్రదేశ్ మెరుగుగా కనిపించదన్నారు. 90శాతం సబ్సిడీతో కూటమి ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్ పరికరాలు ఇస్తున్నట్లు గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా ఇంత రాయితీ ఇవ్వలేదన్నారు. రాయలసీమను హార్టి కల్చర్ హబ్ గా మార్చినట్లు పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి మైక్రో ఇరిగేషన్ ను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో పర్ క్యాపి టా ఇన్ కాం రూ. 2లక్షల 66 వేలు వచ్చిందన్నారు. 16లక్షల జీఎస్ డీపీ వచ్చిందని తెలిపారు. మాజీ ఆర్థిక మంత్రి బుగ్గనా రాజేంద్ర నాథ్ కనీసం అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. చేస్తున్న అప్పులకు జీఎస్ డీపీకు అసలు సంబంధం లేదన్నారు. జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారని.. కూటమి ప్రభుత్వం దానిని గాడిలో పెడుతుందని వ్యాఖ్యానించారు. జగన్ హాయంలో నిరుద్యోగం దాదాపుగా 7 శాతానికి పెరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో 15,941 టీచర్, 6100 కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. పెట్టుబడులను ఆకర్షించి 20లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్ తో ఇవాళ రాష్ట్రానికి పెట్టుబడులు క్యూ కడుతున్నాయని అన్నారు. గూగుల్, కాగ్నిజెంట్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయని పేర్కొన్నారు.

## రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని రైల్వేకోడూరులో వేలాది మంది ప్రదర్శన



**రాజంపేట, డిసెంబర్14 ప్రభాతవార్త** జిల్లాల విభజన సమస్య రోజురోజుకు ఉమ్మడి కడప జిల్లాలో వేడెక్కుతుంది. రైల్వేకోడూరులో వేలాదిమంది విద్యార్థులు, ప్రజలు సోమవారం రోడ్ ఎక్కారు. భారీ ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. రాజంపేట ముద్దు, రాయచోటి వద్దంటూ నినాదాలు చేశారు. జిల్లా కేంద్ర ప్రకటన జరిగేంత వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు. పోరా వైపు జిల్లాల విభజనకు సంబంధించి కీలక పాత్ర పోషిస్తున్న మంత్రివర్గ ఉప సంఘం నేత రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త అతికారి కృష్ణ కలిసి రాజంపేటకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. ప్రజల మనోభావాలను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి రాజంపేట జిల్లా కేంద్ర సమస్య తీసుకుపోయి ప్రజల న్యాయమైన డిమాండ్ను పరిష్కరించాలని కోరారు. అలాగే రైల్వేకోడూరు నిరాహార దీక్ష శిబిరంలో, ప్రదర్శనలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి అక్రమాలపై టిడిపి గ్రీవెన్స్లో ఫిర్యాదు

### కొబ్బరి చెట్లు నరికివేసిన వైఎస్సార్సీ నాయకులు.. పట్టించుకోని అధికారులు

**విజయవాడ, డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో భారీ ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తాయి.చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం చర్యలా గ్రామానికి చెందిన కె.రమణ నేతలకు అర్జీ ఇచ్చి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూదోపిడిపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.. దుర్గసముద్రం రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్లు 329, 611, 612, 613, 618లలో సుమారు 3 హెక్టార్ల నల్లరాయి (గ్రానైట్) క్వారీ భూమికి సంబంధించి అన్ని నిబంధనలను అనుసరించి దరఖాస్తులు చేసుకున్నాం. ఈ భూములకు సంబంధించి 2013, 2015 సంవత్సరాల్లో తహశీల్దార్ కార్యాలయాల నుండి వివిదిలు కూడా జారీ అయ్యాయి. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక మాజీ మంత్రి లీజులు రాకుండా అడ్డుకున్నారు.

**IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT:AT KUKATPALLY.**
**O.S.NO. 173 OF 2025**
**Between:**
Smt. Pamarthi Meena Kumari and 02 others ... Plaintiffs
AND
The Tahasildhar (MRO),
Serilingampally Mandal, Ranga Reddy District and 03 others ... Defendants
**NOTICE**
To
All concerned
Please take notice that the above suit is filed by the plaintiffs seeking suit for declaration of legal heirs for their ancestral Deceased Sri Late Pamarthy Venkat Das, the deceased having owned an immovable properties , I.e., SCHEDULE OF PROPERTY-A, All that House bearing NO. C3/122, IN Category-LIG, Block No-14,(Municipality No.-64 in Phase-I of Ramachandrapuram Ring Town) Sy. No. 366 & 367, Admesuring 98.00 sq. Mtr., Or Equivalent to 117.20 Sq. Yards Having the Plinth area ( Built up area 35.00 Sq. MTRS.,) of Chanda nagar Village, Serilingampally Mandal, Ranga Reddy District., bounded by: North: Plot No. 309 MIG, South: 9.0 MTR. Wide Road,East : H.NO:C3/121, LIG, and West : H.NO:C3/123, LIG.SCHEDULE OF PROPERTY-B All the Agriculture land A.C. 2.50 Cents, (in Sy. NO. 90/1) Present Sy. No. 90/6, Situated At. S.N.Gollapalem Village, Bandar Mandal, Bandar Sub-registrar, Krishna District., bounded by: North:Ganesana Narendra Land, South: Pantabode, East: Ganesana Narendra Land, and West : Mudineni Eswara Rao Land. SCHEDULE OF PROPERTY-C All that Agriculture Land A.C. 0.25 Cents, Sy. NO. 417/3, Situated at. Konkepudi Village, Pedana Mandal, Krishna District., bounded by: North: Land of Pamarthi Hymavathi and Panta Bodi, South: Remaining Land of Vendor,East:Land of Bhemavaram Murali Krishnam Raju And Srinivasa Rao etc, and West : Land of Davusetti Ranga Rao. SCHEDULE OF PROPERTY-D All that Agriculture Land A.C. 0-30 Cents, Sy. NO. 417/3, Situated at. Konkepudi Village, Pedana Mandal, Krishna District., bounded by: North: Panta Bodhi, South: Land of Pamarthi Kondewara Rao, East:Land of Bhemavaram Murali Krishnam Raju And Srinivasa Rao etc, and West : Land of Davusetti Ranga Rao. SCHEDULE OF PROPERTY-E All that Agriculture Land A.C. 0-74 Cents, Sy. NO. 235/8, and A.C. 0-17 Cents, Sy. No. 235/9, total Extent Of A.C. 0.91 Cents,Situated at. Konkepudi Village, Pedana Mandal, Krishna District., bounded by:North: Land Pamarthy Hemasundara Rao And Panta Bode, South:Lajjabanda Murugu Kalava, East : Land of Pamarthy Ngeswara Rao, and West : Land of Pamarthy Veera Nelabaludu. SCHEDULE OF PROPERTY-F All that Agriculture Land A.C. 0-62 Cents, Sy. NO. 235/1, and A.C. 0-42 Cents, Sy. No. 235/2, total Extent Of A.C. 1.04 Cents, Situated at. Konkepudi Village, Pedana Mandal, Krishna District., bounded by: North: Panta Bodi, South: Lajjabanda Murugu Kalava, East : Land of Pamarthi Veera Nelabaludu, and West : Panta Bodi. SCHEDULE OF PROPERTY-G All that Agriculture Land A.C. 0-26 Cents, Sy. NO. 235/6, and A.C. 0-62 Cents, Sy. No. 235/7, total Extent Of A.C. 0.88 Cents, Situated at. Konkepudi Village, Pedana Mandal, Krishna District., bounded by: North: Pamarthi Jhansi Land, South: Claimant Land ( Late Venkat Das), East : Panta Bodi, and West : Jampana Arjuna Rao Land. The above said suit posted for appearance on 23.12.2025 at 10.30 a.m., before above said Hon'ble court. If any person [s] are having any objections may appear in person or through counsel on the above mentioned date and time before the Hon'ble court. If any objections not received by the Hon'ble court, the Hon'ble will decide the matter on merits.
**(By order of the Hon'ble Court)**
**S RAJU GOUD,** Advocate & Associates
Off: 6-103/127, Gulmohar Park Colony, Serilingampally Mandal, Ranga Reddy District, PIN CODE - 500 019, MOB:9989955508.
Counsel for the plaintiff

## గ్వాలియర్ కప్ విజేత జైపూర్



**న్యూఢిల్లీ:** జైపూర్ పోలో జట్టు గ్వాలియర్ కప్‌ను గెలుచుకోవడం ద్వారా మరో అద్భుతమైన సీజన్‌ను ముగించింది. ఫైనల్‌లో మేఫెయిర్ పోలోపై 6.5-3 తేడాతో విజయం సాధించింది. ఇది ప్రస్తుత పోలో సీజన్‌లో జైపూర్‌కు ఆరవ టోర్నమెంట్ విజయం. జైపూర్ పోలో ప్రారంభంలోనే ఆధిపత్యం దిశగా కదిలింది. 2.5-0 వద్ద ఓపెనింగ్ చుక్కర్‌ను ముగించింది. లాన్స్ వాట్సన్ చురుకైన పరుగులు, ఆత్మవిశ్వాసంతో ముగింపులతో ఆధిక్యాన్ని నడిపించగా, జైపూర్‌కు చెందిన హెచ్‌హెచ్ మహారాజా సవాయి పద్మనాభ్ సింగ్ మేఫెయిర్ పోలోను మిడ్‌ఫీల్డ్ నుండి ఆటను నిర్దేశించాడు. రెండవ చుక్కర్‌లో మేఫెయిర్ పోలో తిరిగి రావడానికి ప్రయత్నించాడు. అయితే సిద్ధాంత్ శర్మ వారి ఖాతాను తెరిచాడు. కానీ 2.5-1 వద్ద జైపూర్‌కు అనుకూలంగా స్కోరును నిలిపింది. మూడో చుక్కర్‌లో జైపూర్ మ్యాచ్‌పై పట్టును బలోపేతం చేసుకుని ఆధిక్యాన్ని 4.5-1కి పెంచుకుంది. వాట్సన్ తన అద్భుతమైన స్కోరింగ్ ఫామ్‌ను కొనసాగించగా, డినో ధంకర్ కీలక సహకారం అందించాడు. ఫైనల్ చుక్కర్ కూడా ఇదే తరహాలో ఆడింది. జైపూర్ ఆటను వ్యూహాత్మకంగా నిర్వహించి 6.5-3తో తమ స్కోరును పెంచుకుంది. మేఫెయిర్ పోలో కోసం శర్మ సాహసోపేతమైన ప్రయత్నం చేసినప్పటికీ, చివరి దశల్లో జైపూర్ అద్భుతమైన సీజన్ విజయానికి మరో ట్రోఫీని అందించింది. జనరల్ అమర్ సింగ్ కనోటా కప్, సవాయి మ్యాన్ గార్డ్ కప్, చింకారా కప్, కాశ్మీర్ ఛాలెంజ్ కప్ మరియు కోట కప్ గెలుచుకున్న తర్వాత జైపూర్ పోలో జట్టుకు ఈ సీజన్‌లో ఇది ఆరో టైటిల్.

## ఫార్ములా 4 ఛాంపియన్ చందారియా



**న్యూఢిల్లీ:** ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్‌లో భాగమైన ఎఫ్ఐఎ సర్టిఫైడ్ ఫార్ములా 4 ఇండియన్ ఛాంపియన్‌షిప్ మూడవ సీజన్ ఛాంపియన్‌గా షేన్ చందారియా నిలిచాడు. చెన్నైలో జరిగిన రౌండ్ 2లో ఎఫ్ఐఎ ఫార్ములా 4 రేసును గెలుచుకున్న మొదటి కెన్యాగా చరిత్ర సృష్టించాడు. 2025 సీజన్‌లోకి కొత్త అనుభవం ఉన్న రూకీగా అడుగుపెట్టిన కెన్యాకు చెందిన చందారియా తిరుగులేని ఛాంపియన్‌గా నిలిచి టైటిల్‌ను సాధించాడు. ఇది అతని యువ కెరీర్‌లో తొలి ఛాంపియన్‌షిప్ విజయం. పోల్ పొజిషన్‌లో రోజు మొదటి రేసును ప్రారంభించిన టీనేజర్ చందారియా 26 నిమిషాల, 23.059 సెకన్లలో 23 ల్యాప్‌లను పూర్తి చేశాడు. 26:22.674 సమయంతో కిచ్చా కింగ్స్ బెంగళూరుకు చెందిన సాచెల్ రోట్జ్ కంటే అతను రెండవ స్థానంలో నిలిచినప్పటికీ, టాప్ 2 ఫినిషింగ్ టైటిల్‌ను ఖాయం చేసుకుంది. ఫ్రెంచ్‌కు చెందిన రోట్జ్, చందారియా రేస్ 2లో మరోసారి పోటీలో పడ్డారు. 2025 ఇండియన్ నీ4 ఛాంపియన్‌షిప్‌లో చందారియా మరియు రోట్జ్ వరుసగా మొదటి మరియు రెండవ స్థానాల్లో నిలిచి ఆధిపత్యం చెలాయించారు. మూడవ స్థానాన్ని ఏడుసార్లు ఇండియన్ నేషనల్ కార్టింగ్ ఛాంపియన్ ఇషాన్ మాదేష్ కైవసం చేసుకున్నాడు. భారతీయ వారసత్వం కలిగిన ఈ కెన్యా రైడర్ చందారియా కెన్యా నేషనల్ కార్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆధిపత్యం చెలాయించాడు. 2021లో రూకీ ఆఫ్ ది ఇయర్ గౌరవాన్ని, 2022లో నేషనల్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకున్నాడు.

ఆట

# నేడు మినీ వేలం

## కెకెఆర్ వద్ద కోట్లు.. ముంబయి వద్ద చిల్లర

**న్యూఢిల్లీ:** 2026 ఐపీఎల్ మినీ వేలానికి వేళ అయ్యింది. రాబోయే ఐపీఎల్ సీజన్‌కు ఈ నెల 16న వేలం జరగనుంది. ఈ క్రమంలో ఫ్రాంచైజీలు తమ జట్లలోకి ఉత్తమ ఆటగాళ్లను చేర్చుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే చాలా వరకు ఒప్పందాలు జరిగాయి. ఇక పర్స్ వాల్యూలో కోల్‌కతా నైట్‌రైడర్స్ తొలి స్థానంలో ఉంది. మినీ వేలంలో పాల్గొనేందుకు రూ.64.3 కోట్ల పర్స్ వ్యాల్యూ ఉంది. బ్యాటర్ వెంకటేష్ అయ్యర్‌ను రిలీజ్ చేయడం ద్వారా ఆ జట్టుకు రూ.23 కోట్లు ఒకేసారి యాడ్ అయ్యాయి. అలాగే చెన్నై సూపర్ కింగ్స్ వద్ద రూ.43.4 కోట్ల పర్స్ వ్యాల్యూ ఉంది. ఈ టీమ్ ఇప్పటికే సంజూ శాంసన్‌ను ట్రేడింగ్ ద్వారా దక్కించుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ వద్దరూ.25.5 కోట్ల పర్స్ వాల్యూ అందుబాటులో ఉంది. ఈ టీమ్‌లో రెండు విదేశీ స్లాట్‌లు మిగిలున్నాయి. లక్నో సూపర్ జైయింట్స్ రూ.22.95 కోట్లు కలిగి ఉంది. అయితే ఈ టీమ్‌లో కేవలం ఆరుగురు ఆటగాళ్ల కోసం మాత్రమే ఖాళీ ఉంది. ట్రేడింగ్ సమయంలో మహమ్మద్ షమీ చేరడం వల్ల ఈ టీమ్ ఇప్పుడు ఫినిషర్, బ్యాకప్ పేసర్ గా విదేశీ బ్యాటర్‌ను చూస్తున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ వద్ద రూ.21.8 కోట్ల కొనుగోలుకు అవకాశం ఉంది. గత సీజన్‌లో ఫాఫ్ డుప్లెసిస్ అలరించగా ఈ సీజన్‌లో తప్పుకున్నాడు. జేక్ ఫ్రేజర్‌మెక్‌కిర్క్‌ను కూడా విడుదల చేశారు. ఈ టీమ్‌లో ఇప్పటికే 8 స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. ఇక 2025లో ఐపీఎల్ ఛాంపి యన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇప్పుడు అదే ఉత్సాహంతో 2026లోకి అడుగుపెడుతుంది. అయితే కేవలం రూ.16.4 కోట్ల పర్స్ వాల్యూతో మినీ వేలంలో అడుగుపెడు తున్నారు. రాజస్థాన్ రాయల్స్ రూ.16.05 కోట్ల బిడ్‌తో వేలలోకి అడుగుపెడుతోంది. సంజు సామ్సన్‌ను చెన్నై సూపర్ కింగ్స్‌కు ట్రేడ్ చేసిన తర్వాత అదే ట్రేడింగ్‌లో రవీంద్ర జడేజాను జట్టులోకి తీసు కున్నారు. రూ.12.9 కోట్ల పర్స్ వాల్యూతో ఈసారి వేలంలోకి అడుగుపెడు తున్న గుజరాత్ టైటాన్స్ ఇప్పుడు 5 ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలో గత సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ఫైనల్‌కు చేరుకుంది. ఇప్పుడు అదే ఉత్సాహంతో ఈసారి ట్రోఫీని దక్కించుకోవాలని ప్రణాళికలు రచిస్తుంది. ఈ టీమ్ వద్ద రూ.11.5 కోట్ల పర్స్ వాల్యూ ఉంది. ముంబయి ఇండియన్స్ ఈ జాబితాలో చివర్లో ఉంది. ఈ జట్టు రూ.2.75 కోట్ల విలువైన పర్స్ కలిగి ఉండగా, ఈ సొమ్ముతో ఐదుగురు ఆటగాళ్లను కొనుగోలు చేయాల్సి ఉంది.



## ఉమన్ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా షఫాలీ



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరిగిన ఒడిఐ ప్రపంచ కప్ ఫైనల్‌లో నిర్ణయాత్మక ప్రదర్శన తర్వాత భారత్ ఓపెనర్ షఫాలి వర్మ నవంబర్ 2025 సంవత్సరానికి ది ఉమెన్ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా ఎంపికైంది. ఈ మేరకు సోమవారం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రకటించింది. గాయపడిన ప్రతికా రావల్ స్థానంలో ఆలస్యంగా ఎంపికైన షఫాలి దక్షిణాఫ్రికా మ్యాచ్‌లో 78 బంతుల్లో 87 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రపంచ కప్ ఫైనల్‌లో ఒక భారత ఓపెనర్ చేసిన అత్యధిక స్కోరు ఇది. ఆమె దూకుడుగా ఆరంభించడం, భారత వైస్ కెప్టెన్ స్మృతి మంధానతో కలిసి రికార్డు స్థాయిలో 100 పరుగుల భాగస్వామ్యంతో భారత్ 298/7 స్కోరు సాధించడానికి దోహదపడింది. షఫాలి ప్రభావం ఆమె బ్యాటింగ్‌ను మించిపోయింది. వరుసగా రెండుసార్లు స్ట్రైకింగ్ చేసి సునే లూస్, మారిజాన్ కాప్‌లను అవుట్ చేసి దక్షిణాఫ్రికా జోరును బద్దలు కొట్టింది. షఫాలి ఏడు ఓవర్లలో 236 గణాంకాలతో ముగించింది. కాగా "నవంబర్ నెలలో మహిళా క్రీడాకారిణిగా ఎంపిక కావడం నాకు నిజంగా గౌరవంగా ఉంది. ఈ అవార్డును నా సహచరులు, కోచ్‌లు, కుటుంబం, ఇప్పటివరకు నా ప్రయాణానికి మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ అంకితం చేస్తున్నాను. మేము ఒక జట్టుగా గెలిచాము. ఈ అవార్డుకు కూడా అదే వర్తిస్తుంది" అని షఫాలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది.

## స్క్వాష్ ప్రపంచ కప్ ఛాంపియన్‌గా భారత్

**న్యూఢిల్లీ:** భారత స్క్వాష్ జట్టు చరిత్ర సృష్టించి స్క్వాష్ ప్రపంచ కప్ ఛాంపియన్‌గా నిలిచింది. జోష్నా చినప్ప, అభయ్ సింగ్, అనహత్ సింగ్ విజయాల కారణంగా, టోర్నమెంట్ యొక్క ఆధిపత్య చివరి టైలో టాప్ సీడ్ హాంకాంగ్‌ను 3-0 తేడాతో ఓడించారు. ప్రపంచకప్‌లో భారత్ సాధించిన రెండోపతకం ఇది. 2023లో కాంస్య పతకాన్ని సాధించింది. భారత అనుభవజ్ఞురాలు జోష్నాచిన్నప్ప, ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 27వ స్థానంలో ఉన్న కాయి లీతో తలపడటంతో ఈ తొలి మ్యాచ్‌లో టై ప్రారంభమైంది. 39 ఏళ్ల ఆమె తన క్లాస్ మరియు అనుభవాన్ని ప్రదర్శించి నాలుగు ఆటలలో, 7-3, 2-7, 7-5, 7-1 తో మ్యాచ్ గెలిచింది, కాయితో జరిగిన



తన హెడ్‌టుహెడ్ రికార్డును 3-0 కి మెరుగుపరిచి భారత్‌కు ప్రారంభ ఆధిక్యాన్ని ఇచ్చింది. ఆ తర్వాత, భారత నంబర్ 1 అభయ్ సింగ్ తన ప్రత్యర్థి క్వాన్ లావుతో జరిగిన మొదటి పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో కేంద్ర బిందువుగా నిలిచాడు. అభయ్ ప్రత్యర్థిపై వరుస గేమ్‌ల విజయాన్ని (7-1, 7-4, 7-4) సాధించాడు. ఆ తర్వాత, టీనేజర్ అనాహత్ సింగ్ ప్రస్తుత ఆసియా ఛాంపియన్ హో త్జే లోక్‌పై 7-2, 7-2, 7-5 తేడాతో 3-0 తేడాతో విజయం సాధించి, చివరి గోల్ చేసింది.




VISAKHAPATNAM: VARUN MOTOR - SIRIPURAM: 9966739777, PENDURTHI: 7799224440 GAJUWAKA: 7799122258, MURALINAGAR: 9052267733 | JAYABHERI AUTOMOTIVES MADDILAPALEM :8008333557, GOPALAPATNAM :7780636899 | SRIKAKULAM: VARUN MOTOR: 8886521999 | VIZIANAGARAM: JAYABHERI AUTOMOTIVES: 8886662205 | RAJAHMUNDRY: SB MOTOR (AUTO NAGAR) : 9885173738 | VARUN MOTORS (HUKUMPETA) : 8886616717 | KAKINADA: SB MOTOR : 8886661920.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



# పవిత్రమైన పంచదార కొండను పరిరక్షించాలి

**గ్రావెల్ తవ్వకాల లీజును రద్దు చేయాలి.. జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొల్లు రవీంద్రకు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్**

(ప్రభాతవార్త -అనకాపల్లి)

ఎలమంచిలి నియోజవర్గం, రాంబిల్లి మండలంలో వందల ఏళ్ల నుంచి ప్రసిద్ధి చెందిన పంచదార్ల పుణ్యక్షేత్ర కొండ పరిరక్షణకు చర్యలు తీసుకో వాలని, గ్రావెల్ తవ్వకునే నిమిత్తం ఇచ్చిన లీజును రద్దు చేయాలని స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొల్లు రవీంద్రకు వినతిపత్రం 10వ పేజీలో

# జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

**రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమం -అనధికార సీనరేజి వసూలుపై కఠినచర్యలు : జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర - నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఏఎంఆర్ సంస్థపై చర్యలు తీసుకోవాలి : స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**






# దేశంలోనే మొదటి ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ ఎడ్యుసిటీ అభివృద్ధికి శ్రీకారం

**రేపు జీఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్‌ను లాంచ్ చేయనున్న మంత్రి లోకేష్**

విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

దేశంలోనే మొదటి ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విజయనగరం జిల్లా భోగాపురంలో అభివృద్ధి చేయనున్న 'జీఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్' ను విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రేపు లాంఛనంగా ప్రారంభించనున్నారు. దేశంలో విమానయానం, ఏరోస్పేస్, రక్షణ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. దేశవ్యాప్తంగా 200 విమానాశ్రయాల్లో ప్రయాణికుల రాకపోకలు 700 మిలియన్లకు చేరనున్నట్లు అంచనా. 2030 నాటికి ఈ సంఖ్య రెట్టింపై 1,700కు చేరనుంది. ఏరోస్పేస్, డిఫెన్స్ మార్కెట్ విలువ 2024లో 28.7 బిలియన్ డాలర్ల నుంచి 2034 నాటికి 57 బిలియన్ డాలర్లకు పెరగనుంది.

**విమానయాన రంగంలో నైపుణ్యం కలిగిన మానవవనరుల కొరత**

విమానయాన రంగంలో దేశం గణనీయమైన నైపుణ్య లోటును ఎదుర్కొంటోంది. అర్హత కలిగిన పైలట్లు, ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్లు, విమాన భద్రతా నిపుణుల కొరత వేధిస్తోంది. ఏరోస్పేస్ డిజైన్, సస్టైనబుల్ ఏవియేషన్, ఏఐ/సైబర్ సెక్యూరిటీ, యుఎవి/వ్యవస్థలు, స్పేస్ టెక్నాలజీలో ఉన్నత కోర్సుల కొరత ఉంది. ఏటా కేవలం సుమా రు 8వేల మంది ఏరోస్పేస్ ఇంజనీర్లు మాత్రమే బయటకు వస్తున్నారు. ఇది మొత్తం 10వ పేజీలో



# పర్యాటకులను ఆకర్షించేవి ఇక లేనట్లేనా..!

**నిబంధనల పేరిట కరువైన మానసిక ఉల్లాసం - పిల్లలు, పెద్దలతో సేదతీరాలనుకున్నా.. ఆ సమయం కోసం ఎదురుచూడాల్సిందే -ఉల్లంఘన పేరిట నిబంధనలా? కక్ష్య సాధింపు చర్యల్లో భాగంగా రాజకీయ 'చట్రమా'?**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ప్రశాంతమైన విశాఖలో పర్యాటకులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఓ పక్క అన్ని రకాలుగా పర్యాటకాన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు రూపొందించడంతో పాటు.. అవకాశమున్న ప్రతి వనరును అభివృద్ధి చేసేందుకు కంకణం కట్టుకుంది. అయితే.. నగర నడిబొడ్డున స్థానిక ప్రజలు.. ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు పర్యాటకులను ఆకర్షించే విధంగా కోట్లాది రూపాయల వ్యయంతో అక్కయ్యపాలెం సమీపంలోని పోర్టు స్టేడియంలోని క్రీడా ప్రాంగణం, కళావాణి ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన ఉల్లాసం.. ఉత్తేజం.. కలిగించడంతో పాటు చూపరులను మంత్రముగ్దులను చేసే వివిధ రకాల ఐటమ్స్ అయిన స్నో పాల్.. స్విమ్మింగ్ పూల్.. పిల్లలను మైమరిపించే ఆట వస్తువులు ఇక చూడలేమేమో. ఎందుకంటే.. కక్ష్య సాధింపా? రాజకీయ చట్రంలో చిక్కుకొనేందుకు చేసే వ్యూహమా? తెలియదు కానీ.. నగర నడిబొడ్డున ఎం/ఎస్ విశ్వనాథ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో లీజుకు తీసుకొని నడిపిస్తున్న క్రీడా సముదాయం, కలావాణి ఏ/సి ఆడిటోరియంలను విశాఖపట్నం పోర్టు అథారిటీ స్వాధీనం చేసుకొంది. నెహ్రూ క్రీడా, సాంస్కృతిక సముదాయంలోని ఏర్పాటు చేసిన వాటిని ఇకపై చూడలేని స్థితికి కొందరు తీసుకొచ్చినట్టు స్థానికులు వివరిస్తున్నారు. రాజకీయ కక్ష్యసాధింపులో భాగంగానే.. నిబంధనల ఉల్లంఘన పేరిట ఆ క్రీడా సముదాయాలను స్వాధీనం చేసేకొనే విధంగా తెర వెనుక వ్యూహం రచించినట్టు తెలుస్తోంది. కొందరు స్వార్థపరులు చేసిన రాజకీయం కారణంగా.. క్రీడా సముదాయం, 10వ పేజీలో



# క్రీడా ప్రాంగణం, కళావాణి ఆడిటోరియం స్వాధీనం చేసుకున్న విశాఖపట్నం పోర్ట్ అథారిటీ

విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

సాలిగ్రామపురంలో ఉన్న నెహ్రూ క్రీడా, సాంస్కృతిక సముదాయంలోని క్రీడా సముదాయం, కలావాణి ఏ/సి ఆడిటోరియంపై ఉన్న లీజు ఒప్పందాలను రద్దు చేసిన నేపథ్యంలో, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ 15.12.2025 సోమవారం తిరిగి స్వాధీనం చేసుకుంది. క్రీడా సముదాయం గతంలో ఎం/ఎస్ విశ్వనాథ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు, కలావాణి ఏ/సి ఆడిటోరియం ఎం/ఎస్ విశ్వనాథ్ అవెన్యూస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కు లీజుకు ఇచ్చియున్నారు. సంబంధిత లీజు ఒప్పందాల్లో పేర్కొన్న నిబంధనలు, షరతులు పాటించకపోవడంతో, లీజు ఒప్పంద నిబంధనల ప్రకారం విశాఖపట్నం పోర్ట్ అథారిటీ 11.09.2025న లీజు రద్దు నోటీసులను జారీ చేసింది. లీజు రద్దు నోటీసుల జారీ అనంతరం అవసరమైన ప్రక్రియ పూర్తయిన తరువాత, రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ అధికారుల సమక్షంలో 15.12.2025 న విశాఖపట్నం పోర్ట్ తిరిగి స్వాధీనం చేసుకుంది. ఈ ప్రక్రియ అంతా సక్రమంగా, చట్ట ప్రకారం నిర్వహించినారు. ప్రస్తుతం పోర్ట్ స్టేడియం అంతా తిరిగి విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆధీనంలోకి వచ్చాయి. పోర్ట్, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, పోర్ట్ నియమ నిబంధనలకు అనుగుణంగా, ఆస్తుల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ఈ సౌకర్యాల భవిష్యత్తు వినియోగంపై విశాఖపట్నం పోర్ట్ అథారిటీ పరిశీలన చేయనుంది.

# అంగన్వాడీ కేంద్రాలకు ఉచిత స్మార్ట్ ఫోన్లు పంపిణీ

**90 మందికి అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**




# ప్రతి మహిళా సంపన్నురాలు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**ప్రతి జిల్లాకు రూ.5 కోట్లతో ఒక క్లస్టర్, రూ.10 కోట్లతో కామన్ స్పెసిలిటీ సెంటర్ -విశాఖలో సరస్ ఎక్సిబిషన్‌ను ప్రారంభించిన రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్**




# ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో ఇంధన పొదుపు వారోత్సవాలు ప్రారంభం





విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో ఇంధన పొదుపు వారోత్సవాలను సోమవారం ఉదయం బీచ్ రోడ్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఈపిడిసీఎల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ "ఈ రోజు శక్తి ఆదా - రేపటి వెలుగు బాట" 10వ పేజీలో

# విద్యుత్ పొదుపుతోనే భవిష్యత్ భద్రత

**జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ -అనకాపల్లిలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీ**




## తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో..

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ






# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై వైసీపీ పోరుబాట






## తామరం వేదికగా..

# మూడు తరాల ఆత్మీయ కలయిక..

**ఒకే చోట కలసిన 120 మంది కుటుంబీకులు ..**



## తామరం వేదికగా..

(నక్కపల్లి- ప్రభాతవార్త)

మూడు తరాల కుటుంబాల ఆత్మీయ కలయిక కు మాకవారి పాలెం మండలం తామరం గ్రామం వేదిక అయింది. ఈ నెల 13, 14 తేదీల్లో నక్కపల్లి, తామరం ప్రాంతలకి చెందిన సంపర, ముళ్లపూడి, మంత్రి, తట వర్తి. ధన్యం రాజు కుటుంబాలకి చెందిన వారంతా ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. తామరం గ్రామానికి చెందిన మాజీ కరణం స్వర్గీయ ముళ్ల పూడి అప్పలరాజు కుటుంబీకులు ఆధ్వర్యంలో ఈ ఆత్మీయ సమావేశం జరిగింది. వివిధ ప్రాంతాల్లో ఉన్న ఈ కుటుంబాలకు చెందిన వారసులు అంతా ఒక చోట చేరి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. యాంత్రిక జీవనం లో బిజీ బిజీ గా ఉన్న వీరంతా రెండు రోజుల పాటు తీరిక చేసుకుని ఒక చోట కలవడం గొప్ప పరిణామం గా అనిపించింది. మూడు తరాలకి చెందిన వీరంతా తమ తమ యోగ క్షేమలు తెలుసుకుంటూ రెండు రోజుల పాటు ఉల్లాసం గా ఉత్సాహం గా గడిపారు. మహిళలకి అట పాటలు వృద్ధులు యువకులు మహిళలు పిల్లలు వయో బేధం లేకుండా డాన్స్ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఉద్యోగం వ్యాపారం పేరుతో కుటుంబ లకు దూరం అవుతున్న ప్రస్తుత తరుణం లో ఇటువంటి ఆత్మీయ సమావేశాలు కుటుంబ బంధావ్యాన్ని మరింత పెంచు తయాన్న ఉద్దేశ్యం తో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తామరం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ముళ్ల పూడి శేష గిరి రావు ముళ్ల పూడి కన్న బాబు మంత్రి ప్రసాద్ లు తెలిపారు. మా కుటుంబాల్లో తొలి తరం పెద్దలు మంత్రి సాంభ మూర్తి సంపర రామలింగ స్వామి తట వర్తి చిన్న బంగారం ధన్యం రాజు శ్రీహరి సంపర రమణ మూర్తి లు ఇచ్చిన సూచనలు వారి జీవన విధానం కుటుంబాల కలయిక లో వారు చూపించి శ్రద్ధ తర్వాత తరాల వారికీ మార్గ దర్శకం అయ్యా యన్నారు. ఎంత బిజీ గా ఉన్న ఏడాది కీ ఒక సారైనా ఇటువంటి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకుని అందరి యోగ క్షేమలు తెలుసు కోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మ్యూజిక్ చైర్, అష్ట చెమ్మ, జనా పట్టు, క్యాంపు ఫైర్ వివిధ రకాల గేమ్స్ నిర్వహించారు.తామరం గ్రామం లో తులసి కల్యాణ మండపం లో జరిగిన ఈ కార్యక్రమం లో నర్సీపట్నం, నక్కపల్లి, విజయనగరం హైదరాబాద్, విశాఖపట్నం అనకాపల్లి చోడవరం గాజువాక రాజమండ్రి తదితర ప్రాంతాల్లో ఉన్న వారంతా హాజరయ్యారు.అలాగే ముళ్ల పూడి సుబ్రహ్మణ్యం మంత్రి ప్రసాద్ సంపర నాగు తట వర్తి బాబీ ఆచంట రామకృష్ణ ముళ్ల పూడి నారాయణ రావు, శ్రీహరి, మాగపు సీతయ్య, నాగు, వి శంకర్, ధన్యం రాజు ప్రసాద్,సంపర రవి, శ్రీను షణ్ముఖ్, ప్రసాద్. కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

అనకాపల్లి, డిశంబరు 15, ప్రభాతవార్త:

స్థానికంగా వున్న వనరులను వినియోగించుకొని ఉత్తరాంధ్ర రీజియన్ అభివృద్ధి పథంలో తీసుకువెళ్లుటకు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో జిల్లా ఇంచార్జి మంత్రి అధ్యక్షతన జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొని జిల్లా అభివృద్ధి, సమస్యలపై చర్చించారు. జిల్లా సమీక్షా సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేస్తున్న నక్కపల్లి రెవిన్యూ డివిజనునుండి మునగపాక, రాంబిల్లి, అచ్యుతాపురం మండలాలను మినహాయించి అనకాపల్లి డివిజనులోనే కొనసాగించుటకు సమావేశ ఏకగ్రీవ తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సెస్సువసూలు విధానాన్నే ప్రస్తుతం కొనసాగుతుందని, అనదికార సెస్సు వసూళ్ళు, నిబంధనలు అతిక్రమించిన ఏజెన్సీపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పంచదార్ల పుణ్యక్షేత్ర కొండలను పరిరక్షించవలసిన బాధ్యత అందరిపై కలదని, అక్కడ ఎటువంటి మైనింగుకు అనుమతులు మంజూరు చేయకూడదని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందన్నారు. రీసర్వే, రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు, అసైన్మెంటు కమిటీలను నియమించి దశలవారీగా సమస్యలను పరిష్కరించుటకు ప్రణాళిక సిద్ధంచేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల స్థాపనకు అనకాపల్లిలో విశేష అవకాశాలు కలవని భవిష్యత్తులో పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూములను చోడవరం, మాడుగుల నియోజకవర్గాలలో సేకరించి లేండు బ్యాంకులు ఏర్పాటు చేయడం జరుగుతున్నారు. రాష్ట్రంలోనే ప్రతిరోజు అత్యదిక సంఖ్యలో ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న జిల్లా ఆసుపత్రికి విస్తరణకు అందుబాటులో గల దేవాదాయశాఖ భూమిని సేకరించుటకు గల అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. మొంతా తుఫాను సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టిన, విశేషసేవలు అందించిన జిల్లా కలెక్టరుకు, జిల్లా యంత్రాంగాన్ని సమావేశం ఏకగ్రీవంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. పాడుబడిన పాఠశాల భవనాల స్థానంలో కొత్తవి నిర్మాణం చేయుటకు ప్రతిపాదనలు సిద్దంచేయాలని తెలిపారు. రోడ్లు ఇతర నిర్మాణ పనులన్నింటిని వేసవి కాలంలోపు పూర్తిచేయాలని అదేశించారు. ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు త్వరలో నియోజకవర్గాల సందర్శన, స్థాయి మీటింగులు నిర్వహించి క్షేత్రస్థాయిలో సమీక్ష చేయడం జరుగుందన్నారు. శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్దంగా సీనరేజీ వసూలు చేస్తున్న ఎ.ఎం.ఆర్. కంపెనీపై చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు, కుమ్మర్లను కూడా వేదించి వసూళ్లకు పాల్పడుతున్నారని, కుమ్మర్లకు ఇటుకల బట్టీలకు తీసుకువచ్చేమట్టికి ప్రభుత్వం కల్పించిన వెసులుబాటును కూడా అమలుచేయడం లేదన్నారు. రోడ్ల పనులకు గ్రావెల్ దగ్గరలోనే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రావెల్ రేటు పెరగడం మూలంగా రోడ్డు నిర్మాణవ్యయంపెరిగి నాణ్యతపై ప్రభావం పడుతుందని తెలిపారు. పాఠశాల భవనాల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు వివిధ అంశాలపై మాట్లాడుతూ అనకాపల్లి పట్టణంలోనికి క్యారీ లారీలు ప్రవేశించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వసతి గృహలలో విద్యార్థినుల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. శారదానది, కాలువల గట్లు పటిష్టతకు చర్యలు తీసుకోవాలన్నారు. మునగపాక, రాంబిల్లి, అచ్చుతాపురం మండలాలను అనకాపల్లి డివిజనులోనే కొనసాగించాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. రీసర్వే, మ్యుటేషన్లు, అసైన్ భూములు క్రమబద్ధీకరణ, 22(ఎ) తదితర రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని, వీటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు, ప్రణాళిక రూపొందించాలని, బోగస్ రిజిస్ట్రేషన్లు పై చర్యలు తీసుకొనుటకు తీసుకువచ్చిన చట్టాన్ని అమలుచేయుటకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ తీసుకురావాలని తెలిపారు. మెరుగైన సేవలు అందించుటకు వీలుగా అనకాపల్లి తహశీల్దారు కార్యాలయాన్ని పట్టణ, గ్రామీణ కార్యాలయాలుగా విడదీయాలని శాసనసభ్యులు తెలిపారు. నర్సీపట్నం - భీమిలి, వడ్డాది- తాటిపర్తి రోడ్డుపనులను వెంటనే పూర్తిచేయాలని, జాతీయ రహదారులు, ఇతర మంజూరైన రోడ్లు, వంతెనల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని తెలిపారు. ఆసుపత్రులలో వైద్యులు, అనసరమైన మందులు కొరత లేకుండా చూడాలన్నారు. అమృత్ సరోవర్ పనులు మంజూరుచేసి పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ సమావేశంలో చర్చించి తీర్మానించిన విషయాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నిర్మాణాలు పూర్తికాని అంగన్ వాడిభవనాలకు 5.5 కోట్లతో పూర్తిచేయడం జరుగుతుందన్నారు. గృహాలలో ప్రతి 15 రోజులకు విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, వారి రక్షణ అందరి భాద్యత అని నిర్లక్ష్యం వహిస్తే బాద్యులపై చర్యలు తప్పవని తెలిపారు. రావికమతం వసతిగృహంలో కోతుల నుండి రక్షణకు తక్షణ చర్యలు చేపట్టడం జరిగందన్నారు. బల్కుడ్రగ్ పరిశ్రమ గూర్చి వారితో చర్చలు జరుగుతున్నాయన్నారు. 158 కోట్ల రూపాయలు మొంతా తుఫాను నష్టపరిహారం మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, గాదెశ్రీనివాసులునాయుడు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు మళ్లసురేంద్ర, గండి బాబ్జి, పీలా గోవిందసత్యనారాయణ, కోనతాతారావు, కోట్ని బాలాజీ, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణమూర్తి, సుందరపు విజయకుమార్, కె.ఎస్.వి.ఎన్.రాజు, జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పవిత్రమైన పంచదార కొండను పరిరక్షించాలి..

9వ పేజీ తరువాయి ..

అందజేశారు. గ్రావెల్ తవ్వకాలు చేపడుతుండడంతో పుణ్యక్షేత్ర పవిత్ర జలాలకు రానున్న ముప్పును ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సోమవారం అనకాపల్లి జిల్లా సమీక్ష సమావేశంలో వివరించారు. తక్షణమే గ్రావెల్ లీజును రద్దు పరచాలని కోరగా.. జరిగిన పొరపాటున సరిదిద్దుకునేలా తక్షణం లీజు రద్దు చేసి కొండ పవిత్రతను కాపాడాలని శాసనసభ్యులంతా ఏకగ్రీవంగా సమీక్ష సమావేశంలో తీర్మానం చేసి.. ప్రభుత్వానికి పంపించాలని నిర్ణయించారు.

### ఎలమంచిలి రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయాలి

నక్కపల్లి రెవెన్యూ డివిజన్ స్థానంలో ఎలమంచిలి రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటుచేయాలని.. లేకుంటే.. అచ్యుతాపురం, రాంబిల్లి మండలాలను అనకాపల్లి రెవెన్యూ డివిజన్‌లోనే కొనసాగించాలని కోరుతూ ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్.. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొల్లు రవీంద్రకు వినతిపత్రం అందజేశారు. రెవెన్యూ డివిజన్ విషయమై ఇప్పటివరకు అనకాపల్లిలో వున్న ఈ మండలాలను కొత్తగా ఏర్పాటుకానున్న నక్కపల్లి రెవెన్యూ డివిజన్‌లో చేర్చడంతో.. సుదూర ప్రాంతం వెళ్లాల్సి వుంటోందని వివరించారు. అనకాపల్లి నుంచి మునగపాకకు ఉన్న దూరం ఏడు కిలోమీటర్ల నుండి 50 కిలోమీటర్ల దూరం పెరుగుతున్నందున, అచ్చుతాపురం, రాంబిల్లి నిత్యం కంపెనీల విషయాలు.. రెవెన్యూ కార్యకలాపాలు ఉంటుందని.. కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అవుతుందో దానిని ఎలమంచిలి కేంద్రంగా ఏర్పాటు చేయాలని.. లేకుంటే.. అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ మంత్రి కొల్లు రవీంద్రకి వినతి పత్రం అందజేశారు.

## దేశంలోనే మొదటి ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ ఎడ్యుసిటీ అభివృద్ధికి శ్రీకారం

9వ పేజీ తరువాయి ..

ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో కేవలం 0.5శాతం మాత్రమే.

**దేశంలోనే తొలి సమగ్ర విద్య, ఆవిష్కరణ కేంద్రంగా ఏఏడీ ఎడ్యుకేషన్ సిటీ**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ప్రతిపాదిత ఏవియేషన్, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ ఎడ్యుకేషన్ సిటీ దేశంలోనే ఏఏడీ రంగానికి అంకితమైన ఫస్ట్ ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ హబ్‌గా నిలవనుంది. ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీలు తరలివస్తాయి. అంతర్జాతీయంగా పేరుగాంచిన యూనివర్సిటీల ఇంటర్నేషనల్ బ్రాంచ్ క్యాంపస్‌లు ఏర్పాటుకానున్నాయి. అడ్వాన్స్డ్ రీసెర్చ్, ఇన్నోవేషన్ సెంటర్లు అప్లైడ్ టెక్నాలజీస్‌పై దృష్టిసారిస్తాయి. స్టార్టప్ లు, పరిశ్రమలతో సహకారం కోసం ఇంక్యుబేషన్, ప్రోటోటైపింగ్ సదుపాయాలను కల్పించనున్నారు. చైతన్యం, స్వయం సమృద్ధి గల ఎకోసిస్టమ్ కోసం నివాస, సామాజిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తారు. ఈ ఎడ్యుకేషన్ సిటీ నేషనల్ సివిల్ ఏవియేషన్ పాలసీ, ఎన్ఈపీ -2020, మేకిన్ ఇండియా, డిఫెన్స్ కారిడార్ లక్ష్యాలకు అనుగుణంగా ఒక జాతీయ సామర్థ్య వేదికగా పనిచేస్తుంది. ఈ ఎడ్యుకేషన్ సిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు భారతదేశ ఏవియేషన్, ఏరోస్పేస్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ లలో గ్లోబర్ లీడర్ గా ఎదగడమే లక్ష్యం. 160 ఎకరాల్లో ఎడ్యుసిటీ క్యాంపస్‌ను నిర్మించనున్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై వైసీపీ పోరుబాట

### కోటి సంతకాల సేకరణ ప్రతులతో భారీ ర్యాలీ

విశాఖపట్నం, డిసెంబర్ 15 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థుల కోసం స్థాపించిన ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని వైసీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు డిమాండ్ చేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు కె.కె.రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన కోటి సంతకాల సేకరణ ప్రతులను జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి సేకరించి వాటిని రాష్ట్ర కేంద్ర కార్యాలయానికి ఒకేసారి పంపే కార్యక్రమం నేపథ్యంలో విశాఖలోని జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి మద్దిలపాలెం సీఎంఆర్ సెంట్రల్ జంక్షన్ వరకు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం పేరుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వారికి కట్టపెట్టే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టామని, మంచి ఫలితం వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సమన్వయ కర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, మళ్ళ విజయ ప్రసాద్, మొల్లి అప్పారావు, తిప్పల దేవన్ రెడ్డి, శాసన మండలి సభ్యులు పండుల రవింద్ర బాబు, వరుదు కళ్యాణి, శాసన సభ్యులు తైనాల విజయ్ కుమార్, మాజీ వెంకట చింతలపూడి రామయ్య, పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు, వార్డ్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ పొదుపుతోనే భవిష్యత్ భద్రత

అనకాపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా అనకాపల్లి పట్టణంలో ఏ.పి.ఈ.పి.డి.సి.యల్ ఆధ్వర్యంలో విద్యుత్ పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ జెండా ఊపి ప్రారంభించారు. అనకాపల్లి సూర్యనారాయణ మూర్తి గుడి సమీపం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ యన్.టి.ఆర్ స్టేడియం వరకు కొనసాగింది. సుమారు 200 మంది విద్యుత్ శాఖ ఉద్యోగులు విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించే కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యుత్ పొదుపు ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఇంధన వనరులు పరిమితంగా ఉన్న నేపథ్యంలో అవసరమైనంత మేరకే విద్యుత్ వినియోగం చేయాలని, ఎల్ఈడీ బల్బులు, స్టార్ రేటింగ్ గల విద్యుత్ పరికరాలు వినియోగించడం ద్వారా విద్యుత్‌తో పాటు ఖర్చును కూడా తగ్గించుకోవచ్చని సూచించారు. ఇంట్లు, కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థల్లో విద్యుత్ పొదుపు అలవాటుగా మారాలని, చిన్నచిన్న చర్యలే పెద్ద మార్పులకు దారి తీస్తాయని కలెక్టర్ తెలిపారు. ర్యాలీ ముగింపు సందర్భంగా యన్.టి.ఆర్ స్టేడియం వద్ద పర్యవేక్షక ఇంజినీరు గొప్పు ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ పొదుపు అవసరాన్ని వివరించి, ప్రజలు అనుసరించవలసిన వివిధ విద్యుత్ పొదుపు మార్గాలను సవివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజినీరు గొప్పు ప్రసాద్ తో పాటు కార్యనిర్వహక ఇంజినీర్లు కె. రాజశేఖర్, సంబంగి రామకృష్ణ, యు.జె.కె. గౌరీ ప్రసాద్, యు.పి. చెల్లుబాబు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ కె. అప్పారావు తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## అంగన్వాడీ కేంద్రాలకు ఉచిత స్మార్ట్ ఫోన్లు పంపిణీ

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

అంగన్వాడీ కార్యకర్తలకు ఉచిత మొబైల్ ఫోన్స్ (5జి టెక్నాలజీ) 12,500 ఖరీదైన మొబైల్ ఫోన్స్ ను ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా 90 మంది అంగన్వాడీ కార్యకర్తలకు సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆన్లైన్‌కి సంబంధించిన పోషణ ట్రాకర్ బాల సంజీవిని మరింత వేగంగా లబ్ధిదారుల నమోదు, 6 సంవత్సరాల లోపు పిల్లల గ్రోత్ మానిటరింగ్ ఆన్లైన్ వర్క్ చేయడానికి అంగన్వాడీ కార్యకర్తలకు 5జి టెక్నాలజీ ఫోన్స్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఉచితంగా అంగన్వాడీలకు అందించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం నిత్యం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని మరొకసారి తెలియజేశారు. సిడిపిఓ నీలిమ, సూపర్వైజర్లు వెన్నిసా, కుమారి పాల్గొన్నారు.

## తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో..

విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త:

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో భాగంగా వైఎస్సార్సీపీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గాజువాక నుంచి జీవీఎంసీ మహాత్మా గాంధీ విగ్రహం వరకు తరలివెళ్లిన భారీ ర్యాలీని గాజువాక మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వార్డు పరిశీలకులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, వార్డు అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పర్యాటకులను ఆకర్షించేవి ఇక లేనట్లేనా..!

9వ పేజీ తరువాయి ..

కలావాణి ఏ/సి ఆడిటోరియం నిర్వహణలో పాలుపంచుకుంటున్న దాదాపు 220 కుటుంబాలు రోడ్డుపడ్డాయనే చెప్పాలి. సాయం సంధ్య వేళల్లో కరువైన సేద.. నగర నడిబొడ్డున అక్కయ్యపాలెం సమీపంలో వున్న పోర్టు స్టేడియంలోని పర్యాటకులను ఆకర్షించే క్రీడా వస్తువులు.. మానసిక ఉల్లాసాన్నిచ్చే స్నో ఫాల్.. తదితరవి సాయం సంధ్య వేళల్లో సేద తీరాలనుకుంటే కరువైనట్లే. ఎక్కడో విదేశాల్లో దర్శనమిచ్చిన ఇటువంటి వినూత్నమైన.. పర్యాటకులను ఆకర్షించేవి.. కనువిందు చేసేవి ఇకపై దరిచేరవంటే.. పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా ఆ సమీప ప్రాంతాల్లో వున్న ప్రజలు గగ్గోలు పెడతున్నట్టు తెలుస్తోంది.

## ప్రతి మహిళా సంపన్నురాలు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళా సంపన్నురాలు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొనారు. దానిలో భాగంగానే ప్రతి జిల్లాలో రూ.5 కోట్లతో క్లస్టర్ విధానం తీసుకొస్తామని, రూ.10 కోట్లతో కామన్ స్పెసిలిటీ సెంటర్ నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మంచి మార్కెటింగ్ కల్పించే ఉద్దేశంతోనే సరస్ వంటి ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నామని గుర్తు చేశారు. ఇటీవల విజయ నగరంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన ద్వారా రూ.12 కోట్ల వ్యాపారం జరిగిందని, అంతకంటే ఎక్కువగా విశాఖలో మార్కెట్ జరిగే విధంగా ఏర్పాట్లు చేశామని, చర్యలు తీసుకున్నామని ఉద్ఘాటించారు. డీఆర్డీఏ, సెర్ప్ ఆధ్వర్యంలో విశాఖపట్టణంలోని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో సోమవారం ఏర్పాటు చేసిన అఖిల భారత డ్వాక్రా బజార్ -2025ను స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, విజయనగరం డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జునలతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ క్రమంలో వివిధ స్టాళ్లను సందర్శించి నిర్వాహకులతో మాట్లాడారు. అనంతరం అదే ప్రాంగణంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. మంత్రి మాట్లాడుతూ "చాలా సంవత్సరాల తర్వాత విశాఖ వేదికగా సరస్ ఎక్సిబిషన్ నిర్వహించుకుంటున్నాం. ఈ రోజు మహిళల మోములో సంతోషం చూశాను. ఇక్కడి మహిళా సంఘాల విజ్ఞప్తి మేరకు గతేడాదే పెడదాం అనుకున్నాం. విజయనగరం తర్వాత రెండో ఈవెంట్ ఇది. మూడోది గుంటూరులో పెడతాం. ఆర్థిక సాయం అందించిన బ్యాంకర్లకు, దాతలకు అభినందనలు. మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడే విధంగా బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నాం.

**ఇలాంటి మంచి కార్యక్రమం విశాఖలో పెట్టడం గర్వంగా ఉంది : జిల్లా కలెక్టర్**

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ "ఇదొక మంచి కార్యక్రమం. విశాఖ నగరంలో పెట్టడం గర్వంగా ఉంది. 250 స్టాళ్లు పెట్టాం. బ్యాంకర్లు మద్దతుగా నిలిచారు. నాబార్డు వాళ్లు కూడా ప్రోత్సాహం అందించారు. మీరంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. మీకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తాం, మద్దతుగా నిలుస్తాం" అని పేర్కొన్నారు.

**చంద్రబాబు దూరదృష్టితో డ్వాక్రా సంఘాలను పెట్టారు : ఎమ్మెల్యే వెలగపూడి**


తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ "మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గాను చంద్రబాబు దూరదృష్టితో 1995లో మహిళా సమాఖ్య సంఘాలను నెలకొల్పారు. 250 స్టాళ్లు ఏర్పాటు చేయటం, ఇంతమంది మహిళలు రావటం హర్షణీయం. వివిధ బ్యాంకర్లకు, దాతలకు అతిథుల చేతుల మీదుగా సత్కారం చేసి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. డీఆర్డీఏ ఈపడీ లక్ష్మీపతి, యూసీడీ పీడీ సత్యవేణి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బోనె మానస, డీపీఎంలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో

9వ పేజీ తరువాయి ..

శక్తి సంరక్షణ అంటే భవిష్యత్ భద్రత అని పేర్కొన్నారు. మనం ఆదా చేసే విద్యుత్ రేపటి తరాలకు సంపద అని వివరించారు. విద్యుత్ వృథా = ప్రకృతి నష్టం అనవసరంగా విద్యుత్ వినియోగం వల్ల కాలుష్యం, వాతావరణ మార్పులు పెరుగుతాయన్నారు. కార్యాయాలు, సంస్థల్లో పాత్ర సహజ కాంతి వినియోగం పవర్ సేవింగ్ మోడ్ వినియోగం.. ఎనర్జీ ఆడిట్‌లు నిర్వహించడం పునరుత్పాదక శక్తి ప్రాధాన్యత సౌర శక్తి, గాలి శక్తి వంటివి భవిష్యత్తుకు ఉత్తమ పరిష్కారాలు అని వివరించారు. ప్రతి పౌరుడి బాధ్యతజాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ ను ఆదా చేయాలని కోరుతూ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వైకాపాది బూటకపు సంతకాల సేకరణ :ప్రభుత్వ విప్ గణబాబు



గోపాలపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఫోర్జరీ పనులకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన వైకాపా నాయకులు పిపిపి పద్ధతిలో మెడికల్ కాలేజీలు విధానంపై చేపట్టిన కోటి సంతకాల సేకరణ బూటకపు చర్యగా రాష్ట్ర ప్రభుత్వ విప్పు గణబాబు విమర్శించారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిపిపి పద్ధతిలో మెడికల్ కాలేజీలు నిర్వహణ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో పరిణతితో నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ చర్యతో అదనంగా 220 మెడికల్ కాలేజీ సీట్లు అందుబాటులోకి వచ్చాయని వాటిలో 110 సీట్లు కన్వీనర్ కోట ద్వారా పేద విద్యార్థులకు అవకాశం దొక్కుతుందన్నారు. ఈ విధానం వల్ల రెండేళ్లలో కళాశాలల నిర్మాణం పూర్తవుతుందని, అదే జగన్ విధానం అయితే 15 ఏళ్లు పడుతుందన్నారు. ఒక్కొక్క కళాశాలలో 500 బెడ్స్ అందుబాటులోకి రావడం జరుగుతుందని తద్వారా పేద ప్రజలకు వైద్యం వెసులుబాటు లభిస్తుందన్నారు. వైకాపా హయాంలో పూర్తి చేసామని గొప్పగా చెప్పుకుంటున్న ఐదు కళాశాలలో అరకొర వసతులు ఉన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాల్సి ఉందన్నారు. కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతో మాత్రమే వైకాపా ప్రభుత్వం ఆ నిర్మాణాలు చేపట్టిందని తెలిపారు. పిపిపి విధానంలో కూడా రిజర్వేషన్ యధావిధిగా వర్తిస్తాయని, కళాశాల నిర్వహణ దాదాపుగా ప్రభుత్వ అధీనంలోనే కొనసాగుతుందని స్పష్టం చేశారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని వైకాపా నాయకులు సంతకాల సేకరణ పేరిట బూటకపు చర్యలు చేపడుతూ కూటమి ప్రభుత్వాన్ని అబాసపాలు చేసేందుకు యాతన పడుతున్నారని, అయితే ప్రజలు తెలివి తక్కువ వారు కాదన్న విషయాన్ని వారు ఇప్పటికీ గమనించలేదని వ్యాఖ్యానించారు.



## ఆరిలోవలో ఉచిత కంటి వైద్య శిబిరం

ఆరిలోవ, డిసెంబర్ 15, ప్రభాతవార్త

స్థానిక 11వ వార్డు ఆరిలోవ ఎఫ్ఆర్‌యూ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ అనిత పర్యవేక్షణలో అలక్ నగర్, విజయనగరం జిల్లా శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి హాస్పిటల్స్ వైద్య నిపుణులు డా.హైందవి, డా.లీసా ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 77 మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేయగా, 36 మందికి ఉచితంగా కళ్లద్దాలు, ఎనిమిది మందికి శస్త్ర చికిత్సలు, 16 మందికి కంటి జాగ్రత్తలపై సలహాలు సూచనలు తెలియజేశారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనిత కోరారు.

## జీఐ ట్యాగ్‌తో పొందూరు ఖాదీకి జాతీయ ముద్ర

గాజువాక,డిసెంబర్ 15,ప్రభాతవార్త



పొందూరు ఖాదీకి జీఐ ట్యాగ్ సాధించి చేనేత రంగానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడికి సోమవారం విశాఖ విమానాశ్రయంలో చేనేత కులాల నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. చేనేత కులాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పద్మశాలి రాష్ట్ర కన్వీనర్, టీడీపీ రాష్ట్ర పరిశీలకులు పప్పు రాజారావు ఈ సందర్భంగా మాట్లాడారు. గత నాలుగేళ్లుగా పొందూరు ఖాదీకి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో రామ్మోహన్ నాయుడు చేసిన కృషి ఫలితమే జీఐ ట్యాగ్ అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చేనేతలపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ, జాతీయ చేనేత దినోత్సవం ప్రకటించడం ద్వారా దేశవ్యాప్తంగా చేనేతలకు గౌరవం పెరిగిందన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శ్రీకాకుళం పర్యటనలో చేనేతల సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లడంలోనూ, పొందూరు ఖాదీకి జీఐ ట్యాగ్ సాధించడంలోనూ రామ్మోహన్ నాయుడు పాత్ర కీలకమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేనేత కళాకారులకు గిట్టుబాటు ధర కల్పించేలా కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లలో చేనేత రంగానికి సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

## అదనపు తరగతి గదుల ప్రారంభం

గోపాలపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ బాలురు బాలికల ఉన్నత పాఠశాలల్లో నిర్మించిన అదనపు తరగతి గదులను రాష్ట్ర ప్రభుత్వ విప్ పి గణబాబు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 44 లక్షల రూపాయల సమగ్ర శిక్ష అభియాన్ నిధులతో తరగతి గదులు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బి రమణ, ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.




ఢిల్లీ పర్యటన పూర్తిచేసుకుని విశాఖ చేరుకున్న విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్.. నారా లోకేష్‌కు స్వాగతం పలికిన టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు

इंडियन बैंक ఇండియన్ బ్యాంక్ | ఎం.వి.పి. కాలనీ శాఖ
ప్లాట్ నెం.11, ఎం.వి.జి-1, సెక్టార్-2, ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్నం-530017. ఫోన్: 0891-2520222

**స్వాధీనత ప్రకటన** రూలు 8(1) ప్రకారం

APPENDIX - IV (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: 1.శ్రీ పెచ్చెట్టి రమేష్ నాయుడు (దరఖాస్తుదారు),** తండ్రి: శ్రీ పి.పెద సత్తిబాబు, డి.నెం.1-131, పైడివాడ అగ్రహారం, సబ్బవరం, అనకపల్లి, విశాఖపట్నం-531035, **2.శ్రీ పెచ్చెట్టి పెద సత్తి బాబు,** తండ్రి: శ్రీ పి.అప్పలకొండ, డి.నెం.1-131, పైడివాడ అగ్రహారం, సబ్బవరం, అనకపల్లి, విశాఖపట్నం-531035 వారు మా యొక్క **ఎమ్‌విపి కాలనీ బ్రాంచ్**కు చెల్లించవలసిన **హోమ్ లోన్ అకౌంట్** యొక్క బకాయి మొత్తం **రూ.17,88,045/-** (అక్షరాల పదిహేడు లక్షల ఎనభై ఎనిమిది వేల నలభై అయిదు రూపాయలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.06-10-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.10-12-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.18,16,782/-** (అక్షరాల పద్దెనిమిది లక్షల పదహారు వేల ఏడు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.
చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

**యజమాని పేరు: శ్రీ పెచ్చెటి పెద సత్తిబాబు: సెక్యూరిటీ హక్కు సృష్టించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.** విశాఖపట్నం జిల్లా, సబ్బవరం సబ్‌డిస్ట్రిక్ట్ పరిధిలో, విశాఖపట్నం జిల్లా, సబ్బవరం మండలం, పైడివాడ అగ్రహారం, అసెస్మెంట్ నెం.19, సర్వే నెం.74-12లోని 146.66 చ॥గ॥లలో **(డాక్యుమెంట్ నెం.3530/2016, తేది:18.08.2016, యస్ఆర్ఓ సబ్బవరం, విశాఖపట్నం (ఆర్.ఓ) ప్రకారం)** గల స్థలం. **హద్దులు : తూర్పు :** పెచ్చెటి రమణమ్మ గారి ఇల్లు, **దక్షిణం :** సిరసపల్లి సాయి గారి ఖాళీ భూమి, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** మీకు చెందిన ఖాళీ భూమి.

ప్రదేశం : ఎమ్‌విపి కాలనీ — సం/- అధీకృత అధికారి
తేది : 10-12-2025 — ఇండియన్ బ్యాంక్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME సూర్యబాగ్ బ్రాంచ్ (కోడ్ : 63647), పోర్ట్ హోటల్ ఎదురుగా, సూర్యబాగ్ మెయిన్ రోడ్డు, విశాఖపట్నం - 530020.

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (5) & 8 (6) ప్రకారం జారీ చేయడమైనది (చర & స్థిరాస్తి వివరములు)

టు, ఋణగ్రహీత'ల చిరునామా: 1. మెస్సర్స్ ఎస్‌వి హెల్త్ కేర్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు **శ్రీమతి పలికల వరలక్ష్మి,** భర్త: పి. కాటరాజు, షాపు నెం.1, మెయిన్ రోడ్డు, దొండపర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530016. **2. శ్రీమతి పలికల వరలక్ష్మి,** భర్త: పి. కాటరాజు, డి.నెం.46-6-2, పలికల వారి వీధి, దొండపర్తి, విశాఖపట్న, ఆంధ్రప్రదేశ్ - 530016. **3. శ్రీ పలికల విశ్వనాథ్ (హామీదారు),** తండ్రి : పి. కాటరాజు, డి.నెం.46-6-2, పలికల వారి వీధి, దొండపర్తి, విశాఖపట్న, ఆంధ్రప్రదేశ్ - 530016.

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (5) & 8 (6) ప్రకారం నోటీసు**

దిగువ ఇవ్వబడిన షెడ్యూల్‌లో పూర్తిగా వివరించిన విధంగా బ్యాంకుకు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన సెక్యూర్డ్ ఆస్తులను ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల వ్యవధి ముగిసిన తరువాత ఏ తేదీనైనా పబ్లిక్ ఇ-వేలం ద్వారా విక్రయిస్తారని తెలియజేస్తున్నాము. బ్యాంక్ ఆస్తిని ఇ-వేలం ద్వారా వేలం వేయాలని నిర్ణయించుకున్నప్పుడు మీక ప్రత్యేక పబ్లిక్ ఇ-వేలం నోటీసు పంపబడుతుంది.

**ఆస్తి షెడ్యూలు**

**పార్ట్-1: హైపోథికేషన్‌లో ఉన్న ఆస్తి, స్టాక్స్, బుక్ డెట్స్, రావలసిన బకాయిలు, కంజుమబుల్ స్టోర్స్ యొక్క వివరములు:** హైపోథికేషన్‌లో ఉన్న అన్నీ ఆస్తులు అనగా స్టాక్స్, బుక్ డెట్స్, రావలసిన బకాయిలతో కూడిన కరెంట్ అస్సెట్స్.

**పార్ట్-2: స్థిరాస్తి షెడ్యూలు: స్థలం ఆస్తి షెడ్యూలు:** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్, విశాఖపట్నం (ఆర్.ఓ) పరిధిలో, రేసపువానిపాలెం గ్రామం, సర్వే నెం.34/4ఎ లోని సీతంపేట ఏరియా వద్ద 203 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి సేల్ డీడ్ నెం.3486/2023, తేది.17.04.2023 ప్రకారం శ్రీ పలికల విశ్వనాథ్, తండ్రి : పి. కాటరాజు గారి పేరున కలదు. **మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు:** కొవిరి పొల్లమ గారికి చెందిన ఆస్తి, **దక్షిణం :** ఉమ్మడి దారి, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** సి.సి. లేన్.

**ఫ్లాట్ నెం.జి-4 షెడ్యూలు:** విస్తీర్ణం 203 చ॥గ॥ల మొత్తంలో 12.5 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో గల క్రింది అంతస్తు నందు 400 చ॥అ॥లు (అన్నీ కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) విస్తీర్ణంతో, డోర్ నెం.50-65-23/2, జిఎఫ్-4, (ప్రాపర్టీ ట్యాక్స్ అసెస్మెంట్ నెం.1086113460, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.112413A017356620 తో గల ఫ్లాట్ నెం.జిఎఫ్-4. **ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం.జి-3, **దక్షిణం :** ఉమ్మడి దారి, **పడమర :** ఫ్లాట్ నెం.జి-5, **ఉత్తరం :** సి.సి. లేన్.

**ఫ్లాట్ నెం.జి-5 షెడ్యూలు:** విస్తీర్ణం 203 చ॥గ॥ల మొత్తంలో 12.5 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో గల క్రింది అంతస్తు నందు 400 చ॥అ॥లు (అన్నీ కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) విస్తీర్ణంతో, డోర్ నెం.50-65-23/2, జిఎఫ్-5, (ప్రాపర్టీ ట్యాక్స్ అసెస్మెంట్ నెం.1086113460, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.112413A017356621 తో గల ఫ్లాట్ నెం.జిఎఫ్-5. **ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం.జి-4, **దక్షిణం :** ఉమ్మడి దారి, **పడమర :** సి.సి. లేన్, **ఉత్తరం :** సి.సి. లేన్.

తేది: 30-09-2025 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

vsp - 11_vsp - 11.qxd 12/15/2025 11:40 PM Page 1






## జనవరి 21న పోలియో ఆదివారం ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి - జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి,(కలెక్టరేట్) డిసెంబర్ 15, ప్రభాతవార్త**

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం-2025లో భాగంగా జనవరి 21 ఆదివారం రోజున జిల్లావ్యాప్తంగా పోలియో ఆదివారం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమంకు సంబంధించి అధికారులతో కలిసి బ్యానర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయడం ద్వారా మాత్రమే పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించగలమని పేర్కొన్నారు. పోలియో వ్యాధి నుంచి పిల్లలను శాశ్వతంగా రక్షించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.పోలియో ఆదివారం రోజున జిల్లాలో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లలో, అలాగే ఇంటింటి సందర్శన ద్వారా అర్హులైన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎలాంటి అపోహలకు లోనుకాకుండా తల్లిదండ్రులు తమ పిల్లలను పోలియో బూత్‌లకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలని ఆమె కోరారు.పోలియో రహిత జిల్లాగా అనకాపల్లిని నిలబెట్టడం అందరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, వైద్య సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పిలుపునిచ్చారు. అలాగే డిసెంబర్ 22, 23 తేదీల్లో ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణరావు, అధికారులు పాల్గొన్నారు.

### లక్కవరం, షేకిల్‌పాలెం గ్రామాలలో పర్యటించిన ఎంపీపీ రాజాన శేషు



**ఎలమంచిలి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

మండలంలోని షేకిల్ పాలెం, లక్కవరం గ్రామాలలో ఎంపీపీ రాజాన శేషు పర్యటించారు. ఈ సందర్భంగా షేకిల్ పాలెం గ్రామంలో గ్రామ దేవత అయిన తలుపులమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సచివాలయం సందర్శించి సచివాలయ సిబ్బందితో గ్రామంలో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం సచివాలయంలో రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ ద్వారా సీడ్స్ పంపిణీ చేశారు. లక్కవరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పిల్లలకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బోధన తరగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం సోమినాయుడు, కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### ముగిసిన డివిజనల్ స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలు



**ఎలమంచిలి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

పట్టణంలోని గురజాడ అప్పారావు డిగ్రీ కళాశాల మైదానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న డివిజనల్ స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల్లో సోమవారం జరిగిన ఆఖరిపోరులో అనకాపల్లి జట్టుపై బుచ్చయ్యపేట మండలం జట్టు నాలుగు వికెట్స్ తేడాతో గెలుపొందిందని ఎస్జీటీ సెక్రటరీ కెఎం నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన జట్టుకు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు బి.వి సాయిబాబా, ఎం శ్రీనివాసరావు రాంబాబు, ఎంఈఓ 2 అరుణ్ కుమార్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఒత్తిడి తగ్గించి, ఏకాగ్రత పెంచడంలో క్రీడలు కీలకి పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయులు కూడా క్రీడా పోటీలు నిర్వహించడం శుభసూచక మని అన్నారు. మూడు రోజులపాటు క్రీడలను దిగ్గజంగా ముగించినందుకు మండల విద్యాశాఖ అధికారి అరుణ్ కుమార్, రాజశేఖర్, అంజాద్ అభినందించారు. గెలుపొందిన జట్టు అనకాపల్లిలో జరిగే నర్సీపట్నం డివిజన్లో గెలుపొందని జట్టుతో జిల్లా స్థాయిలో తడపడతాయని తెలిపారు.

### పంచాయతీల విభజనపై ఏకగ్రీవ తీర్మాణాలు



**మాకవరపాలెం, డిసెంబర్15, ప్రభాతవార్త**

తామరం, రాచపల్లి పంచాయతీలలో జరిగిన గ్రామసభలో విభజనకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ మేరకు మండలంలోని తామరం పంచాయతీలో సర్పంచ్ గొంతెన చెల్లారత్నం అధ్యక్షతన జరిగిన గ్రామసభలో రాచపల్లి సెంటర్ విడిపోయేందుకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనేక్ నిర్వాసిత గ్రామం కొత్తపాలెం రాచపల్లి సెంటర్ కలిపి నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది. కాగా కొత్తపాలెం ఒకే పంచాయతీ కావాలంటూ అక్కడ కొంతమంది ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా రాచపల్లిలో స్థానిక సర్పంచ్ రుత్తల సీతారాముడు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో శివారు గ్రామమైన ఎరకన్నపాలెం, ధర్మవరం ఒకే పంచాయతీగా ఏర్పడేందుకు గ్రామ సభలో ఏకగ్రీవ తీర్మానం ఆమోదించడం జరిగింది.కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు ఆర్ వై పాత్రుడు, మాజీ సర్పంచ్ పెట్ల భద్రాచలం, గ్రామ పెద్దలు రుత్తల భోగీపాత్రుడు,రుత్తల వెంకటేశ్వరరావు(జమిందార్) పంచాయతీ కార్యదర్శి సంతోష్ ప్రజలు పాల్గొన్నారు.

### నర్సీపట్నంతాళ్లపాలెం రహదారికి మరమ్మతులు



**మాకవరపాలెం డిసెంబర్ 15 ప్రభాతవార్త**

నర్సీపట్నంతాళ్లపాలెం ప్రధాని రహదారి గోతులు పూడ్చే పని శరవేగంగా సాగుతుంది. ఈమేరకు గత వారం రోజులుగా రోడ్డు మరమ్మత్తులు జరుగుతుండగా మాకవరపాలెం మండలంలో శరవేగంగా పనులు జరుగుతున్నాయి. ఇది.సోమవారాల్లో చంద్రయ్యపాలెం, గంగవరం, కొండలఅగ్రహారం మీద ప్రధాన రహదారిలో పడిన గుంతలను ఆర్ అండ్ బి అధికారులు దగ్గరుండి మరీ పనులు చేపిస్తున్నారు. ప్రధాన రహదారిలో అక్కడక్కడ చిన్నపాటి రంధ్రాలు ఏర్పడినప్పటికీ గమనించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. రోడ్డు మరమ్మతులను ప్రాథమిక దశలోనే గుర్తించి శరవేగంగా చేపట్టాలని అయ్యన్న ఆదేశాల పట్ల పలువురు హర్షం వ్యక్తపరుస్తున్నారు.

### అమరజీవికి ఘన నివాళులు.!



**నక్కపల్లి, ప్రభాతవార్త**

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలోఅమరజీవి వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు తోపాటు వివిధ విభాగాలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### సిఐటియు మహాసభలు జయప్రదం చేయండి



**చోడవరం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

సిఐటియు ఆల్ ఇండియా 18వ మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు పిలుపునిచ్చింది.సోమవారం చోడవరంలో సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గూనూరు వరలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ వండేశ్వర్ మాట్లాడుతూ విశాఖపట్నంలో డిసెంబరు 31 నుండి జనవరి 4 వరకు జరుగు ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. జనవరి 4న లక్షలాది మందితో బీచ్ రోడ్ లో మహార్యాలీ జరుగుతుందని, ఈ ర్యాలీను కార్మికులందరూ హాజరయ్యి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఈశ్వరమ్మ, సత్యవతి, శానిటేషన్ నుండి దేవి, ఆటో కార్మికులు చిరంజీవి, రమణ, ఈశ్వరరావు, శ్రీను, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### అమరజీవి పొట్టి శ్రీరాములు నీ మరిచిన నేతలు,మేధావులు



**ఎలమంచిలి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

పట్టణంలోని మెయిన్ రోడ్డు కూరగాయల మార్కెట్ జంక్షన్ ఏర్పాటుచేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి కనీసం దండ వేసి నివాళులర్పించేందుకు నాయకులు కానీ మేధావులు గానీ సమయం లేకపోవడం శోచనీయం. తెలుగు రాష్ట్ర సాధనకై ఎంతో శ్రమించిన పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని కూడా జరపకపోవడం పలువురు విమర్శిస్తున్నారు. స్థానిక ఆర్యవైశ్య సంఘ నాయకులు కూడా వర్ధంతి కార్యక్రమాన్ని జరగకపోవడం శోచనీయమని ఏదైనా సమస్య వస్తే ధర్నాలు రాస్తారోకోలు చేస్తారు గాని ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం శ్రమించిన పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని మరిచిపోవడం ఏమిటి అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

### ప్రజా ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ ఆదేశాలు.!

**అనకాపల్లి/ నక్కపల్లి, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పలువురు ఫిర్యాదుదారుల నుంచి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు బాధ్యులైన ఇన్స్పెక్టర్లు వద్దకు 50 ఫిర్యాదులు చేరాయి . ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్లు మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదు లలో ఎక్కువగా భూ తగాదాలు, కుటుంబ కలహాలు, మోసపూరిత వ్యవహారాలు తదితర సమస్యలపై వచ్చాయని చెప్పారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్లు సంబంధిత అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించి వారం రోజులలోపు విచారణ పూర్తిచేసి, తగిన చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. చేపట్టిన చర్యలపై వివరణాత్మక నివేదికలను జిల్లా పోలీసు కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలని స్పష్టం చేశారు. అనంతరం ఫిర్యాదు దారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న అధికారులు మాట్లాడుతూ ప్రజలకు వేగవంతమైన, న్యాయబద్ధమైన సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన బాధ్యత. ప్రజా సమస్యలను పారదర్శకంగా, చట్టబద్ధంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని వచ్చిన ఫిర్యాదారులకు తెలిపారు.

### కోటి సంతకాల పుస్తకాలను కేంద్ర కార్యాలయానికి తరలింపు

**చోడవరం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



రాష్ట్రంలో మెడికల్ కాలేజీ లు ప్రైవేటీకరణ కు నిరసనగా గత రెండు నెలలుగా వైఎస్ఆర్సి పి వ్యతిరేక పోరాటం నిర్వహిస్తూ కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టింది. ఆ సంతకాలను ఇటీవల నియోజక వర్గాల భారీగా జిల్లా కార్యాల యాలకు తరలించగా వాటిని సోమవారం అనకాపల్లి జిల్లాకు సంబంధించిన సంతకాల పుస్తకాలను వైఎస్ఆర్సి పి కేంద్ర కార్యాలయానికి పార్టీ కార్యకర్తలు నాయకులు సమక్షంలో తరలించారు. అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సి పి అధ్యక్షులు, మాజీ మంత్రి చోడవరం నియోజకవర్గం సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ సారద్యంలో వీటిని తరలించారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం వారి విద్యార్థుల సౌకర్యార్థం నాటి జగన్ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను నిర్మిస్తే ఈ కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటుపరం చేసేందుకు కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. పేదల ఆస్తులు పేదలకు చెందాలని ఎట్టి పరిస్థితుల్లోనూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కి తాము అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్తిగా సహకరించిన జిల్లా ప్రజలకు పార్టీ నాయకులు కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ పార్టీ ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.

### నాదెండ్ల మనోహర్ ను కలిసిన జనసేన ఇన్ఛార్జ్ సూర్యచంద్ర

**నర్సీపట్నం,డిసెంబర్ 15,ప్రభాతవార్త**



జనసేన నేత రాష్ట్ర పౌరసరఫరాలశాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌ను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరిలో జరిగిన రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కల్యాణం శివ శ్రీనివాస్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సూర్యచంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. అంతకు ముందు రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కల్యాణం శివ శ్రీనివాస్‌ను కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంచాడ హరినాథ్, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ,గొలుగొండ యూత్ అధ్యక్షులు వాసం వెంకటేష్ పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు ధర్నా

**నర్సీపట్నం,డిసెంబర్ 15,ప్రభాతవార్త**




నర్సీపట్నం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని ఆర్డీవో కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ గత సమ్మె కాలం ఒప్పందంలో భాగంగా 12వ పిఆర్సి కమిటీని వేసి వేతనాలు పెంచాలని, రిటైర్మెంట్ వయసు 62 ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్, అలాగే మరణించిన వారి స్థానంలో కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని, కోవిడ్, బదిలీ కార్మికులకు భవిష్యత్తులో భర్తీ చేయు ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలని, అలాగే జనాభా తగిన మోతాదులో కార్మికులను నియమించి పని భారం తగ్గించాలని కోరారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈరెల్లి చిరంజీవి, డి.శివ, యూనియన్ నాయకులు ఎం.బాబురావు, సంపత్, దుర్గ రవి తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ పంచాయతీల అభివృద్ధిపై.. మాస్టర్ ప్లాన్

**గొలుగొండ డిసెంబర్ 15, ప్రభాతవార్త**



గ్రామ పంచాయితీల్లో మౌలిక వసతులు కల్పన అభివృద్ధి ప్రణాళికపై మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు మండల పరిషత్ కార్యాలయంలో ఐఐటీ కరకపూర్ బృందం సోమవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామం మాస్టర్ ప్లాన్ నిమిత్తం ముఖ్య అతిథులుగా డాక్టర్ తారకనాథ్ మజుందర్, డాక్టర్ గార దాస్ మహాపాత్ర టీమ్ పాల్గొన్నారు. ఐఐటి కరకపూర్ నుంచి వచ్చి మన గ్రామానికి మౌలిక సదుపాయాలు ప్రస్తుత పరిస్థితులు, అవసరాలను అనుగుణంగా పంచాయతీ కార్యదర్శుల అభిప్రాయాలను సేకరించారు. అందుబాటులో ఉన్న మౌలిక వసతులు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రూపొందించే వసతులపై చర్చించారు. అన్ని గ్రామాలు అన్ని రంగాలలోమౌలికంగా అభివృద్ధి చెందడానికి మాస్టర్ ప్లాన్ తయారుచేసి ప్రభుత్వానికి నివేదిక అందిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కోలుప్రోలు శ్రీనివాసరావు, సర్పంచులు, గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

### వైసీపీ శ్రేణుల భారీ ర్యాలీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట నియోజక వర్గం నక్కపల్లి నుంచి కార్లతో అనకాపల్లి జిల్లా కేంద్ర కార్యాలయానికి రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు సారథ్యంలో కార్యాలయానికి వైసీపీ శ్రేణులు భారీ ర్యాలీగా బయలుదేరారు. నక్కపల్లిలో రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోసల కాసులమ్మ, అయినంపూడి బంగార్రాజు,పార్టీ నాయకులు వెలగా ఈశ్వర రావు, పొడగట్ల పాపారావు, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సూరకాసుల గోవిందు ,ఉప సర్పంచ్ వీసం రాజు ,కొల్నాటి బుజ్జి, పొడగట్ల వెంకటేశ్వరరావు, గంట తిరుపతిరావు, గొర్ల గోవిందు, తల్లా భార్గవ్, సాదిరెడ్డి శ్రీను,ఎల్లెటి సత్యనారాయణ, గొడుగులు బంగార్రాజు, ముద్ద శ్రీను,వంకకృష్ణ, దండు బల రామరాజు, కొప్పిశెట్టి హరిబాబు, కొల్లాటి దుర్గాప్రసాద్, సురేష్ రాజు,శీను, ఏ .కొండబాబు ఉన్నారు.

### పి.జి.ఆర్.ఎస్. అర్జీలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**: జిల్లా కలెక్టరు విజయ కిష్ణన్**



**అనకాపల్లి/ నక్కపల్లి, ప్రభాతవార్త**

జిల్లా నలుమూలల నుంచి ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ప్రతిష్టంగా నిర్వహిస్తున్న పి.జి.ఆర్.ఎస్. అర్జీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, పెండింగు లేకుండా అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టరు విజయ కిష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో జిల్లా విజయ కిష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావులు సమస్యలతో వచ్చిన ప్రజలను ఆప్యాయతగా పలకరించి వారి సమస్యలు క్షుణ్ణంగా తెలుసుకొని వారి వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై వెంటనే చర్యలు తీసుకొని, పరిష్కరించాలన్నారు. డివిజను, మండల స్థాయిలో నిర్వహించే పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని ఆన్లైన్ చేసి, రశీదు అందించాలని తెలిపారు. అదికారులు అర్జీకి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలని, అర్జీదారునితో స్వయంగా మాట్లాడాలన్నారు. అర్జీలు పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలని, అర్జీలకు పరిష్కారం చూపడమేకాకుండా, పరిష్కారం కాని ధరఖాస్తులకు వివరంగా సమాధానం తెలియజేయుట ద్వారా ఐ.వి.ఆర్.ఎస్. లో ప్రజాభిప్రాయం సంతృప్తికరంగా వచ్చే విధంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### చిన్నారులకు ఆంగ్లభాషాపరిజ్ఞానం పోటీలు..

**నక్కపల్లి, ప్రభాతవార్త**



విద్యా సంస్కరణలులో భాగంగా ప్రాధమిక ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఆంగ్లభాషా నైపుణ్యాన్ని మరింత మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర విద్యా పరిశోధక సంస్థ ఆదేశాలమేరుకు ( ఆంగ్లభాషా పఠన,లేఖన నైపుణ్యం) పోటీలను స్థానిక బాలికోన్నతపాఠశాలలో హెచ్.ఎమ్.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ పోటీలకు సమన్వయకర్తగా చినదొడ్డిగల్లు స్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎమ్.వి బాలాజీ వ్యవహరించారు.ఈ పోటీలకు పర్యవేక్షకులుగా మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్, మండల అదనపు విద్యాశాఖాధికారి రుత్తల నాగన్నదొర లు వ్యవహరించారు. ఈ సందర్భంగా మండలవిద్యాశాఖాధికారికే .నరేష్ మాట్లాడుతూ మండలంలో 12 ఉన్నతపాఠశాలలనుండి 6 వ తరగతి నుండి 10 వ తరగతివరకు చదువుతున్న 60 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు .ఐదుగురు ని విజేతలుగా ప్రకటించి జిల్లాస్థాయికి ఎంపికచేశామన్నారు . ఆరిపాక కార్తికేయ( వేంపాడు),కే.మోక్షిత్(రమణయ్యపేట),ఎమ్.యామినీదేవి (వేంపాడు),ఆర్.అపరంజి( గొడిచర్ల, కే.నందినీలక్ష్మి(చినదొడ్డిగల్లు) చిన్నారులు విజేతలుగా నిలిచారని ఆర్.నాగన్నదొర లు తెలియజేశారు. న్యాయనిర్ణేతలుగా వై.వి రమణ,నాగేశ్వరరావు,శివప్రసాద్, నీలకంఠకుమార్, జాస్మిన్,ప్రియదర్శిని,భవ్య లు వ్యవహరించారు.

### పెదగుమ్ములూరు పాఠశాలలో పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం

**ఎస్.రాయవరం, ప్రభాతవార్త**



1952 డిసెంబర్ 15వ తేదీన అమర వీరుడైన స్వర్గీయ పొట్టిశ్రీరాములు త్యాగాన్ని స్మరించుకుంటూ పెద్దగుమ్ము లూరు హైస్కూల్ నందు సోమవారం వారి ఆత్మహర్పణ దినోత్సవం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని సుధా మాధురి మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు చేయాలని కోరుతూ 1952 అక్టోబర్ 19న నిరాహార దీక్ష ప్రారంభించి 58 రోజులు పాటు కొనసాగించారు1952 డిసెంబర్ 15 న రాత్రి 11.30 గంటలకు మద్రాసులో తుది శ్వాస విడిచారు. ఆయన త్యాగం ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని అందుకే వారిని అమరజీవి అని సంబోధిస్తారని సుధా మాధురి తెలియజేశారు. సమాజం వారి త్యాగాన్ని ఎన్నడూ మరిచిపోకూడదని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### నేటి నుంచి ధనుర్మాస పూజ మహోత్సవాలు



**ఎస్.రాయవరం ప్రభాతవార్త**

ఎస్.రాయవరం శ్రీశ్రీశ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీవైభవ వెంకటేశ్వరస్వామి వారి ఆలయం వద్ద ఈ నెల 16 నుంచి ధనుర్మాస పూజా మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు కేకే. కళ్యాణ చక్రవర్తి తెలిపారు. 16వ తేదీ సాయంత్రం 5. 27 నిమిషాలకు ధనుర్మాస వ్రతము ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రతీ రోజు గోత్రనామాలతో ధనుర్మాస పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 30న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 3 గంటలకు స్వామి వారి ఆరాధన సేవా కాలం, 5 గంటలకు ఉత్తర ద్వార దర్శనంతో పాటు విశేష పూజలు నిర్వహిస్తారన్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు స్వామి వారి ఊరేగింపు ఉంటుందన్నారు. జనవరి 1వ తేదీ స్వామివారికి విశేష అలంకరణ, పూజా కార్యక్రమాలు, 11న విశేష పాశురం కూడారై పాశురం 108 కప్పులతో స్వామివారికి, అమ్మవారికి పాయసం నివేదన జరుగుతుందన్నారు. 14వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు శ్రీగోదారంగనాధుల కల్యాణం జరుగుతుందని, సాయంత్రం 5 గంటలకు శ్రీగోదారంగనాధుల ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. ఈ మహోత్సవాలలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందుతారని అయన కోరారు.

### కంబాల జోగులు ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణుల భారీ ర్యాలీ

**ఎస్.రాయవరం ప్రభాతవార్త**

పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గం అడ్డురోడ్డు వద్ద ఉన్న మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ కంబాల జోగులు కార్యాలయం నుంచి జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ గుడివాడ అమర్నాథ్ గారి కార్యాలయానికి వైసీపీ శ్రేణులు భారీ ర్యాలీగా బయలుదేరారు. ఈ ర్యాలీకి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ కంబాల జోగులు జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 140 కార్లతో నిర్వహించిన ఈ ర్యాలీలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి, నర్సీపట్నం నియోజకవర్గాల పరిశీలకులు చిక్కాల రామారావు పాల్గొన్నారు. అలాగే నాలుగు మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, రాష్ట్ర అనుబంధ విభాగాల సభ్యులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

### ఎస్.రాయవరం మండలంలో పారిశుధ్య పనులపై డిప్యూటీ ఎంపీడీఓ తనిఖీ

**ఎస్.రాయవరం ప్రభాతవార్త**




ఎస్. రాయవరం మండలంలోని పెట్టు గొల్లపల్లి, రామయ్యపట్నం, ధర్మవరం, ఎస్.రాయవరం గ్రామ పంచాయతీలలో జరుగుతున్న పారిశుధ్య పనులను డిప్యూటీ ఎంపీడీఓ బంగారు సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి గ్రామ పంచాయతీలో తడి, పొడి చెత్తలను వేరు చేసి సంపద తయారీ కేంద్రాలకు తరలించి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంపద తయారీ కేంద్రాల పనితీరును పర్యవేక్షించేందుకు ఈ నెల చివరి వారంలో అమరావతి నుంచి ప్రత్యేక బృందాలు రానున్నట్లు తెలిపారు. అందువల్ల అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

16-12 pg 9.qxd:16-12 pg 9.qxd 1/1/02 7:57 AM Page 1






# గిరిజన గ్రామాల్లో వైద్య సేవలు అందిస్తూ..

పేద కుటుంబం. భర్త చనిపోయాడు, చేతిలో చంటిబిడ్డ. అయినా బిడ్డని తీర్చిదిద్దారు... నర్సమ్మ ఆమె కష్టం తన కుటుంబాన్నే బాగు చేయలేదు... జీవితాల్నీ మెరుగుపరుస్తోంది. కాబట్టే ప్రభుత్వ గుర్తింపూ పొందారామె. అంతలా చేశారంటే..

తెల్లవారడం ఆలస్యం... భుజానికి బ్యాగును తగిలించుకుని బయల్దేరతారు నర్సమ్మ. అడవుల్లో, పారే నీటిని దాటి చీరలోనే మైళ్ల దూరం నడుస్తారు. ఈమె ఆశ సామగ్రితో పల్లెలకు వెళతారు. అక్కడి భార్యాభర్తలను కూర్చోబెట్టి అవగాహన కల్పిస్తారు. దేనిమీదో తెలుసా... కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోమని. అది కూడా మగవాళ్ళని! బాగా చదువుకున్నవాళ్లే వెసక్టమీకి ఒప్పుకోరు. వంధత్వం వస్తుందని భావిస్తుంటారు. మారుమూల పల్లెల వాళ్లు ఊరుకుంటారా? అయినా ఆమె ప్రశాంతంగా, ఓపిగ్గా దాని గురించి వివరిస్తారు. 'ఇక్కడ కుటుంబ నియంత్రణ తెలియదు. పేద కుటుంబాలు, పెరిగే పిల్లల సంఖ్యతో మరింత పేదరికంలోకి కూరుకుపోతుంటారు. పోనీ అవగాహన ఉన్నా ఆడవాళ్లకే చేయిస్తుంటారు. తరవాత సరిగా విశ్రాంతి దొరక్క వాళ్లేమో బలహీనమవుతుంటారు. అదే మగవాళ్లది సులువైన ప్రక్రియ, సురక్షితం కూడా. ఇదే భార్యాభర్తలిద్దరికీ అర్థమయ్యేలా చెబుతుంటా' అంటారు నర్సమ్మ. ఒడిశా, కొరాపుట్ ఘాటీ మటీ అనే మారుమూల ప్రాంతం ఆమెది. బిడ్డకి నెలల వయసు ఉన్నప్పుడే భర్తని కోల్పోయారు. ఆదాయం లేదు, తనదీ అటవీ గ్రామమే... ఉపాధి అవకాశం లేదు. దీంతో ఆశా కార్యకర్తగా చేరారు నర్సమ్మ. ఇలాగైతే తనలాంటి వారికి ఆమె రక్షను కల్పించడంతోపాటు ప్రభుత్వ పథకాల గురించీ అవగాహన కల్పించొచ్చు అనుకున్నారు. తన విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ... కొడుకుని చదివించారు. ప్రస్తుతం అతను అమెరికాలో ఉన్నత చదువులు చదువుతున్నాడు. 'ఎవరో వచ్చి సాయపడరు, నాకోసం, నా బిడ్డకోసం నేనే పోరాటం చేయాలి అనుకున్నా. అయితే నా పని ఇతరులకీ సాయపడటం ఆనందంగా ఉంది' అనే నర్సమ్మ కోరాపుట్ గిరిజన గ్రామాల్లో వైద్య సేవలు అందించడమే కాదు, 25 మంది వెసక్టమీ చేయించుకునేలా ప్రోత్సహించారు. దానికి వాళ్లకి రూ. 2వేలు కూడా ఇస్తోంది. వాళ్లని ఒప్పించినందుకు నాకూ రూ.450 వస్తాయి. అయితే ఇక్కడ నేను డబ్బుల కోసం చేయను. దీన్నో బాధ్యతగా నిర్వర్తిస్తా'నని నర్సమ్మ తాజాగా ప్రభుత్వం నుంచి పురస్కారాన్ని పొందారు. 'మామూలు వాళ్ల కంటే గిరిజనులతో మాట్లాడటం, వాళ్లని ఒప్పించడమే కష్టం. అయినా ఓపికగా, తనపై నమ్మకం కలిగేలా చేసుకుని మరీ నర్సమ్మ వాళ్లని వెసక్టమీ దిశగా ప్రోత్సహిస్తున్నారన్న కితాబులూ అందుకున్నారామె. ఆమె ప్రయాణం స్ఫూర్తిదాయకమేగా మరి!



# ఆకలేస్తోందా ఒక్క క్షణం ..

నాజూగ్గా ఉండే స్నేహితురాల్ని చూసినప్పుడల్లా... నేనూ తగ్గితే బావుణ్ను అనుకోకుండా ఉండలేం. నచ్చిన డ్రెస్... మన సైజులో దొరకనప్పుడు కలిగే బాధను వర్ణించడమూ కష్టమే. దీనంతటికీ కారణం అధికబరువే అది తిండితో ముడిపడి ఉంటే... నియంత్రించుకోవడం కాస్త కష్టమైన విషయమే. అలాంటప్పుడు ఈ చిట్కాలు పాటించండి.

- డైట్ నియంత్రణ కోసమంటూ... ఉదయాన్నే తినాల్సిన అల్పాహారాన్ని మాత్రం దాటేయొద్దు. ఎందుకంటే, రోజువారీ అవసరమయ్యే మీ శక్తికి కీలక విటమిన్లు, ఇతర పోషకాలను ఇదే అందిస్తుంది. అంతేకాదు, టిఫిన్ తినకపోవడం వల్ల... మధ్యాహ్నం ఎక్కువ కెలోరీలు, స్వీట్స్ ఎక్కువగా తీసుకునే ప్రమాదం ఉంది.



- లో కెలోరీలు, హై ఫైబర్ ఫుడ్స్ తీసుకోవాలి. ముఖ్యంగా బియ్యం, చపాతీ, స్వీట్స్, ఫైలూ వంటివి తగ్గించాలి. బెండకాయ, వంకాయ, క్యాబేజీ, బత్తాయి, దానిమ్మ, మొలకెత్తిన గింజలు, గుడ్డులోని తెల్లసొన, లోఫ్యాట్ పాల ఉత్పత్తులను చేర్చుకోవాలి.
- కంటికి తక్కువగా కనిపించినప్పుడు కాస్త ఎక్కువ తినే ప్రమాదం ఉంది. అందుకే వీలైనంత చిన్న ప్లేట్లలో తినడానికి ప్రయత్నించండి. ఒకేసారి పెద్ద మొత్తంలో కాకుండా కొద్దికొద్దిగా తినండి. ఇందులో అన్ని పోషక రకాలూ అందేలా ఆహారపదార్థాల ఎంపిక ఉంటే మరింత మంచిది
- ఆకలితో సంబంధం లేకుండా తరచూ జంక్‌ఫుడ్, స్వీట్లు వంటివి తినే అలవటుందా? అయితే, అలా అనిపించినప్పుడు ఓ గ్లాసు గోరువెచ్చని నీళ్లను తాగడం, పండ్లూ, నట్స్ వంటివి తీసుకోవడం చేస్తే ఆ ప్రయత్నం మానుకుంటారు. ఇక, కొన్నిసార్లు శరీరం డీ హైడ్రేషన్‌కి గురయినప్పుడు కూడా తినాలన్న కోరిక కలుగుతుంది. దాన్ని నివారించడానికి తగినన్ని నీళ్లు తాగడం తప్పనిసరి.

## తిరుప్పావై
## 1వ పాశురము



మార్గళిత్తింగల్ మదినిఖైన్ద
నన్నాళాళ్,
నీరాడ ప్పోదువీర్ పోదుమినో
నేరిళైయీర్
శీర్‌మల్‌గుమ్ ఆయ్‌ప్పాడి నెల్వ
చ్చిఱుమీర్ కాళ్
కూర్‌వేల్ కొడున్దొళిలన్
నన్దకోవన్ కుమరన్
ఏరార్‌నద కణ్ణి యశోదై యిళం
శింగమ్
కార్‌మేని చ్చెంగణ్ కదిర్
మతియమ్బోల్ ముకత్తాన్
నారాయణనే నమక్కే
పఱైతరువాన్
పారోర్ పుగళ ప్పడిన్దేలో
రెమ్బావాయ్

భగవంతుని పొందదలచిన వెంటనే అనుకూలమైన మార్గశీర్షమాసము లభించినదే ! పైగా నిండు చంద్రుడు చల్లని కాంతులీను మంచిరోజులు! కృష్ణ విరహము తీర, వ్రత మాడదలచినవారందరూ విచ్చేయుడు. సుందరాభరణ ధారిణులై, గో సంపద, గోవింద గుణ సంపదలు అనుక్షణము పెరుగుచుండెడి గోకులమందు ఆ సంపదలతో తులతూగు బాలికలారా! ఇట్లు చేయబోవు మనకు, వాడియైన బల్లెమును దాల్చి సుతుని రక్షించుటకు హింసలు కూడ చేయ వెనుకాడని నందగోపుని యొక్క నమ్రుడైన పుత్రుడు, సౌందర్యముతో విప్పారిన కళ్ళారగాంచు యశోదమకు సింహకిశోరమునైన నల్లని మేఘము వంటి మేను, ఎఱ్ఱతామరల వంటి నేత్రములు, ప్రియులకు చల్లని చంద్రుని వలె, శత్రువులకు తీక్షసూర్యుని వలె తోచు దివ్యముఖమండలము గల నారాయణుడే, అతనినే తప్ప ఇతరము కోరని మనకే పఱై అను పేరు కల ఒక వాద్యవిశేషమును (వాయుంచునది) అనుగ్రహించును. ఇది కని లోకులందరునూ సంతోషించునట్లుగ ఈ వ్రతమునాచరింతము రండి!

# ప్రమాద తీవ్రతను తగ్గిస్తుందట !



ఉదయం నిద్రలేచి మంచం మీద నుంచి పాదం కింద పెట్టాలంటేనే భయం. అరికాలు, మడమ విపరీతమైన నొప్పితో జివ్వుమంటుంది. రెండు మూడు గంటలు విలవిల్లాడుతుంది ప్రాణం. దీనికి కారణం ప్లాంటార్ ఫాషియాటిస్, శీతకాలంలో మహిళల్లో ఎక్కువగా కనిపించే సమస్య ఎక్కువసేపు నిల్చొని పనులు చేసే వాళ్లని, వయసు మళ్లిన వాళ్లని వేధిస్తుంటుంది. దీనికి 'ఆషీయూ' జపనీయుల విధానం పరిష్కారమంటున్నారు నిపుణులు. అదేనండి పుట్బాత్... రోజ రాత్రుళ్లు గోరువెచ్చని నీటిలో ఉప్పు, ఎప్సమ్ సాల్ట్ వేసుకుని, 15-20 నిమిషాలు పాదాలు ఉంచమంటున్నారు. దీనివల్ల రక్తప్రసరణ మెరుగై ప్లాంటార్ ఫాషియాటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. సమస్య ఎక్కువగా ఉంటే ఉదయం లేచాక కూడా ఇది చేయొచ్చు. దీనివల్ల బీపీ, ఒత్తిడీ నియంత్రణలో ఉంటాయట. ఈ విధానంలో కార్డియో వాస్కులర్ వ్యాధులు ప్రమాదకరం అని నిపుణులు అంటున్నారు. ప్రయత్నించి చూడండి మరి!

# స్టీల్ సింక్ శుభ్రం చేయాలంటే !



**వాడకాన్ని బట్టి..** మనం రోజూ గిన్నెలు శుభ్రం చేసినప్పుడు, కాయగూరలు కడిగినప్పుడు.. ఎం సింక్‌లో కూడా ఉండిపోవడానికి అవకాశం ఉంటుంది. అందుకే సింకి కూడా శుభ్రం చేసుకుంటూ ఉండాలి. సింక్ వాడకాన్ని బట్టి ఎన్ని రోజులకోసారి చేసుకోవాలి నిర్ణయించుకోవాలి.

**శుభ్రం చేద్దామిలా..!** రసాయనాలతో కూడిన లిక్విడ్వాష్, డిటర్జెంట్లు ఉపయోగించి సింక్ షట్ దాని నాణ్యత దెబ్బతింటుంది. అందుకే సహజసిద్ధంగా తయారుచేసిన పదా చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలి. ఇంట్లోనే ఉండే బేకింగ్ సోడా, వెనిగర్, నిమ్మ తొక్కలు, ఆలివ్ నూనె.. మొదలైనవి ఉపయోగించి సింక్‌లో సులభంగా క్లీన్ ముందుగా సింక్‌లో ఎలాంటి చెత్త లేకుండా చూసుకోవాలి. ఇప్పుడు కొద్దిగా ఒక మెత్తటి స్పాంజ్ సాయంతో సింక్ అంతా వ్యాపించేలా బాగా రుద్ది, కడగాలి. తర్వాత నీటితో శుభ్రం చేసి నిమ్మ లేదా నారింజ తొక్కలతో మెల్లగా రుద్దాలి. ఇలా చేయడం వల్ల సింక్ నుంచి దుర్వాసన రాకుండా, తాజాగా ఎప్పటికీ కొత్తదానిలా మెరిసి పోతూ ఉంటుంది. మళ్లీ నీళ్లతో శుభ్రం చేసి, తర్వాత మెత్తని వస్త్రంపై ఆలివ్నూనె వేసి సింక్ మొత్తం తుడవాలి.

**ఈ జాగ్రత్తలు కూడా:**

- సింక్‌లో బ్లీచ్, క్లోరిన్ వంటి పదార్థాలను ఎక్కువ సమయం ఉంచకూడదు. అలా ఉంచడం వల్ల మెరుపు తగ్గే అవకాశం లేకపోలేదు.
- స్టీల్ లేదా ఐరన్ స్క్రబ్స్ ఉపయోగించడం వల్ల గీతలు పడతాయి. కాబట్టి వాటిని వాడకపోవడమే మంచిది.
- గిన్నెలు వేసేటప్పుడు వాష్ చేసేటప్పుడు.. నెమ్మదిగా పని చేసుకోవాలి.
- ఉపయోగించిన ప్రతి సారీ నీళ్ల నిల్వ ఉండిపోకుండా చూసుకోవాలి. ఎప్పటికప్పుడు వేడినీళ్లలో మైల్డ్ సోప్ కలిపి వాటితో ఇంక్‌ని శుభ్రం చేయాలి.

# ముగ్గులకు ఆహ్వానం



ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

- గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
- ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
- మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
- ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
- ముగ్గులు క్లీయర్‌గా, రంగు లతో కనిపించాలి.
- మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80. Gmail: cheli@vaartha.com

**కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు**

# 'నువ్వు నాకు నచ్చావ్' రీ రిలీజ్ కి సిద్ధం



ప్రేక్షకులకు విందు భోజనం తిన్నంత ఆత్మ సంతృప్తి. ఇప్పటికి చాలా సార్లు ఈ చిత్రాన్ని వీక్షించినా కూడా ఇంకా బోర్ కొట్టనంత రిపీట్ వేల్యూ ఉన్న కంటెంట్ ఇది. అందుకే 2026 కొత్త సంవత్సరాన్ని ఈ సినిమాతో చిల్ కావడానికి పూర్తి సాంకేతిక హంగులతో 4 కె లో రీ రిలీజ్‌కి సిద్ధం అయ్యింది. ఈ సినిమా అప్పట్లో విదేశాల్లో పూర్తి స్థాయిలో రిలీజ్ కాలేదు. ఆ లోటుని తీర్చడం కోసం కూడా ఈ సినిమా జనవరి 1 న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమా తీస్తున్నప్పుడే నిర్మాత 'స్రవంతి' రవికిశోర్ ఇది ఒక గొప్ప సినిమా అవుతుందనే నమ్మకంతోనే ఉన్నారు. విక్టరీ వెంకటేష్ ని సరికొత్త పంథాలో ఆవిష్కరించిన సినిమా ఇది. 'నువ్వే కావాలి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత విజయ భాస్కర్ త్రివిక్రమ్ ఫుల్ జోష్ తో చేసిన సినిమా ఇది. అప్పటికే త్రివిక్రమ్‌కి 'మాటల మాంత్రికుడు' అనే ఇమేజ్ వచ్చేసింది. ఇప్పటకీ ఈ సినిమాలోని డైలాగ్స్ మార్మోగుతూనే ఉన్నాయి. నిర్మాత 'స్రవంతి' రవికిశోర్ మాట్లాడుతూ తెలుగు సినిమా చరిత్రలో ఓ మైలురాయి అయిన"నువ్వు నాకు నచ్చావ్" ఇప్పుడు 4కె లో తిరిగి థియేటర్లలోకి వస్తోంది. ఇది కేవలం రీరిలీజ్ కాదు. జనవరి 1, 2026 - కొత్త సంవత్సరాన్ని కుటుంబంతో కలిసి నవ్వులు పూయిస్తూ ప్రారంభించడానికి ఇదే సరైన సమయం

# 'పతంగ్' ట్రైలర్ ఆవిష్కరణ



ప్రతిష్ఠాత్మక సంస్థ సురేష్ ప్రొడక్షన్స్ డి.సురేష్ బాబు సమర్పణలో రూపొందుతున్న చిత్రం 'పతంగ్' పతంగుల పోటీతో రాబోతున్న ఈ యూత్‌ఫుల్ కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్' సినిమాటిక్ ఎలిమెంట్స్, రిషన్ సినిమాస్, మాన్‌సూన్ టేల్స్ సంస్థలు ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్న ఈ స్పోర్ట్స్ డ్రామా ఈ చిత్రానికి విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మకా,సురేష్ కొత్తింటి, నాని బండ్రెడ్డి నిర్మాతలు. ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రమ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. పాపులర్ దర్శకుడు నటుడు గౌతమ్ వాసుదేవ మీనన్, ప్రముఖ సింగర్, నటుడు ఎస్పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రల్లో కనిపించబోతున్నారు. డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను హైదరాబాద్‌లో జరిగిన ఓ భారీ ఈవెంట్‌లో ప్రముఖ దర్శకుడు దేవకట్టా విడుదల చేశారు. ఈసందర్భంగా దేవ కట్టా మాట్లాడుతూ ట్రైలర్ ఎంతోఎనర్జిటిక్, ఎంటర్‌టైనింగ్‌గా అనిపించింది. రమ్య ఈ సినిమాకు వన్ ఆఫ్ ద ప్రొడ్యూసర్ అవ్వడం హ్యాపీగా ఉంది. ఈ ప్రాజెక్ట్‌తో పాటు ఈ సినిమా హీరో ప్రణవ్ సరిగమప నుంచి తెలుసు. ఇదొక కొత్తరకమైన సినిమా. ఈ సినిమా చాలా కష్టపడి తీశారు.

## తెర

# 'రాజా సాబ్' మెలోడీ సాంగ్ రిలీజ్

ఈ నెల 17న విడుదల కానున్న ఫుల్ లిరికల్ సాంగ్



రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" నుంచి సెకండ్ సింగిల్ 'సహన సహన..' అప్డేట్ వచ్చేసింది. ఈ బ్యూటిఫుల్ మెలోడీ సాంగ్ ప్రోమోను ఈ రోజు రిలీజ్ చేశారు. 'సహన సహన..' ఫుల్ లిరికల్ సాంగ్ ను ఈ నెల 17న సాయంత్రం 6.35 నిమిషాలకు రిలీజ్ చేయబోతు న్నట్లు మేకర్స్ ప్రకటించారు. 'సహన సహన..' సాంగ్ లో ప్రభాస్ కలర్ ఫుల్ ట్రెడిషనల్ కాస్ట్యూమ్స్ తో అల్ట్రా స్టైలిష్ వైబ్ క్రియేట్ చేస్తున్నారు. ఈ సాంగ్‌ను మ్యూజిక్ సెన్సేషన్ తమన్ తన కెరీర్ బెస్ట్ మెలోడీగా కంపోజ్ చేశారు. ప్రభాస్, నిధి అగర్వాల్ లపై చిత్రీకరించిన 'సహన సహన..' పాటలో స్టన్నింగ్ లొకేషన్స్‌లో హైలైట్ గా నిలుస్తున్నాయి. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న "రాజా సాబ్" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. హారర్ కామెడీ జానర్ లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా "రాజా సాబ్"ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. "రాజా సాబ్" రిలీజ్ కోసం రెబల్ ఫ్యాన్స్‌తో పాటు వరల్డ్ వైడ్ ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ప్రేక్షకాభిమానుల హృదయాలలో శోభన్‌బాబుది శాశ్వత స్థానం




అయితే నన్ను ప్రోత్సహించింది దాసరి నారాయణరావు, నన్ను సినిమా రంగం లోనికి రమ్మని ఆహ్వానించింది శోభన్ బాబు. నా జీవితంలో ఈ ముగ్గురినీ ఎన్నటికీ మరచిపోలేను. శోభన్ బాబుతో నేను 'ముగ్గురు మిత్రులు' అనే చిత్రం కూడా తీశాను. క్రమశిక్షణకు ఆయన మారుపేరు. ఆయన నుంచి నాలాంటి వారెందరో స్ఫూర్తి పొందారు. మా బ్యానర్ లో తీసిన "అతడు" సినిమాలో ఓ ముఖ్య పాత్ర కోసం ఆయనకు బ్లాంక్ చెక్కు ఇచ్చి నటించమని కోరాను. కానీ ఆయన అంగీకరించలేదు. అందాల నటుడిగా నాకున్న పేరును అలానే కొనసాగించాలంటే ఇతర పాత్రలు ఏవీ చేయకూడ దని నిర్ణయించుకున్నట్టు అప్పట్లో నాకు చెప్పారు" అని అన్నారు. సురేష్ ప్రొడక్షన్స్ అధినేత, నిర్మాత డి.సురేష్ బాబు మాట్లాడుతూ, "1975లో విడుదలైన 'సోగ్గాడు' చిత్రం తమ సంస్థకు మంచి పేరును, డబ్బును తెచ్చిపెట్టింది. సౌండ్ కు సంబంధించి నేటి టెక్నాల జీని ఉపయో గించి ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేయబోతున్నాం. మా సంస్థ చిత్రాలను ఏఐలోకి మార్చే ప్రక్రియను కూడా కొనసాగిస్తున్నాం" అని చెప్పారు. నిర్మాత కైకాల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అప్పట్లో శోభన్ బాబుతో 'అడవి రాజా', 'ఇద్దరు దొంగలు' చిత్రాలను తాను తీశానని, క్లాస్ హీరోగా పేరున్న ఆయనతో మాస్ చిత్రాలను తీసి..హిట్ కొట్టానని చెప్పుకొచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో అట్లూరి పూర్ణ చంద్రరావు, కె.ఎస్.రామారావు, బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, రేలంగి నరసింహా రావు, రాశీ మూవీస్ నరసింహారావు, కె.మురళీమోహనరావు, మాజీ ఎమ్మెల్యే జేష్ట రమేష్ బాబు, అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి చైర్మన్ సుధాకర్ బాబు, కన్వీనర్ సాయి కామరాజు, పూడి శ్రీనివాస్, బి. బాలసుబ్రహ్మణ్యం, భట్టిప్రోలు శ్రీనివాస్ రావు, వీరప్రసాద్, విజయ్ కుర్రా రాంబాబు, తెలంగాణ శోభన్ బాబు అభిమానులు తదితరులు పాల్గొని, స్వర్ణోత్సవానికి ప్రేక్షకాభిమాను లందరూ హాజరై, విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

# అమ్మా.. నాకు ఆ అబ్బాయి కావాలి!!

ప్రముఖ మహిళా వ్యాపారవేత్త జి. శైలజా రెడ్డి నిర్మాతగా శివాల ప్రభాకర్ దర్శకత్వంలో!!.. తెలుగు చిత్రసీమలోకి మరో మహిళా నిర్మాత అరంగేట్రం చేస్తున్నారు. ఆమె పేరు "జి. శైలజా రెడ్డి". సీనియర్ దర్శకుడు శివాల ప్రభాకర్ దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రం పేరు "అమ్మా... నాకు ఆ అబ్బాయి కావాలి" జి.ఎస్.ఆర్. మూవీ మేకర్స్ పతాకంపై భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంతో యువ కిశోరం పవన్ మహావీర్ హీరోగా పరిచయమవుతున్నాడు. సుహాన మేఘశ్రీ హీరోయిన్లు. సీనియర్ నటులు సుమన్,రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రీలక్ష్మి శైలజ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు!! ఈ చిత్రం ప్రారంభోత్సవం హైదరాబాద్ లోని సారధి స్టూడియో లో అత్యంత ఘనంగా జరిగింది. హీరోహీరోయిన్లపై



చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి రచనా బాహుబలి వి.విజయేంద్రప్రసాద్ క్లాప్ కొట్టగా... నిర్మాతల మండలి అధ్యక్షులు కె.ఎల్.దామోదర్ ప్రసాద్, దర్శకుల

# 'మిస్టీరియస్' ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది

-జయ్ వల్లందాస్



రోహిత్ హీరోగా అబిద్ భూషణ్ పోలీస్ పాత్రలో నటించిన సినిమా 'మిస్టీరియస్'.రియా కపూర్ , మేఘనా రాజ్ పుత్ నటీనటులుగా మహి కోమటిరెడ్డి దర్శకత్వంలో అష్లీ క్రియేషన్స్ పై జయ్ వల్లందాస్ నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

ఈ సందర్భంగా మూవీ హైలైట్స్ ను ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో నిర్మాత జయ్ వల్లందాస్ తెలిపారు. నిర్మాత జయ్ వల్లందాస్ మాట్లాడుతూ మా 'మిస్టీరియస్' సినిమా ప్రమోషనల్ కంటెంట్ కు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది. నేను యూఎస్ లో ఉంటాను. సినిమా రంగం మీద ఆసక్తితో టాలీవుడ్ కు వచ్చాను. నా స్నేహితుడు మహి కోమటిరెడ్డిని దర్శకుడిని చేయాలనే సంకల్పంతో 'మిస్టీరియస్' చిత్రాన్ని నిర్మించాను. ఈ మూవీ స్టోరీ మహి చెప్పిన వెంటనే నాకు బాగా నచ్చింది. తొలి ప్రయత్నంలో ఒక కథా బలమున్న మంచి సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను నిర్మించడం సంతృప్తిగా ఉంది. మా మూవీ టైటిల్ బాగుందనే రెస్పాన్స్ వస్తోంది. మా సినిమాను ఈ నెల 12నే రిలీజ్ చేయాల్సి ఉంది. అయితే అఖండ 2 రిలీజ్ కారణంగా ఒక వారం ఆలస్యంగా ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. 150 థియేటర్స్‌కు పైగా గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాం.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం విజయవంతం చేయాలి



గరుగుబిల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

నాగూరూ గ్రామంలో రైతులకు రబీ పంటలు ఐన పెసర మినుము మొక్కజొన్న వేసవి పంట నువ్వులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విత్తన మోతాదు, విత్తే సమయం, ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యం అలాగే కత్తెర పురుగు యాజమాన్యం గురించి, డ్రోన్ టెక్నాలజీ, నానో ఎరువులు ఉపయోగాలు తెలియచేశారు.

## రేపటి నుంచి తోటపల్లిలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

**కార్యనిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ వెల్లడి ధనుర్మాస ఉత్సవాలు సందర్భంగా ప్రత్యేక పూజలు - వచ్చే ఏడాది జనవరి 14 వరకు ధనుర్మాస ఉత్సవాలు**

గరుగుబిల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త :



ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవారి ఆలయాల్లో ఈనెల 16వ తేదీ నుంచి ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ధనుర్మాస ఉత్సవాలను వచ్చే ఏడాది జనవరి 14వ తేదీ వరకు నిర్వహించనున్నా మని దేవస్థానం కార్య నిర్వ హణాధికారి బండ్లమూడి శ్రీనివాస్ ఆదివారం విలేకరులకు తెలిపారు. ధనుర్మాస ఉత్సవాలు సందర్భంగా నెలరోజులు పాటు శ్రీవెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మ వారి ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ తెలిపారు. శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు వివి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో తిరుప్పావై సేవలు, విశేష పూజలు, జరుగుతాయన్నారు. ప్రతీ రోజు శ్రీస్వామివారి తిరువీధి మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులు పాల్గొని శ్రీస్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## బాలికల విద్యకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత : ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



కురుపాం, డిసెంబర్ 15, ప్రభాతవార్త.

కూటమి ప్రభుత్వము బాలికల విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వం విప్,ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. సోమవారం కురుపాం నియోజవర్గ గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సర్వశిక్ష అభియాన్ నిధులతో నూతనంగా నిర్మించనున్న భవనానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలికల విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా రూ.1 కోటి 20 లక్షల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఏఎంసి చైర్పర్సన్ కడ్రక కళావతి, రాష్ట్ర మహిళా కార్యదర్శి బిడ్డిక పద్మావతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణ్, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, ఎంఈఓ చంద్రశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ శివరంజని, సర్వ శిక్ష అభియాన్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### జూనియర్ కళాశాలలో నూతన కంప్యూటర్ రూమ్ ప్రారంభోత్సవం

గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం అండ్ జూనియర్ కళాశాల వద్ద ఏడబ్లూ పి, బి నిధులు ద్వారా రూ. 18.50 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన కంప్యూటర్ రూమ్‌ను సోమవారం ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేశారు. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కడ్రక కళావతి, రాష్ట్ర కార్యదర్శి బిడ్డిక పద్మావతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చీపురుపల్లి శాసనసభ్యులు కళాను సత్కరించిన ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు

గరివిడి డిసెంబర్,15 ప్రభాతవార్త



చీపురుపల్లి శాసనసభ్యులు,టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకటరావుని గరివిడి వాసవి ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. వెస్ట్ గోదావరి జిల్లాలో గల వాసవి మాత పుణ్య క్షేత్రమైన పెనుగొండను వాసవి పెను గొండగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్చడం పట్ల కృతజ్ఞతగా టిడిపి పొలిట్ బ్యూరో కిమిడి కళా వెంకటరావుని ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు సత్కరించి టీడీపీ ప్రభుత్వంపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. కళా వెంకటరావు కృషిని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప నిర్ణయానికి గరివిడి ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. కళాను సత్కరించిన వారిలో జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షుడు వివిఎస్ఎస్ఎన్ గుప్తా, గరివిడి ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు దుర్గా సూర్యనారాయణ, దుర్గ బాబూరావు, అమరా సతీష్,చీమకుర్తి వెంకట రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజంలో తల్లితండ్రులు భాగస్వామ్యం కావాలి : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి



పార్వతీపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

జిల్లావ్యాప్తంగా ఈ నెల 21న పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టను న్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి అన్నారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 ఏళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయాలని కలెక్టర్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 99,507 మంది పిల్లలకు 905 బూతుల్లో పల్స్ పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. వీటితో పాటు మురికివాడలు, వలస కార్మిక ప్రాంతాలు, నిర్మాణ స్థలాలు, ఇటుక బట్టీలు వంటి ప్రాంతాలను కవర్ చేయడానికి 42 మొబైల్ బృందాలు పనిచేస్తాయని అన్నారు. ఏ కారణం వలన అయినా 21న పోలియో చుక్కలు వేయించుకోలేని పిల్లల కొరకు డిసెంబర్ 22, 23 తేదీల్లో ఇంటింటి సర్వే నిర్వహించ నున్నట్లు చెప్పారు. 9 మంది జిల్లా స్థాయి అధికారులు, ఆరోగ్యశాఖ అధికారుల బృందంతో పాటు 93 మంది ఆరోగ్య పర్యవేక్షకులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని వివరించారు. కావున ప్రతి తల్లి, తండ్రి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజంలో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న రాముకి సహాయం చేసిన రెడ్డి సత్యనారాయణ

బలిజిపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త



బలిజిపేట మండలం అరసాడ గ్రామంలో తూముల రాము గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని నా వంతు సహాయంగా అంటూ ముందుకు వచ్చిన తెలుగుదేశం యువ నాయకుడు రెడ్డి సత్యనారాయణ 10000 రూపాయలు విరాళంగా తూముల రాముకి అందజేశారు. అదేవిధంగా గ్రామంలో యువకులు కొంత విరాళంగా కొంత డబ్బును అందజేయడం జరిగింది. గ్రామంలో ఇదివరలో విధుల్లో ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది గ్రామాల్లో కష్టసుఖాల్లో వేదోడు వాదోడుగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోపరేటివ్ డైరెక్టర్ కల్లంపూడి సింహాచలనాయుడు కూరాకుల సంఘ నాయకుడు తూముల సోములు పాల్గొన్నారు.

## ఏబీవీపీ గోడపత్రిక విడుదల..



చీపురుపల్లి డిసెంబర్ 15 ప్రభాతవార్త

ఒంగోలులో జరగనున్న ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికను చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు సోమవారం నాడు విడుదల చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ ఆధ్వర్యంలో విడుదల చేశారు.విద్యార్థి శక్తిని చాటే ఈ మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే కళావెంకటరావు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సంపత్ కుమార్ ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు : మాజీ డీసీఎం

సాలూరు డిశంబర్ 15 ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్ర సాధనకై తన ప్రాణాలను అర్పించిన మహోన్నత వ్యక్తి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర అన్నారు. సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా మెయిన్ రోడ్డు కన్యకా పరమేశ్వరి టెంపుల్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసి 1952 డిసెంబర్ 15న మరణించారని స్పష్టం చేశారు. ఆయన మరణంతో ఉద్యమం ఊపందుకొని చివరకు ప్రత్యేక ఆంధ్ర ఏర్పాటు జరిగిందని అలాంటి మహాత్మ గాంధీ ఆశయాలు అయిన సత్యం ఇంకా అహింస మార్గంలో ఆయన జీవితం సాగించి అందరికీ రోల్ మోడల్ అయ్యారని కొనియాడారు.వైసీపీ టౌన్ ప్రెసిడెంట్ అప్పలనాయుడు,గిరి రఘు, పిడి రామకృష్ణ,శంకర్,ఐ వి ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత సిఐటియు 18వ మహాసభలు సందర్భంగా జెండా ఆవిష్కరణ

పాచిపెంట, డిశంబర్ 15 ప్రభాతవార్త



సిఐటియు పిలుపుమేరకు సిఐటియు జెండా ఆవిష్కరణలు పాచిపెంట మండలంలో పలుచోట్ల పాచి పెంట గొగాడవలస పాంచాలి ప్రాంతాలలో సిఐటియు జెండా ఆవిష్కరణలు చేశారు. గొగాడవలసలో శ్రామిక మహిళ జిల్లా నేత సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కే.పార్వతీదేవి సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు. పాచిపెంట మండల కేంద్రంలో సిఐటియు నాయకులు కొరాడ ఈశ్వరరావు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. శ్రామిక మహిళ నేత కే పార్వతీదేవి సిఐటియు నాయకులు కొరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు 18 అఖిలభారత మహాసభలు 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు పారిశ్రామికవాద కేంద్రమైన విశాఖపట్నంలో జరుగుతున్నాయన్నారు. సాలూరులో జ్యూట్ మిల్ చిన్నచిన్న పరిశ్రమలు మూతపడడం జిల్లాలో జీడి పరిశ్రమ పెడితే ఉపయోగమంటదని తెలియజేసిన దానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం వలన అనేకమందికి వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .



## ప్రజల తరుపున నిరంతర పోరు..

చీపురుపల్లి డిసెంబర్ 16, ప్రభాతవార్త

మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేసి పేదలకు వైద్య విద్య ,వైద్యం, అందని ద్రాక్షలా మార్చిన కూటమి ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కు తీసుకునే వరకు వైసిపి పార్టీ నిరంతర పోరు ప్రజల తరపున కొనసాగిస్తుందని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు అన్నారు. సోమవారం నాడు జిల్లా కేంద్రంలో జరిపిన వైయస్సార్ పార్టీ నిరసన కార్యక్రమానికి చీపురుపల్లి నుండి వైసీపీ నాయకులు ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడానికి నిరసిస్తూ రాష్ట్రంలో కోట్లాదిమంది సంతకాలు చేయడం హర్షనీయమని అన్నారు. ప్రజల నిరసనను రాష్ట్రపతికి తెలియజేసి న్యాయం కోరనున్నట్లు వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ల సారధ్యంలో నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయనున్నామన్నారు. ఈ సందర్భంగా వాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్సార్సిపి అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు, నియోజకవర్గం వైస్సార్సీపీ యువజన అధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ, నియోజకవర్గం వాలంటీర్ అధ్యక్షులు బెల్లాన త్రినాథ్, వైస్సార్సీపీ నాయకులు పతివాడ రాజారావు, అధికారుల శ్రీనుబాబు, రేవల్ల సత్తిబాబు,గెరిడి రామదాసు, కోరుకొండ దాలయ్య, గవిడి సురేష్, రౌతు పైడిరాజు, సూరు దుర్గారావు, గవిడి కల్కి జీవన్, ఇప్పిలి కృష్ణ, అబంటి లోకేష్,కంచుపల్లి అశోక్, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ ప్రభాత్ కుమార్, వెంకీ, దన్నాన సత్యం, రాంకీ వార్డు మెంబెర్స్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి

దత్తరాజేరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త



ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం సమీపంలో రామనారాయణపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నలుగురు అయ్యప్ప భక్తులు కుటుంబాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సాయం కింద 15 లక్షలు నష్ట పరిహారం అందించాలని గజపతినగరం నియోజకవర్గ వైయస్సార్ పార్టీ లీగల్ సెల్అధ్యక్షులు కంది తిరుపతి నాయుడు కోరారు. మండలంలోని కే కొత్తవలస గ్రామానికి చెందిన వంగర రామకృష్ణ మరడ రాము మార్పన అప్పలనాయుడు గజపతినగరం మండలం మరుపల్లి గ్రామానికి చెందిన బండారు రామచంద్ర రావు మృతి చెందారు మృతుల కుటుంబాలను ఇటువంటి ప్రమాదాలు జరిగే బాధిత కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి అన్నారు.



## డిగ్రీ కళాశాలలో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

నెల్లిమర్ల, డిసెంబర్ 15, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం, కళాశాల అధ్యక్షురాలు డా. కె.రేఖ అధ్యక్షతన సోమవారం జరిగింది. తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.రేఖ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలు, భాష ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటుకు కావలసిన నేపథ్యం గురించి వివరించారు. ఐ.క్యూ.ఎ.సి కోఆర్డినేటర్ డాక్టర్ జయపాల్ రావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష గురించి, మరణ అనంతరం జరిగిన ఊరేగింపు, ఘంటసాల, టంగుటూరి చేసిన సేవలు గురించి విద్యార్థులకు తెలియపరిచారు. డా.రమా గీతాదేవి విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. డా.మాధురి, కర్రోతు శ్రీనివాసరావు, డాక్టర్ రాఘవ, గేదెల సుశీల తదితరులు పాల్గొన్నారు.

## నీలకంఠాపురంలో ఉచిత వైద్య శిబిరం

కురుపాం డిసెంబర్ 15 ప్రభాతవార్త



శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మండలం నీలకంఠాపురం సంతలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో విజయ హాస్పిటల్ ఎం.డి.దూబ పద్మావతి మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు 250 దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే కస్తూరి గాంధీ గురుకుల మహిళల పాఠశాలలో 250 నాప్కిన్ పంపిణీ చేశామన్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో డా.సాయి శంకర్ డాక్టర్ వేలంగిని డా.రత్నం హాస్పిటల్ మేనేజర్ ధర్మారావు, మాజీ ఎంపీపీ నీలకంఠం పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఉపాధ్యాయులు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదానికి గురైన వరికుప్పలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి



బాడంగి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

బోత్సవానివలస రైతు సేవా కేంద్రం పరిధిలో గల గదబవలస గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురి అయిన వరి కుప్పలను మండల వ్యవసాయ అధికారి వారు, గ్రామ రెవెన్యూ అధికారి వారు, వ్యవసాయ సహాయకులు పరిశీలించడం జరిగింది. నష్టపోయిన రైతులు జి.లక్ష్మీ, కె.గంగరాజు నివేదికను జిల్లా వ్యవసాయ అధికారి వారికి పంపించడం జరిగింది.

## పల్స్ పోలియోను విజయవంతం చేయండి : ఎంపీడీవో సూర్యనారాయణ

వేపాడ, డిసెంబరు 15,ప్రభాతవార్త



మండలంలో డిసెంబర్ 21, 22, 23 తేదీలలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ కోరారు. సోమవారం వేపాడ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పిహెచ్‌సి వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, మూడు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ సి వైద్యాధికారి డా.వేణు, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## గరుగుబిల్లిలో క్లోరినేషన్

మెరకముడిదాం, డిసెంబరు 15,ప్రభాతవార్త

మండలంలో గరుగుబిల్లిలో సోమవారం సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో బోరు బావుల్లో క్లోరినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు, ఎంపిటిసి చందక చిరంజీవి నాయుడు, సచివాలయ కార్యదర్శి గౌరి నాయుడు, అసిస్టెంట్ ఇంజనీర్ ఈశ్వరరావు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తరగతి గదులు నిర్మాణం పూర్తికి నిధులు మంజూరు చేయండి :ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం, డిసెంబర్15, ప్రభాతవార్త :



నియోజకవర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పలు పాఠశాల అదనపు తరగతి గదులు నిర్మాణాలు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర, రాష్ట్ర పాఠశాలల మౌలిక సదుపాయాల కమిషనర్ పి.రంజిత్ భాషా ఐఏఎస్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం అమరావతిలో కమిషనర్ ను కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. నియోజకవర్గం పరిధిలోని నర్సిపురం జిల్లా పరిషత్ హైస్కూల్, పట్టణంలోని కొత్త పోలమ్మ మున్సిపల్ హైస్కూల్, సీతానగరం మండలం నిడగల్లు జిల్లా పరిషత్ హై స్కూల్, సీతానగరం మండలం మరిపివలస జిల్లా పరిషత్ హై స్కూల్స్ లో అదనపు తరగతి గదుల భవనాలు 80 శాతం నిర్మాణం పూర్తయి, అసంపూర్తిగా మిగిలిపోయాయని కమిషనర్ కు విన్నవించారు. నిధులు వెంటనే మంజూరు చేసి ఆ భవనాల నిర్మాణం పూర్తి చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తరగతి గదులు చాలక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు దీనిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు.



## నైపుణ్యాభివృద్ధి చెందాలి...

కొత్తవలస,డిసెంబర్15, ప్రభాతవార్త :

పొదుపు సంగాలు నైపుణ్యం అభివృద్ధి పై దృష్టి సాదించాలని ఏ పీడీ రత్నాకర్ అన్నారు. సోమవారఒ కొత్తవలస మండల సమాఖ్య లో సమావేశం జరిగింది. గత సమావేశంలో గ్రామ సంఘాల పనితీరు, కమ్యూనిటీ ఇన్వెస్ట్ ఫండ్, ఉన్నతి, స్త్రీనిధి లోన్లు, వసూళ్లు, బ్యాంకు అప్పులు మైక్రో క్రెడిట్ ప్లాన్, ఇచ్చిన లోన్లు కు అసెట్ కాప్చరింగ్, రైతు సంఘాల ప్రకృతి వ్యవసాయం గూర్చి, ధాన్యం కొనుగోలు సెంటర్లు, సీడ్ కేపిటల్, షేడ్ నెట్లు, , అగ్రికల్చర్, స్కిల్ డెవలప్మెంట్ మొదలగు విషయేలు పై చర్చాంచెరి. ఈ కార్యక్రమములో మెంబర్లు, అగ్రికల్చర్ భానుమతి, డిపిఎం ఆనందరావు సిబ్బంది, ప్లానింగ్ డిపార్ట్మెంట్ రాజేష్, సిసిలు అప్పలస్వామి, పద్మావతి, అప్పలనాయుడు, భారతి, విఓఏ లు పాల్గోనిరి.



## కురుకూటి హాస్టల్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నంకి కారణం!

సాలూరు డిశంబర్ 15 ప్రభాతవార్త :

సాలూరు మండలం కురుకూటి బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని వెలగవలసకు చెందిన వలస రాము ఆత్మహత్యాయత్నం చేయడంతో సాలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. దీనికి కారణం ఏమిటో అని సమగ్ర విచారణ జరపించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు.ఈమేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసిన వివరాలు కురుకూటీ గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల లో 10 వ తరగతి చదువుతున్న రాము అనే గిరిజన బాలిక ఆత్మహత్య యత్నంకి పాల్పడిందని తెలిపారు.అలాగే హుటా హుటిన సాలూరు ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లడంతో ప్రాణాపాయం నుండి ఆ బాలిక బయటపడిందన్నారు.అంతేకాకుండా గిరిజన బాలిక ఆత్మహత్యయత్నంకు దారితీసిన పరిస్థితులపై సంబంధిత అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని రంజిత్ కుమార్ స్పష్టం చేశారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

## లేనట్టేనట...!!.

విజయనగరం, డిసెంబర్ 15 (ప్రభాతవార్త ప్రతినిధి)

టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడి మార్పు లేదా కొనసాగింపు విషయంలో మరో ట్విస్ట్...ఈ విషయంలో రేపో మాపో హై కమాండ్ ఓ క్లారిటీ ఇస్తుందని కొందరు, ఏకంగా పేర్లు కూడా ప్రకటించేస్తుందని ఇంకొందరు ఆశిస్తున్న నేపథ్యంలో జిల్లాకు చెందిన పార్టీ పెద్దలు చావు కబురు చల్లగా చెప్పినట్టు అసలు విషయం ఆఫ్ ది రికార్డ్‌గా చెప్పేశారు. అసలింకా డిసైడే అవలేదని, ఇప్పట్లో ఉండక పోవచ్చని కూడా తేల్చేశారు. పార్టీ కొత్త అధ్యక్షుడి ఎంపిక లేదా కొనసాగింపు విషయంలో తెలుగు తమ్ముళ్ళు, అన్నయ్యలు చాలా ఆసక్తిగా ఉన్నారు. అధ్యక్షుడి మార్పునకు సంబంధించి పార్టీ హై కమాండ్ ఇంటర్ వాయిస్ రికార్డింగ్ సిస్టమ్ (ఐవీఆర్ఎస్)తో పాటు ఇతరత్రా నిర్వహించిన అభిప్రాయ సేకరణ నేపథ్యంలో పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చ జరిగింది. ఇంకా జరుగుతూనే ఉంది. దీనికి తగినట్టు పార్టీ హై కమాండ్ కూడా అదిగో పులి అంటే ఇదిగో తోక అనే చందంగా ఇదిగో అదిగో అంటూ కాలక్షేపం చేస్తూ క్యాడర్‌ని,ఆశావహుల్ని ఊరిస్తూ వచ్చింది. అయితే, ఈనెల పదహారు లేదా పదిహేడు తేదీల్లో ఏదో ఒకటి తేల్చేస్తామని, ఇదే ఫైనల్ అంటూ సంకేతాలు వెలువడడంతో ఆ క్షణం కోసం పార్టీ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. ఆశావహులైతే నరాలు తెగేంత ఉత్కంఠతో కళ్ళల్లో వత్తులు వేసుకుని నిరీక్షిస్తున్నారు. అంతేకాకుండా వారిలో ఒకరిద్దరు లాబీయింగ్ ముమ్మరం చేశారు. అక్కడితో ఆగకుండా ఫిర్యాదులు చేసేంత వరకూ కూడా వెళ్ళారు. ఇంత కథ జరుగుతుంటే అధ్యక్షుడి ఎంపికలో అధిష్టానం ఇంకా మీనమేషాలు లెక్కపెట్టడం ఏంటని, నాగార్జుననే కొనసాగిస్తారా లేక ఆయనను డీసీసీబీ ఛైర్మన్ చేశారు కాబట్టి కొత్త వారెవరికైనా అవకాశం ఇస్తారా అనేది తేల్చకపోవడం ఏంటని తెలుగు తమ్ముళ్ళు, అన్నయ్యల్లో నస మొదలైంది. పోనీలే రేపో మాపో ప్రకటిస్తారని సర్దిచెప్పుకుంటున్న నేపథ్యంలో జిల్లా పార్టీకి చెందిన పెద్దలు బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. ఏం చెయ్యాలి, చేస్తే ఎలా చెయ్యాలి, ఎవర్ని చెయ్యాలి, అసలు చెయ్యాలా వద్దా అని నిశితంగా అవలోకిస్తోందట. కూడికలు, తీసివేతలను బేరీజు వేసుకుంటూ మల్లగుల్లాలు పడుతోందట. ఇంత అంతర్మథనానికి కారణం... సంస్థాగతంగా పార్టీ కార్యాలయ నిర్మాణంతో పాటు వస్తాయనుకుంటున్న స్థానిక సంస్థల ఎన్నికలే కారణమా లేక అంతర్గతంగా, అంతర్లీనంగా ఇంకా బలీయమైన ఆలోచన, విశ్లేషణ ఇంకా ఏమైనా ఉందా అనేది అంతుబట్టని విషయం...మార్చినంత మాత్రాన, ప్రకటించినంత మాత్రాన ఏదో జరిగి పోతుందని కాదు గానీ ఇంతోటి నిర్వాకానికి క్యాడర్‌ని ఊరించడమెందుకు, ఆశావహుల్ని ఉత్కంఠకు గురిచేయడం ఇంకెందుకు, ఈ ఐవీఆర్ఎస్‌లు,ఓఆర్ఎస్‌లు మరెందుకనేది మిలియన్ డాలర్ల ప్రశ్న...!!

## ప్రైవేటీకరణను అడ్డుకుంటాం..

**మాజీ మంత్రి బొత్స, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు చిన్న శ్రీను..**

విజయనగరం, డిసెంబర్ 15, (ప్రభాతవార్త ప్రతినిధి)




మెడికల్ కళాశాలల వ్యవహారంలో పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని, దీన్ని అడ్డుకుంటామని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఇంత స్వల్ప వ్యవధిలో ఎంతో ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని విమర్శించారు. పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ సోమవారం జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించింది. అనంతరం బొత్స, చిన్న శ్రీను మాట్లాడుతూ ఆ బాబు, ఈ బాబు చెప్పిన మాయమాటలు విని ఓట్లేసిన ప్రజలు మోసపోయారని వ్యాఖ్యానించారు. జిల్లా వ్యాప్తంగా సేకరించిన సంతకాల పత్రాలను విజయవాడకు పంపిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో చేపట్టిన కార్యక్రమానికి మంచి స్పందన లభించిందన్నారు. ఈ ర్యాలీలో విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని పార్టీకి చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యేలతో పాటు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## అమరజీవికి ఘన నివాళులు అర్పించిన ఆర్యవైశ్యులు

గరివిడి డిసెంబర్,15 ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా స్థానిక రైల్వే వంతెన దగ్గర గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహంకి గరివిడి ఆర్యవైశ్య సంఘ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి, ఆంధ్రుల ఆరాధ్య దైవం పొట్టి శ్రీరాములు అని వక్తలు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రాణాలు అర్పించిన ధన్య జీబి అమరజీవని వారు పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలు సత్యం, అహింస, జీవితాంతం పాటించిన వ్యక్తి అమరజీవి అని వారు పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు వివిఎస్ఎస్ఎన్ గుప్తా, దుర్గా సూర్యనారాయణ, చీమకుర్తి వెంకటరాజు, సతీష్ పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

భోగాపురం, డిసెంబర్,15 ప్రభాతవార్త



స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కార్యాలయంలో ఉన్న సిబ్బంది నివాలీలు చేశారు. ఎం.పీ.డీ.ఓ స్వరూపారాణి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శులకు సమావేశం

భోగాపురం, ప్రభాతవార్త

సోమవారం మధ్యాహ్నం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం భోగాపురం నందు ఎంపీడీఓ అధ్యక్షతన మండలంలో ఉన్న పంచాయతీ కార్యదర్శులకు సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో, గ్రామ సచివాలయ సిబ్బంది అందరూ సమయ పాలన పాటించాలని, నిర్ణిత సమయానికి సిబ్బంది అందరూ హాజరు కావాలని, సంబంధిత రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించేలా చర్యలు ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లను నిర్వహించేందుకు తగుచర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ, మండల జిఎస్‌డబ్ల్యుఎస్ అధికారి, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్‌ని విజయవంతం చేయండి: జిపేట ఎంఈఓ 1 సామల

బలిజిపేట డిసెంబర్ 15 ప్రభాతవార్త



మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ఈనెల 16న నిర్వహి స్తున్నట్లు బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి 1 సామల సింహాచలం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ హైస్కూల్స్ నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు రూపొందించిన వైజ్ఞానిక ప్రాజెక్టులను ఈ సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బలిజిపేటలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో ఎంపిక కాబడిన ఉత్తమ సైన్స్ ప్రాజెక్టులను ఈనెల 19వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కు పంపించడం జరుగుతుందన్నారు. కావున మండలంలో గల అన్ని హై స్కూల్స్ నుండి సైన్స్ టీచర్లు విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో పాల్గొని విజయవంతం చేయాలని ఎంఈఓ కోరారు.


## సిఐటియు 18వ అఖిల భారత మహాసభలు విజయవంతం చేయండి..

గజపతినగరం, డిసెంబర్ 15, ప్రభాతవార్త



ఈనెల 31 నుంచి వచ్చే ఏడాది జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు 18వ మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పి. కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక దిగువ వీధిలో మహాసభలకు సంబంధించి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. లక్ష్మీ మాట్లాడుతూ, ఈ మహాసభలకు కోటిమంది కార్మికులకు, ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహించే కార్మిక నాయకులు, దేశం నలుమూలల నుండి 200 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. జనవరి 4వ తేదీన 3 లక్షల మంది కార్మికులు, ఉద్యోగులతో మహా ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించను న్నామన్నారు. ఈ మహాసభలకు జిల్లాలో ఉన్న కార్మికులందరూ వాళ్ళ కుటుంబాలతో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు పోరాడు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది గంటల పని దినాన్ని 13 గంటలకు పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పి.కనకరాజు, కృష్ణ, జె.రాము, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది



వీరఘట్టం, డిసెంబర్ 15 ప్రభాతవార్త:
అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ఆంధ్రుల ఐక్యతకు ప్రతీక అని, ఆయన త్యాగం మరువలేనిదని ఎంపీపీ ధమలపాటి వెంకటరమణ నాయుడు అన్నారు. సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్ర పఠానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ, యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని, అమరజీవి త్యాగాన్ని తప్పక స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. అంటరానితనం నిర్మూలన, హరిజనుల ఆలయ ప్రవేశం వంటి సామాజిక సమస్యలపై ఆయన చేసిన పోరాటాలను ప్రస్తావించారు. గాంధేయవాదిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, సత్యం, అహింస, హరిజనోద్ధరణ వంటి గాంధీజీ ఆశయాల పట్ల శ్రీరాములు గారి నిబద్ధతను ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి వెంకటరమణ సీనియర్ అసిస్టెంట్ ఉదయాన శ్రీనివాసరావు కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ప్రభుత్వ విప్ బెందాళం అశోక్



కవిటి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:
మండలం కేంద్రం పిఏసిఎస్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులు పండించిన ప్రతి గింజకు తగిన మద్దతు ధర లభించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మాజీ జెడ్పిటిసిలు బెందాళం రమేష్, పొందాల కృష్ణారావు, పిఏసిఎస్ అధ్యక్షులు బాసు దేవ్ ప్రధాన్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన్న, ఏఎంసి చైర్మన్ మణి చంద్రప్రకాష్, వజ్జ రంగా, అధికారులు పాల్గొన్నారు.

## హోమి బాబా సైన్స్ రీసెర్చ్ ప్రతిభ పరీక్షలో కనబరిచిన పూర్వి



రాజాం, డిసెంబర్ 15 ప్రభాతవార్త
హోమి బాబా సైన్స్ అండ్ రీసెర్చ్ వారు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలో రాజాం శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న ఏడుగురు విద్యార్థులు సెకండ్ లెవెల్‌కు అర్హత సాధించారు. ఈ సాధించిన వారిలో జర్నలిస్ట్ మహా న్యూస్ చంద్రబాబు కుమార్తె అయినటువంటి ప్రవల్లిక మొదటి దశలో అర్హత సాధించి తదుపరి దశకు ఎంపిక కావడంతో రాజాం శాఖకు చెందిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ విధంగా అభినందించిన వారిలో విజయనగరం మన్యం జిల్లాల రీజనల్ అధికారి వి.శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ కొనియాడారు, అలాగే కళాశాల సంబంధించి మిగతా సిబ్బంది కోఆర్డినేటర్ బాలరాజు, డీన్లు సుదర్శన్, జామి శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## బీసీ వెల్ఫేర్ శాఖామంత్రిని కలిసిన కళింగ వైశ్య సంఘం అధ్యక్షుడు



కోటబొమ్మాళి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:
బీసీ వెల్ఫేర్ అండ్ ఇడబ్ల్యుఎస్ వెల్ఫేర్ హాండ్ ల్యామ్ అండ్ టెక్ టైల్స్ శాఖమంత్రి యస్.సవితను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ వైశ్య సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందగ రాజులు విజయవాడ క్యాంప్ ఆఫీసులో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం బిసి భవన్‌లో జరగబోవు కళింగ వైశ్య కార్పొరేషన్ చెర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారానికి రావాలని ఆయన కోరారు. కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు మంత్రిని శాలువాతో సత్కరించి సన్మానించారు. జోన్ 1 ఉత్తరాంధ్ర బిసి కో ఆర్డినేటర్ పూతి కోటేశ్వరరావు, శ్రీకూర్మనాథ దేవాలయం ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ అందవరపు రాఘవ, జిల్లా కళింగ వైశ్య సంఘం కోశాధికారి కోరాడ రమేష్‌లు పాల్గొన్నారు.

## ఐటిడిఏలో పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి



సీతంపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త
పొట్టి శ్రీరాములు 73 వర్ధంతి సీతంపేట ఐటిడిఏ ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఏపీవో వెంకట గణేష్ మాట్లాడుతూ డిసెంబర్ 15న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆయన 1952 అక్టోబర్ 19న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించి, 58 రోజుల నిరాహార దీక్ష అనంతరం అదే రోజు డిసెంబర్ 15 ప్రాణాలు వదిలారు, అందుకే ఆయనను అమరజీవి అని పిలుస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో సునీల్. ఎస్ఐ వై.అమ్మన్న రావు, సూపరింటెండెంట్ అప్పారావు, జిసిసి మేనేజర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయండి



టెక్కలి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:
టెక్కలి మండల కేంద్రంలో సులబభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు మరియు కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ కోరారు. ఈ మేరకు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌కి స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి పరిసర గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు వస్తున్నారని తెలిపారు. ఇందిరా గాంధీ జంక్షన్ పరిసర ప్రాంతంలో సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో కూడా పబ్లిక్ టాయిలెట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి టాయిలెట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బూరి నరేంద్ర, స్టేట్ కార్యవర్గ సభ్యులు రాజకుమార్, జనరల్ సెక్రెటరీ శాసన పూరి శ్రీను, ఉపాధ్యక్షులు ఆకుల ప్రకాష్, రిటైర్ టీచర్ తమ్మినేని ఆనందరావు, పోలాకి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే ఎన్ఇఆర్ నివాసానికి ఎమ్మెల్సీ నాగబాబు

### -స్వాగతం పలికిన ఎమ్మెల్యే కుటుంబం



రణస్థలం, డిసెంబర్ 15 ప్రభాతవార్త
జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, శాసనమండలి సభ్యు లు కె.నాగబాబు సోమవారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే ఎన్ఇఆర్ కుటుంబం సాదారంగా స్వాగతం పలికింది. అక్కడకు వచ్చిన కూటమి నాయకులను ఎమ్మెల్యే ఎన్ఇఆర్ ఎమ్మెల్సీ నాగబాబుకు పరిచయం చేశారు. అనంతరం నియోజకవర్గం అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై వారు చర్చించుకున్నారు. నియోజకవర్గం అభివృద్ధికి కలిసి నడవాలని వారు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ డైరెక్టర్ ఎన్.తేజ, కూటమి నాయకులు పిన్నింటి వెంకట భానోజీనాయుడు, విశ్వక్ సేన్, ఎమ్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పనులు గుర్తించడానికే గ్రామ సభలు : సర్పంచ్ రామచంద్రరావు



ఆమదాలవలస, డిసెంబర్ 15 (ప్రభాతవార్త)
గ్రామాల్లో ఉపాధి పనులు గుర్తించడానికే గ్రామ సభలు నిర్వహించినట్లు కట్టాచార్యులపేట సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. సోమవారం గ్రామంలో సామాజిక తనిఖీలో భాగంగా గ్రామంలో పనులు గుర్తించడానికి గ్రామసభలు నిర్వహించినట్లు సర్పంచ్ ఎన్ని రామచంద్రారావు తెలిపారు. హనుమంతపురం, కట్టాచార్యులపేట గ్రామాల్లో ఏ ఏ చెరువులో పనులు అయ్యాయి. మిగతా చెరువుల్లో పూడికతీత పనులు గుర్తించి ఉపాధి శ్రామికులకు పనులు కల్పించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. రానున్న వేసవి దృష్టిలో ఉంచుకొని ఉపాధి శ్రామికులకు పనులను గుర్తించి, పనులు కల్పించడానికి వీలుగా ఈ గ్రామ సభ ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఈసీ జి.రాము, టెక్నికల్ అసిస్టెంట్ నూక సుధాకర్, గ్రామ ప్రజలు, శ్రామికులు పాల్గొన్నారు.

## సీతంపేట పాన్ షాప్‌లో దొంగలు పడ్డారు..నగదు సిగరెట్లు మాయం



సీతంపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త
సీతంపేట మెయిన్ రోడ్‌లో ఉన్న పాదిలాపు తవిటి నాయుడు రాధా కుమారి షాపింగ్ కాంప్లెక్స్‌లో ఆదివారం రాత్రి పాన్ షాప్‌లో దొంగలు పడ్డారు. సరుగులో ఉన్న నగదు, సిగరెట్ ప్యాకెట్లు దొంగ లించకపోయానట్లు షాప్ నిర్వాహకులు పోలీసులకు తెలిపారు. ఏఎస్ఐ పి.సంజీవ్ సోమవారం సంఘట నా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. ఎవరో ఆకతాయిలు ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని వారిపై నిఘా పెట్టడం జరిగిందన్నారు. గతంలో కూడా సిమెంట్ షాపుల్లో అమ్మకాలు చేస్తున్న ఫెవికాల్ డబ్బాలు దొంగలించిన సంఘటనలో వెలుగులోకి వచ్చాయి.

## రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్‌గా 'కొండ' బాధ్యతలు స్వీకరణ

ఇచ్ఛాపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త
రాష్ట్ర రెడ్డిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా కొండ శంకర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలో కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఉమాదేవి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, ఉత్తరాంధ్ర జిల్లా కోఆర్డినేటర్ కోటేశ్వర రావులు హాజరయ్యారు. తిప్పన రమణారెడ్డి, లోపింటి తారకేష్‌రెడ్డి, పరపటి ఆసరారెడ్డి, బుద్ధుపు చిన్నారెడ్డి, కొండ సూర్యారెడ్డి, ఉప్పాడ వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు జాతికి చిరస్మరణీయం

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:
భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సోమవారం నిమ్మాడ క్యాంప్ కార్యాల యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి మంత్రి అచ్చెన్న పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావానికి పాటుపడ్డారని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన త్యాగం తెలుగు జాతి ఎన్నటికీ మరచిపోలేదని, చిరస్మరణీయమని అన్నారు. హరిజనోద్ధరణ వంటి ఉన్నత ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన గాంధేయవాది అని కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం మనమంతా పునరంకితమవ్వాలని పిలుపునిచ్చారు. పొట్టి శ్రీరాములు త్యాగంతో ఏర్పడిన రాష్ట్రాన్ని 2047 నాటికి స్వర్ణాంధ్రగా మార్చడమే మన సంకల్పమని తెలిపారు. దేశానికి ఆయన అందించిన సేవలు మరువలేనివని తెలిపారు.

## పోస్టాఫీసును నిర్బంధించిన బాధితులు



ఇచ్ఛాపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త
స్థానిక సబ్ పోస్టాఫీసును పోస్టల్ బాధితులు నిర్బంధించారు. జూలైలో వెలుగు చూసిన స్కాంలో భాగంగా డిపాజిట్‌దారులకు చెల్లించాల్సిన మొత్తాన్ని జాప్యం చేస్తుండడంతో తీవ్ర ఆందోళనకు గురైన బాధితులంతా పోస్టాఫీసును నిర్బందించారు. ఉదయం నుంచి సిబ్బందికి లోపలకు రానీయకుండా కార్యాలయ పనులు ఏవీ జరగకుండా గేటు ముందు బైఠాయించారు. రోజంతా అక్కడే ఆందోళన చేస్తూ దీక్ష చేపట్టారు. రాత్రి కూడా కొనసాగిస్తామని, రెండవ రోజు కూడా పోస్టల్ ఉన్నతాధికారులు స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని దీక్ష చేపట్టారు. పోస్టల్ ఇన్‌స్పెక్టర్ నక్కా శ్రీకాంత్, ఇన్‌చార్జ్ ఎస్‌పిఎం సంతోష్‌లు నచ్చజెప్పినప్పటికి విరమించలేదు. 14 మందికి సంబంధించిన క్లెయిమ్‌లు సెటలయ్యాయని చెప్పడంతో మొత్తం 30 మంది బాధితులకు ఒకేసారి క్లెయిమ్‌లు సెటిల్ చేయాలని, చెల్లించే రోజు వరకు వడ్డీ ఇవ్వాలని అంతవరకు ఆందోళన చేస్తామని తెలిపారు.

## ఐటిడిఏ ప్రజా గ్రీవెన్స్‌కి 19 వినతులు

సీతంపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త
సీతంపేట ఐటిడిఏ ఎస్సార్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో 19 వినతులు వచ్చినట్లు ఇన్‌చార్జ్ ఏపీవో వెంకట గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు.

## ఆశ్రమ పాఠశాలలో రెగ్యులర్ డిప్యూటీ వార్డెన్ నియమించాలి

### ఉపాధ్యాయురాలు కస్తూరి సస్పెన్షన్ ఎత్తివేయాలి



సీతంపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త
సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో రెగ్యులర్ డిప్యూటీ వార్డెన్లు నియమించాలని హద్దుబంగి ఆశ్రమ పాఠశాలలో ఇటీవల సస్పెన్షన్‌కు గురైన సోషల్ ఉపాధ్యాయురాలు కస్తూరి సస్పెన్షన్ ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఐటిడిఏ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్‌రావు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులు రాత్రి బస చేయాలని ఐటిడిఏ పిఓ ఆదేశాలు విరమించుకోవాలని ప్రతి గిరిజన పాఠశాలలో ఏఎన్ఎంలను భర్తీ చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆరిక భాస్కరరావు, అధ్యక్షులు తోట రమేష్, కె.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని పనస రమేష్ పిలుపు



కొత్తూరు, డిసెంబరు 15 ప్రభాతవార్త:
విశాఖపట్నంలో ఈ నెల డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరగనున్న సిఐటియు 18వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ పనస రమేష్ పిలుపునిచ్చి కొత్తూరు మండల కేంద్రంలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పనస రమేష్ మాట్లాడుతూ, సిఐటియు సంఘం యొక్క చరిత్ర, కార్మికుల పట్ల దాని నిబద్ధత గురించి వివరించారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో 1970లో కలకత్తాలో మే 30వ తేదీన కార్మిక హక్కుల కోసం పోరాడే సంఘంగా సిఐటియు ఆవిర్భవించిందని తెలిపారు. ఐక్యత, పోరాటం అనే నినాదంతో, శ్రమజీవులు మరియు కార్మిక వర్గం కోసం సిఐటియు రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తోందని ఆయన ఉద్ఘాటించారు. దేశంలో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన ఏకైక సంఘం సిఐటియు మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగానూ, కార్మిక వ్యతిరేక చట్టాలైన లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగానూ సిఐటియు పోరాడుతోందన్నారు. పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని హక్కు కోసం, సోషలిజం లక్ష్యంగా ఎర్రజెండా అండగా సిఐటియు నిరంతరం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిర్ల ప్రసాద్, నిమ్మక. అప్పన్న, యస్.గౌరమ్మ, శ్రీల్, నిర్మల, సుధ, రమేష్, సింహాచలం, శంకర్, ఆనంద్, రాము, లక్ష్మి తదితర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ షేక్ సాబ్జి ద్వితీయ వర్ధంతి



కంచిలి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:
ఉపాధ్యాయ ఉద్యమ పోరాట యోధుడు, చివర శ్వాస వరకు ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు పోరాడిన కామ్రేడ్ షేక్ సాబ్జి ద్వితీయ వర్ధంతి సందర్భంగా యుటిఎఫ్ కంచిలి మండల శాఖ ఘనంగా నివాళి అర్పించింది. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కంచిలి మండల శాఖ అధ్యక్షులు మురళి నాయక ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ప్రధాన కార్యదర్శి పి.లక్ష్మణరావు, జిల్లా సిపిఎస్ కమిటీ కన్వీనర్ నల్లన రవి, గౌరవాధ్యక్షులు త్రినాథ్ సాహు, ఆడిట్ కమిటీ కన్వీనర్ నిరంజన్ బెహరా, జిల్లా కౌన్సిలర్లు పైల పురుషోత్తం రెడ్డి, బి.చంద్రమౌళి పాల్గొన్నారు.

## విశాలాంధ్ర సంచార విజ్ఞాన నిలయంతో విజ్ఞానం, వికాసం



నరసన్నపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త
నరసన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విశాలాంధ్ర సంచార పుస్తకాలయాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ బలగ మురళి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం దినచర్యగా అలవాటు చేసుకోవాలని, అన్ని వర్గాల ప్రజలు పుస్తకాలను చదివి మేధో శక్తిని పెంపొందించుకోవాలని కోరారు. పుస్తకాలు చదవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని హితవు పలికారు. నేటి పోటీ ప్రపంచానికి దీటుగా విశాలాంధ్ర సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. డిజిటల్ యుగంలో యువత మొబైల్ ఫోన్ వైపు పోకుండా పుస్తకాలను చదవటం అలవర్చుకోవాలని అన్నారు. ఎంతోమంది మహానుభావులు పుస్తకాలను చదివే గొప్ప గొప్ప వ్యక్తులుగా పేరుగాంచారని ఈ సందర్భంగా తెలియజేశారు. పిల్లల నుంచి పెద్దల వరకు అన్ని వర్గాల వారికి ఉపయోగపడే పుస్తకాలను ఒకే చోట చేరవేసిన సందర్భంగా పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నరసన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ కొన్న శ్రీనివాస్, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ రవిబాబు, స్టాప్ కిరణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిహెచ్‌సి పనులు తక్షణమే చేపట్టండి : ఎమ్మెల్యే 'కూన'



ఆమదాలవలస, డిసెంబర్ 15 (ప్రభాతవార్త)
ప్రజలకు అందుబాటులో వచ్చే విధంగా సిహెచ్‌సి భవనాల పనులు తక్షణమే చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అధికారులకు ఆదేశించారు. పట్టణం పరిధి వంశధార ప్రాజెక్టు కార్యాలయం సమీపంలో మూడున్నర ఎకరాలలో మెడికల్ అండ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ ద్వారా సిహెచ్‌సి భవనం నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. అందుకు సంబంధించి పనులు చేపట్టేందుకు ఎమ్మెల్యే అధికారులతో కలిసి సోమవారం పరిశీలన చేపట్టారు. గత ప్రభుత్వ సమయంలో రాధాకృష్ణపురం గ్రామం వద్ద ఉన్న ఆసుపత్రులను ఇక్కడికి మార్చాలని భావించారు. పనులు ప్రారంభించినా సకాలంలో నిధులు రాకపోవడంతో ఆదిలో హంసపాదులా పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా నిలిచిపోయాయి. దీంతో పట్టణ ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షగా తయారైంది. సమస్య స్థానిక ఎమ్మెల్యే పరిష్కారం కోసం ముందుకు వచ్చారు. భవనాలు నిర్మించి సిహెచ్‌సిని పట్టణానికి తరలిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటుందని భావించిన ఎమ్మెల్యే నిధులు మంజూరు కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే ప్రతిపాదనపై స్పందించిన ప్రభుత్వం సిహెచ్‌సి భవనాల నిర్మాణం కోసం ఐదు కోట్ల 75 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ 551 జీవో ను సెప్టెంబర్ 1న విడుదల చేసింది. దీంతో పనులకు సంబంధించి టెండర్లు పూర్తి చేశారు. సాయిబాబా గుడి సమీపంలో ఉన్న స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలన చేపట్టారు. ఉన్నతాధికారులతో మాట్లాడి పనులకు సంబంధించి త్వరితగతిన పూర్తయ్యే విధంగా అన్ని అడ్డంకులు తొలగించాలని ఆదేశించారు. ఆసుపత్రికి సంబంధించి ప్రహరీ నిర్మాణంకి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఆదేశించారు. టెండర్‌లో పేర్కొన్న గడువు లోపు పనులు పూర్తి చేయాలని సంబంధిత స్పెషల్ క్లాస్ సివిల్ కాంట్రాక్టర్ పేడాడ వెంకట సత్య సూర్యనారాయణకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ తమ్మినేని గీత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్వే బి.గోవిందరావు, పి వి కే రాజు, స్థానిక ప్రజలు, అధికారులు ఉన్నారు.

## వైకాపా హయాంలో పెట్టిన కేసు కొట్టివేత

### - మాజీ ఎమ్మెల్యే కలమట శిబిరానికి ఊరట



కొత్తూరు, డిసెంబరు 15 ప్రభాతవార్త:
మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మూర్తి మరియు ఆయన అనుచరులకు మరో కేసులో ఊరట లభించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో (2019–2024) అక్రమంగా నమోదు చేయబడ్డ కేసుల నుంచి వరుసగా ఊరట పొందుతున్న ఈ తరుణంలో, తాజాగా హిరమండలం జెడ్పీటీసీ ఉపఎన్నికల సమయంలో నమోదు చేసిన కేసును కొత్తూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సోమవారం కొట్టివేసింది. కోర్టు ఈ కేసులో ఆరోపణలు నిరాధారమని పేర్కొంది. ఈ తీర్పుతో మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మూర్తి అనుచరులు చట్టపరమైన ఉపశమనం పొందారు. ఈ కేసులో ఊరట పొందిన వారిలో హిరమండలం మాజీ మండల అధ్యక్షుడు చెట్టు శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి కొల్లి నాగరాజు, మాకవరం సర్పంచ్ ప్రతినిధి గార నారాయణరావు, బర్రి సురేష్, లోలుగు ఉత్తేజ్, తూలుగు వినోద్, కొప్పారోతు సింహాచలం తదితరులు ఉన్నారు. గతంలో వైకాపా రంగులు వేయడాన్ని అడ్డుకున్నారన్న కారణంతో దాఖలైన మరో కేసులోనూ వీరికి కోర్టు నుంచి ఊరట లభించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ తీర్పుతో న్యాయమే గెలిచిందని, తాము న్యాయపరంగా నిజం నిరూపించుకున్నామన్న ఆనందం అనుచరుల్లో వ్యక్తమవుతోంది.

## డ్రగ్స్ నిర్మూలనలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### ఎస్పీ మహేశ్వరరెడ్డి, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎమ్మెల్యే ఎన్ఇఆర్ .. రణస్థలంలో సైకిల్ ర్యాలీ




రణస్థలం, డిసెంబర్ 15 ప్రభాతవార్త
డ్రగ్స్ నిర్మూలనలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ మహేశ్వరరెడ్డి, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పిలుపు నిచ్చారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో జే ఆర్ పురంలో డ్రగ్స్ వద్దు బ్రో సైకిల్ త్రొక్కు బ్రో నినాదంతో సైకిల్ త్రొక్కుతూ డ్రగ్స్ నిర్మూలనకై సైకిల్ త్రొక్కుతూ అవగాహన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్‌కు బానిసై యువత జీవితాన్ని నాశనం చేసుకుంటుందని తద్వారా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే కూటమి ప్రభుత్వ లక్ష్య సాధనకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని వారు కోరారు. యువత డ్రగ్స్‌కు బానిస కావడం వల్ల జాతీయ సంపదకు, యువత భవిష్యత్తుకు నష్టం వాటిల్లుతోందన్నారు. డ్రగ్స్‌కు బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ నిర్మూలకు ఏపీ ప్రభుత్వం యుద్ధభేరి మోగించిందని ప్రభుత్వ సంకల్పంలో మనం భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేఆర్ పురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అవతారం, తహశీల్దార్ కిరణ్ కుమార్, ఎస్సై చిరంజీవి, కూటమి నాయకులు, అధికారులు, యువత, పాల్గొన్నారు.

## అమరజ్యోతి పాఠశాలలో గణితశాస్త్ర ఎగ్జిబిషన్



పాతపట్నం, డిసెంబర్ 15 ప్రభాతవార్త:
స్థానిక అమరజ్యోతి పాఠశాలలో సోమవారం ముందస్తు గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని గణిత ఎగ్జిబిషన్ ను నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు సుమారు 80 ప్రాజెక్టులు ప్రదర్శనకు తీసుకొచ్చారు. ఎగ్జిబిషన్‌ను మండల విద్యాశాఖాధికారి సిహెచ్ తిరుమలరావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు తల్లిదండ్రులు కూడా పాల్గొని వారు ప్రదర్శించే స్టాల్స్‌ని తిలకించారు. విద్యార్థులు చూపిన సృజనాత్మకతను వారు కొనియాడారు. విద్యార్థులకు పలు సలహాలను తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క వివరణలు విన్న ఎంఈఓ తిరుమలరావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల పిల్లల యొక్క నైపుణ్యం పెంపొందుతుందని తెలియజేశారు. ఒన్లెర్న్ సీనియర్ అకాడమిక్ కన్సల్టెంట్ బి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు వారి యొక్క ప్రాజెక్టులు చాలా అద్భుతంగా చేశారని అన్నారు. అమరజ్యోతి పాఠశాల ప్రిన్సిపాల్ సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఇప్పిలి మురళీకృష్ణ, ఉపాధ్యాయులు, ఎల్కేజి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతు పనులకు మంత్రి హామీ



సంతబొమ్మాళి, డిసెంబర్ 15 ప్రభాతవార్త
మండలంలోని మత్యలేశం మరువాడ బస్‌స్టాప్ జంక్షన్ (చిలక జంక్షన్) నుంచి దిబ్బల మరువాడ బీచ్ వరకు సుమారు 2.5 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతు పనులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారని మారువాడ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు తెలిపారు. గుంతలు పడిన ఈ రోడ్డు దుస్థితిపై నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో మంత్రి దృష్టిలో పెట్టి బాగుచేయాలని కోరుతూ వినతిపత్రం అందించామని ఆయన తెలిపారు. ఈ మేరకు మంత్రి కూడా సానుకూలంగా స్పందించి వచ్చే సంక్రాంతి లోపు రోడ్డు మరమ్మత్తులు పూర్తి చేసి పక్కా రహదారి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

## ప్రజల సౌకర్యం కోసమే నూతన కూరగాయల మార్కెట్ : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, డిసెంబర్ 15 (ప్రభాతవార్త)
ప్రజల సౌకర్యం కోసమే ఆముదాలవలస పట్టణంలో నూతన కూరగాయల మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో రూ.39.65 లక్షల నిధులతో నిర్మించిన కూరగాయల మార్కెట్‌ను సోమవారం ప్రారంభించారు. రైతులు తాము పండించిన కూరగాయలను నేరుగా మార్కెట్ లో విక్రయించుకునేందుకు ఈ కూరగాయల దుకాణ సముదాయం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. మధ్యవర్తులు లేకుండా రైతులకు న్యాయమైన ధరలు లభించడమే కాకుండా, పట్టణ ప్రజలకు తాజా కూరగాయలు సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.రైతుల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ఇటువంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి అత్యంత అవసరమని ఎమ్మెల్యే అన్నారు. భవిష్యత్తులో కూడా రైతులు, వ్యాపారులు, వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి పట్టణ అధ్యక్షులు సంపదరావు మురళి, నూకరాజు, టిడిపి నాయకులు మొదలవలస రమేష్, స్పెషల్ క్లాస్ సివిల్ కాంట్రాక్టర్ పీవీఎస్ సూర్యనారాయణ, బోయిన సునీత, కూన ఆంజనేయులు, పివికే రాజు, తదితరులు పాల్గొన్నారు.



16-12Pg8exHMNWJQE.qxd:16-12Pg8exHMNWJQE.qxd 1/1/02 7:06 AM Page 1




# మరో 2వేల మెగావాట్ అవర్ బేస్ ప్రాజెక్టులు

• టెండర్లు పిలిచిన ప్రభుత్వం • పునరుత్పాదక విద్యుత్ వినియోగమే లక్ష్యం • విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని తగ్గించే యత్నం

విజయవాడ, డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో పీక్ డిమాండ్ సమయంలో అవసరమైన విద్యుత సర్దుబాటుతో పాటు స్థిరత్వం కోసం బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం(బెస్) ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాటి ద్వారా భవిష్యత్తులో విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని తగ్గించాలని భావిస్తోంది. ఇందుకోసం రాష్ట్రంలో ఏడు ప్రాంతాల్లో 2వేల మెగావాట్ అవర్(రెండు సైకిల్స్ లో) బెస్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్లు ఉన్న ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేస్తారు. ఇందుకు గుత్తేదారు సంస్థల ఎంపిక కోసం ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ఇప్పటికే 1000 మెగావాట్ అవర్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వం టెండరను ఖరారు చేసింది. తాజాగా పిలిచిన 2వేల మెగావాట్ అవర్లతో కలిపి రాష్ట్రంలో 3 వేల మెగావాట్ అవర్ బెస్ స్టోరేజి ప్రాజెక్టులు అందుబాటులోకి రానున్నాయి.

మిగులు విద్యుత్‌ను వినియోగించే లక్ష్యం. పగటి వేళల్లో పునరుత్పాదక విద్యుత్ సుమారు 1,500 మెగావాట్లు మిగులుతోంది. జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాలు బ్యాక్‌డౌన్ చేసిన తర్వాత మిగులు మిగులు ఉంటోంది. ఆ సమయంలో బహిరంగ మార్కెట్‌లో విక్రయించాలన్నా ఆశించన ధర ఉండటం లేదు. దీంతో కొన్ని సందర్భాల్లో అధిక ధరకు కొన్న విద్యుత్‌ను మార్కెట్‌లో యూనిట్ 50 పైసలకే డిస్కంలు అమ్ముకోవాలి స వస్తోంది. దీనికి తోడు పీఎం సూర్యఘర్ కింద రూఫ్‌టాప్ ప్రాజెక్టుల ద్వారా రాబోయే రెండేళ్ళలో సుమారు 4వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ అందుబాటులోకి వస్తుంది. ఈ దృష్ట్యా పగటి వేళలో అందుబాటులో ఉన్న విద్యుత్‌ను పూర్తిగా వినియోగించు కోలేని పరిస్థితి పీక్ వేళల్లో (ఉదయం 9 నుండి 10 గంటల వరకు సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటల మధ్య) విద్యుత డిమాండ్ సర్దుబాటు కోసం బహిరంగ మార్కెట్‌లో యూనిట్ రూ.10 చొప్పున డిస్కంలు కొంటున్నాయి. దీనివల్ల విద్యుత్ కొనుగోలు వ్యయం పెరుగుతోంది. ఈ దృష్ట్యా పగటి వేళల్లో అదనంగా ఉన్న విద్యుత్‌ను బెస్ ద్వారా నిల్వ చేసి... పీక్ డిమార్ సమయంలో వినియోగించు కోవాలన్నది ప్రభుత్వ ఆలోచన. బెస్‌ల ఏర్పాటుతో పీక్ డిమాండ్ సమయంలో యూనిట్ ూ.6కు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అంచనా వేసారు.గత ఏడాది రియల్‌టైం మార్కెట్‌లో రూ.3 వేల కోట్ల విలువైన విద్యుత్‌ను డిస ్కంలు కొన్నాయి. ఈ ఏడాది ఇప్పటికి బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.1300 కోట్ల వ్యయంతో విద్యుత్‌ను కొన్నాయి. తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వస్తే... ఆ మేరకు కొనుగోలు వ్యయాన్ని ఇంకా తగ్గించుకోవాలన ్నది ఆలోచన. గతంలో రూ.5.12గా ఉన్న యూనిట్ విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని రూ.4.90కి తగ్గించాయి. దీన్ని భవిష్యత్తులో ఇంకా తగ్గించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనికి బెస్ ప్రాజెక్టులు దోహదం చేస్తాయని భావిస్తోంది.





## జువ్వలదిన్నెను పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుతా: మంత్రి నారాయణ

బిట్రగుంట (నెల్లూరు), డిసెంబరు 15 ప్రభాతవార్త: శ్రీపొట్టిశ్రీరాములునెల్లూరు జిల్లా బోగోలు మండలం పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుతున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ చెప్పారు. ఆయన జువ్వలదిన్నె గ్రామంలో స్వర్గీయ పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జువ్వలదిన్నె గ్రామంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్థానిక శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్లా అజీజ్ ,జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జువ్వలదిన్నెను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో గతంలో చర్చించామని నేడు క్షేత్రస్థాయిలో పరిశీలించి మరింత వివరంగా చర్చిస్తామన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా ఏర్పడడానికి తొలి అడుగు వేసి భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడు అయ్యారన్నారు. జువ్వలదిన్నెను ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగువారి ఆత్మగౌరవం కోసం జరిగిందన్నారు. ఇక్కడ ఉన్న విదేశాలలో ఉన్న తెలుగువారు తల ఎత్తుకునే విధంగా చేశారన్నారు. బడుగు, బలహీన వర్గాల వారి సమానత్వం కోసం పాటుపడ్డారన్నారు. స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు మహోన్నతమైన వ్యక్తి అని అందరికీ ఆరాధ్యదాయకమని అన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ అమరజీవి పేరుతో ఆయన నడియాడిన ప్రదేశంలో లైబ్రరీ ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అధికారి వంశీకృష్ణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జువ్వలదిన్నె హార్బర్‌ను మంత్రి నారాయణ స్థానిక శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మరియు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మండల స్థాయి అధికారులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## మహిళా వర్సిటీలో విద్యార్థినులకు వేధింపులు

### ఆరా తీసిన ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్ (బేగంబజార్), డిసెంబరు 15, ప్రభాతవార్త:** చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో విద్యార్థుల వేధింపులపై స్థానిక గోషామహల్ నియోజకవర్గం శాసనసభ్యుడు టి.రాజాసింగ్ ఆరా తీశారు. సోమవారం కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా ఉస్మానియా యూనివర్సిటీలో ప్రిన్సిపల్, అధ్యాపకులను ఎమ్మెల్యే టి.రాజాసింగ్ విద్యార్థులను ఎందుకు వేధిస్తున్నట్లు అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులను మెస్ ఇన్‌చార్జ్ వినోద్‌పైశాఖ పరమైన చర్యలు తీసుకో వాలని రాజా సింగ్ డిమాండ్ చేశారు. విద్యార్థినులపై ఇష్టానుసారంగా వ్యవ హరిస్తే ఊరుకునే ప్రస్తకే లేదన్నారు.అధికారులకు విన్నవించిన్నప్పటికి పట్టిం చుకోక పోవడం మూలంగానే విద్యార్థులు ఆన్‌లైన్ మార్గంలో షీ టిమ్ పోలీ సులను ఆశ్రయిం చాల్సి రావడం పట్ల విద్యాశాఖ అధికారులు ఏమి చేస్తున్నా రని ప్రశ్నిం చారు. ఈ విషయమై అధ్యాపకులతో కూడిన ఒక నిజనిర్ధారణ కమిటి వేసినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మాటా ఇచ్చాడు... నిలబెట్టుకున్నాడు!

విజయవాడ, డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి: పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలోని శ్రీ శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విద్యార్థులకు ఇచ్చిన హామీ తక్షణం నెరవేర్చారు. ఈ నెల 5న పాఠశాలలో జరిగిన మెగా టీచర్స్-పేరెంట్స్ మీటింగ్‌లో విద్యార్థుల కోరిక మేరకు తన సొంత నిధులతో చెప్పిన పది రోజుల లోపే 25 కంప్యూటర్లు దానికి తగిన విధంగా ఫర్నిచర్ గదిని కంప్యూటర్ ల్యాబ్ లాగా సుందరీకరణ చేశారు. అంతేకాకుండా అందుకు అవసరమైన పుస్తకాలతో కూడిన ఆధునిక లైబ్రరీ దానికి తగిన విధంగా ఫర్నిచర్ ఏర్పాటు చేశారు. సోమవారం లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ కృతికాశుక్ల ప్రారంభించి మాట ఇచ్చిన పది రోజుల్లోనే సొంత నిధులతో అమలు చేసి చూపించిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సేవలను కొనియాడారు. విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగు పరిచేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా చూపిన చొరవ ఆదర్శనీయమని అభిప్రాయ పడ్డారు.

### డిప్యూటీ సిఎం పవన్‌పై ప్రశంసలు



### రూ.25 లక్షల సొంత నిధులతో ఏర్పాటు

పవన్ కల్యాణ్ చేసిన ఈ సాయంతో చిలకలూరిపేట విద్యార్థులకు నూతన దిశా నిర్దేశం లభించిందని అన్నారు. మొత్తం రూ. 25 లక్షల సొంత నిధులతో ఇంత విలువైన సదుపాయాలు ఏర్పాటు చేయడం పవన్ కల్యాణ్ సేవా దృక్పథానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలను తెలియజేశారు. కేవలం పది రోజుల లోపే ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు గాను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఎప్పుడూ రుణపడి ఉంటామని విద్యార్థులంతా కొనియాడారు.

**పుస్తకాలతో లైబ్రరీ నింపేశారు:**

పాఠశాలలో పుస్తకాలు అరకొరగా ఉండడాన్ని గమనించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆ రోజు జరిగిన సమావేశంలో లైబ్రరీ నిండుగా పుస్తకాలు, 25 కంప్యూటర్లతో ల్యాబ్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ తొమ్మిది రోజుల్లో కంప్యూటర్లతో అధునాతన స్కిల్ ల్యాబ్ ను ఏర్పాటు చేయించారు. లైబ్రరీని పుస్తకాలతో నింపేశారు. చిన్నారులకు పెద బాలశిక్షతో సహా కాశీమజిలీ కథలు, విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలు, బహుభాషా ప్రావీణ్యాన్ని పెంచే విధంగా స్పోకెన్ ఇంగ్లీష్, హిందీ, తమిళం, కన్నడ, ఒడియా తదితర భాషల పుస్తకాలను అందుబాటులో ఉంచారు. సుమారు రూ.25 లక్షలు వెచ్చించి వీటిని ఏర్పాటు చేయించారు. పాఠశాలల అభివృద్ధిపై దృష్టి: విద్యార్థి దశ నుంచే బాలల్లో నైపుణ్యాన్ని వృద్ధి చేయాలి. పుస్తక పఠనంపై ఆసక్తి పెంచి సృజనాత్మకతను పెంపొందించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రతి సమావేశంలో చెబుతూ ఉంటారు. అందుకు తగిన విధంగా పాఠశాలల్లో సౌకర్యాల ఉండాలని కోరుకుంటారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరించిన రోజు నుంచి తన సొంత నియోజకవర్గం పిఠాపురం వ్యాప్తంగా పాఠశాలల అభివృద్ధిపై సైతం దృష్టి సారించారు. అంతేకాకుండా క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా పాఠశాలల్లో విద్యార్థులకు అందుబాటులో ఉన్న వసతులపై ఆరా తీస్తూ ఉంటారు. రికార్డు స్థాయిలో గ్రామ సభల నిర్వహణ కోసం అన్నమయ్య జిల్లా మైసూరవారిపల్లి సందర్శించినప్పుడు ఆ గ్రామంలో పాఠశాలకు ఆట స్థలం లేదని తెలుసుకుని రూ.65 లక్షల తన సొంత నిధులను వెచ్చించి కొనుగోలు చేసి అందించారు. అంతేకాకుండా మొదటి విడత మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ కోసం కడప మున్సిపల్ స్కూల్ సందర్శన అనంతరం కలెక్టర్ సూచన మేరకు అధునాతన మోడల్ కిచెన్‌ను కూడా ఏర్పాటు చేయించారు.





## బిజెపి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబీన్ బాధ్యతల స్వీకరణ

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీహార్ మంత్రిగా ఉన్న నితిన్ నబీన్ సిన్హా బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలు సైతం హాజరయ్యారు. మధ్యాహ్నం పాట్నా నుంచి ఢిల్లీ చేరుకున్న నితిన్ నబీకి ఢిల్లీ విమానాశ్రయంలో సీఎం రేఖా గుప్తా స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్న నితిన్ నబీ, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ విగ్రహాల వద్ద పుష్పాలు ఉంచి నివాళులర్పించిన అనంతరం నితిన్‌నబీని కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అమిత్ షా స్వయంగా తోడ్కొని వెళ్లి కుర్చీలో కూర్చొబెట్టారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం పుష్పాలు అందించి అభినందనలు తెలిపారు. అంతకుముందు ఆదివారమే బీహార్‌కు చెందిన 45 ఏళ్ల నితిన్ నబీన్ సిన్హాను పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించినట్లు బీజేపీ ప్రకటించింది. ఈ మేరకు పార్లమెంటరీ బోర్డు నిర్ణయించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటించారు. రాష్ట్రాల్లో కాకుండా జాతీయస్థాయిలో ఇలాంటి నియామకం ఇది రెండోసారి. గతంలో నడ్డా కూడా ఇలాంటి పదవిలోకి మొదట వచ్చారు. ప్రస్తుతం జాతీయ అధ్యక్షుడిగా ఆయన పదవీకాలం ఇప్పటికే ముగియగా పొడిగింపులో ఉన్నారు.

రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీహార్ సరిహద్దుల్లోని బెంగాల్ ప్రాంతంలో ప్రభావం చూపే ఉద్దేశంతో ఇప్పుడు సిన్హాను అనూహ్యంగా తెరమీదికి తెచ్చినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. వచ్చే జనవరి 14 తర్వాత సిన్హాను లాంఛనంగా పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకోనున్నట్లు తెలుస్తోంది.

ఏప్రిల్‌లో జరగబోయే పార్టీ జాతీయ మండలి సమావేశం ఆయన ఎన్నికను ధ్రువీకరించనుంది. బీహార్‌లోని కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. ఎన్నికల్లో బీహార్‌లోని బాంకీపుర్ నుంచి ఐదోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రముఖ సినీనటుడు శత్రుఘ్నసిన్హా కుమారుడు లవ్‌సిన్హాపై 84వేల ఓట్ల భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. అంతకుముందు పార్టీ యువమోర్చా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఛత్తీస్‌గఢ్ వ్యవహారాల ఇన్‌చార్జిగా పనిచేసి అక్కడ బీజేపీని అధికారంలోకి తేవడంలో కీలకపాత్ర పోషించారు.

# అనంతలో వైసిపి బైక్ ర్యాలీ సక్సెస్

• కార్యకర్తల్లో ఉత్తేజానిచ్చిన బైక్ ర్యాలీ • ర్యాలీలో రెండు వర్గాల మధ్య గొడవ • పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం





అనంతపురం, డిసెంబరు 15 ప్రభాతవార్త బ్యూరో: ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు ధారాదత్తం చేస్తున్న చంద్రబాబు సర్కారుకు వ్యతిరేకంగా రాష్ట్రం లో అన్ని జిల్లాల్లో చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్రమైన అనంతపురంలో సోమవారం చేపట్టిన బైక్ ర్యాలీకి అనూహ్య స్పందన లభించింది. రాయదుర్గం వైసీపీ సమన్వయ కర్త మెట్టు గోవింద్ రెడ్డి మినహా అన్ని నియోజక వర్గాల సమన్వయకర్తలు హాజరయ్యారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి క్రియాశీలక కార్యకర్తలు, నాయకులు హాజరు కావడంతో బైక్ ర్యాలీ వైసీపీ అభిమానులు ఉత్తేజపరిచింది. వేలాది బైక్‌లతో అనంతపురం నగరంలో ర్యాలీ నిర్వహించారు. అయితే బైక్ ర్యాలీలో రెండు వర్గాల మధ్య చిన్నపాటి గొడవ చోటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. అనంతపురం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డి, వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా నేత అయిన కార్పొరేటర్ సాకే చంద్ర వర్గాల గొడవ జరిగినట్లు సమాచారం. పోలీసులు స్పందించడంతో గొడవ సద్దుమణిగిపోయింది. కాగా వైఎస్‌ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ.. ఫ్లై ఓవర్, టవర్‌క్లాక్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీదుగా బుక్కరాయ సముద్రం వరకు కొనసాగింది. వైఎస్‌ఆర్‌సీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు వై.శివరామిరెడ్డి, మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, నియోజకవర్గాల సమన్వయ కర్తలు సాకే శైలజనాథ్, తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, గుంతకల్లు సమన్వయ కర్త వై.వెంకట్రామిరెడ్డి తనయ నైరుతిరెడ్డి, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రహదారి పొడవునా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ హోరెత్తించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన 4,55,840 సంతకాల ప్రతులు ఉంచిన ప్రత్యేక వాహనాన్ని జెండా ఊపి తాడేపల్లిలోకి పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా నేతలు, సమన్వయకర్తలు మాట్లాడుతూ వైసీపీ హయాంలోనే 7 కాలేజీలు పూర్తి చేశామని, మిగిలిన కళాశాలల నిర్మాణాలు సైతం 30 శాతం నుంచి 70శాతం వరకు పూర్తయ్యాయని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అహుడ మాజీ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, వైసిపి జిల్లా నేతలు నార్పల సత్యనారాయణ రెడ్డి, నదీమ్, ఉపేందర్ రెడ్డి, కె.వి. రమణ, తరిమల గోకుల్‌నాథ్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, ముంబై రమేష్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీభవానీ దీక్షల పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

# దుర్గమ్మ నినాదాలతో మార్మోగుతున్న బెజవాడ

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 15 ప్రభాతవార్త: ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అత్యంత వైభవంగా జరుగుతున్న భవానీ దీక్షల విరమణ కార్యక్రమాలు చివరి రోజు సోమవారం పూర్ణాహుతితో దిగ్విజయంగా ముగిశాయి. శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలతో కృష్ణమ్మ ఒడిలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. దేవస్థానం స్థానాచార్యులు శివ ప్రసాద్, ప్రధాన అర్చకులు దుర్గా ప్రసాద్ మరియు ఇతర వైదిక కమిటీ సభ్యుల పర్యవేక్షణలో పాత యాగశాలలో ఉప ప్రధాన అర్చకులు, ముఖ్య అర్చకులు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఈవో వి.కె. సీనా నాయక్ (స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్), ముఖ్య పండుగ అధికారి మూర్తి (ఈవో, ద్వారకా తిరుమల), ట్రస్ట్ బోర్డు సభ్యులు మరియు దుర్గమ్మ దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. పూర్ణాహుతి అనంతరం పండితులు, అర్చకులు భక్తులకు, అధికారులకు వేద ఆశీర్వచనం అందించారు.

### భవాని దీక్షల గణాంకాలు

11వ తేదీ నుండి భక్తుల సంఖ్య 5,15,000, లడ్డు ప్రసాదం పంపిణీ 21.20 లక్షలు, అన్నప్రసాదం స్వీకరించిన భక్తులు 2,03,645, కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించిన భక్తులు 51,435 అని ఇఒ తెలిపారు.

### పక్కా ప్రణాళికతోనే భవాని దీక్షలు విజయవంతం: కలెక్టర్



భవాని దీక్షలు 2025 అత్యంత సంతృప్తికరమైన వాతా వరణంలో, భక్తుల నుంచి విశేష స్పందనతో విజయవంతంగా ముగిశాయని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ షా తెలిపారు. సోమవారం ఇంద్రకీలాద్రిపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, భక్తుల సౌక ర్యార్థం జిల్లా యంత్రాంగం పక్కా ప్రణాళికతో చేసిన ఏర్పాట్లు సత్ఫలితాలనిచ్చాయనిచ్చాయన్నారు. అన్ని శాఖల సమన్వయంతో రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, మున్సిపల్ సహా ప్రతి శాఖాధికారులు, సిబ్బంది పండుగ విజయవంతానికి పగలు, రాత్రి అనకుండా కృషి చేశారని కొనియాడారు. భవాని భక్తుల కోసం చేసిన ప్రత్యేక ఏర్పాట్లు మంగళవారం కూడా కొనసాగుతాయని, బుధవారం నుండి దేవస్థానం యథావిధిగా పనిచేస్తుందన్నారు. ప్రెస్‌మీట్ అనంతరం, కలెక్టర్, అధికారులు, దేవస్థానం పాలకమండలి చైర్మన్ అండ్ సభ్యులు క్యూలైన్లు, ఘాట్‌లను స్వయంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

# రవీంద్రభారతిలో 'గానగంధర్వు'ని విగ్రహావిష్కరణ



**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 15, ప్రభాతవార్త :** తెలుగు సినీసంగీతానికి స్వర్ణయుగం తీసుకొచ్చిన విశ్వవిఖ్యాత గానగంధర్వులు ఘంటసాల వెంకటేశ్వరరావు, ఎస్.పి.బాల సుబ్రహ్మణ్యం తెలుగు పాటను సుసంపన్నం చేశారని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. కళాత్మకు, సంగీతా భిమానుల చిరస్థాయి ప్రేమకు బాలసుబ్రహ్మణ్యం విగ్రహం నిత్యచిహ్నమని వెంకయ్యనాయుడు నొక్కివక్కాణించారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, ది మ్యూజిక్ గ్రూప్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వ విఖ్యాత గానగంధర్వుడు పద్మవిభూషణ్ డా. ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం నిలువెత్తు కాంస్య విగ్రహా విష్కరణ సోమవారం సాయంత్రం రవీంద్రభారతి ప్రాంగణంలో కన్నులపండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకయ్యానాయుడు, మాజీ గవర్నరు బండారు దత్తాత్రేయ, తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు, బిజెపి రాష్ట్రాధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, మల్లు ప్రసాద్, బాల సుబ్రహ్మణం సతీమణి సావిత్రి, కుమార్తె ఎస్పీ పల్లవి, చెల్లులు ఎస్పీ శైలజ, శుభలేఖ సుధాకర్, ఎస్పీ పార్వతి, ఎస్పీ వసంత, శాంతా బయోటెక్నిక్స్ అధినేత డా. కె.ఐ. వర ప్రసాద రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి ఆవిష్క రించి ప్రసంగించారు. తెలుగువారిని, భాషను గౌరవించు కోవాలని, టిజి, ఎపి, ఎస్పీ అని సంక్షిప్తంగా కాకుండా చక్కగా నిండుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, బాలసుబ్రహ్మణ్యం అని పూర్తిగా పిలవడం అలవాటు చేసుకోవాలని సూచిం చారు. భాష, ప్రాంతాలకు అతీతుడైన బాల సుబ్ర హ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో ఆయన స్థాపించిన ఘంటసాల విగ్రహం పక్కనే వారి విగ్రహం పెట్టడం సముచితంగా ఉందన్నారు.




# పాడేరులో వైసిపి ప్రజా ఉద్యమం ర్యాలీ

- ప్రభుత్వ మెడికల్ కాలేజీలు కూటమి ప్రభుత్వం పీపీపీ నిర్ణయం వెనక్కి తీసుకోవాలి
- పాడేరు శాసన సభ్యులు, జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

**పాడేరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పాడేరు శాసన సభ్యులు, అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం ర్యాలీ సోమవారం నిర్వహించారు. పాడేరు పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాలను పట్టుకొని పార్టీ శ్రేణులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేసుకుంటూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి సినిమాల రోడ్డు.. అంబేద్కర్ జంక్షన్, మమెయిన్ రోడ్డు మీదుగా విఆర్ ఫంక్షన్ హాలు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అల్లూరి జిల్లా పాడేరు, అరకు నియోజకవర్గాల నుంచి లక్ష మూడువేల మంది స్వచ్ఛందంగా చేసిన పత్రాలను జిల్లా కేంద్రాల నుండి తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి తీసుకు వేళ్ల నున్న ప్రజా ఉద్యమ రథాన్ని జెండా ఊపి పాడేరు శాసన సభ్యులు






అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు, అరకు శాసన సభ్యులు రేగం మత్యలింగం, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర,పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షు రాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, మాజీ శాసన సభ్యులు చెట్టి పాల్గుణ, పలువురు నాయకులు పాల్గొని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో పాడేరు, అరకు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న వైసీపీ జెడ్పీటీసీలు ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్య కర్తలు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేగ నియంత్రణను ప్రతీ వాహనదారులు పాటించాలి: ఎస్.ఐ.చినబాబు

**రాజవొమ్మంగి, డిసెంబరు 15, ప్రభాతవార్త**



వేగ నియంత్రణను ప్రతి వాహనదారుడు పాటించాలని జడ్డంగి ఎస్. ఐ చినబాబు వాహనదారులకు సూచించారు. సోమవారం జడ్డంగి గ్రామ (516 ఈ) జాతీయ రహదారి మూడు రోడ్ల జంక్షన్ వద్ద వాహన తనిఖీలను పోలీసులు నిర్వహించారు. వాహన వినియోగ దారులకు ఎస్. ఐ చినబాబు పలు సూచనలను చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పకుండా ధరించాలన్నారు. ఆటో, ప్రయాణ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. ప్రయాణ సమయంలో రికార్డులు వెంట ఉంచాలన్నారు. రికార్డులు లేని వాహనదారులకు జరిమానా వేయడం జరిగింది. ఈతనిఖీల్లో ఎస్. ఐ చినబాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, ఎ. పి. ఎస్. పి.సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.10 లక్షల జడ్పీ నిధులతో మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గిరిజన భవన్, అంబేద్కర్ పార్కు వద్ద రూ. 10లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి. సుభద్ర సోమవారం శంకుస్థాపన చేసారు. గిరిజన భవన్ వద్ద రూ. 5లక్షలు, అంబేద్కర్ పార్కు వద్ద మరొక రూ. 5 లక్షలతో ఈ పనులు చేస్తున్నట్టు సుభద్ర తెలిపారు. తాను పదవీ భాద్యతలు చేపట్టిన దగ్గర నుంచి గ్రామాల్లోకి మౌలిక వసుతుల కల్పనకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. అది తాగునీరైనా రోడ్లైనా డ్రైనేజీ నిర్మాణమైన పల్లెల్లో మౌలిక వసతులు కల్పనకు అత్యధిక నిధులను ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు గిరిజనుల ఆకాంక్షలు, వారి హక్కులు, వారి స్వేచ్ఛను కాపాడుకునేందుకు ఆదివాసీల కోరిక మేరకు గిరిజన భవన్ నిర్మాణం జరుగుతుందన్నారు. అందరికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలానే ఉద్దేశం అంబేద్కర్ పార్కు నిర్మాణం చేపట్టామన్నారు. ఇక్కడకు వచ్చే వారి అవసరాల మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 10లక్షలు మంజూరు చేశామని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేశామని చెప్పారు. ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా ఆ కార్యక్రమాలు ఉంటాయని కూడా ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గిరిజన ఉద్యోగులు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు:300 మందికి దుస్తులు పంపిణీ

**అరకు రూరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



అరకులోయ మండలం, మాడగడ పంచాయతీ, దళపతిగుడ గ్రామంలో సోమవారం విశాఖపట్నం కు చెందిన వెల్ఫర్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ మల్ల అనూష ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. దీనిలో భాగంగా దళ పతి కూడా గ్రామంలో 300 మందికి వస్త్రాలు పంపిణీ చేసి తమ వితరణను చాటుకున్నారు. అలాగే వేడుక సందర్భంగా గ్రామస్తులకు విందు ను కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ బృందం, గ్రామస్తులు అనంతగిరి తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర పాల్గొన్నారు. కాగా గత ఏడాది కూడా అరకులోయ మండలంలో ఇదే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దళపతి గుడ గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా వేడుక సందర్భంగా గ్రామంలో మెజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామస్తులను ఉత్సాహపరిచారు. అంతకు ముందు దళపతి కూడా గ్రామాన్ని సందర్శించిన డైరెక్టర్ అనూష కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అనూష మాట్లాడుతూ గిరిజన ప్రాంతమంటే తనకు ఎంతో అభిమానం అని, అపరిమితమైన ప్రేమని, ఈ కారణంగానే ప్రతి సంవత్సరం గిరిజన ప్రాంతంలో సుమారు 600 మందికి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటామని తెలిపారు. భవిష్యత్తులో కూడా గిరిజన గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ముఖ్యంగా దళపతి గుడ గ్రామంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తామని తెలియజేశారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: కిల్లో సాయిరాం

**డుంబ్రిగూడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



గిరిజన గ్రామాల సమస్యల పరిష్కారంతో పాటు, హక్కులు చట్టాల పరిరక్షణకై ఎస్టీ కమిషన్ కట్టుబడి ఉందని రాష్ట్రఎస్టీ కమిషన్ సభ్యులు కిల్లో సాయిరాం స్పష్టం చేశారు. డుంబ్రిగూడ మండలం కోర్రాయి గ్రామంలో సోమవారం ఆయన సందర్శించారు. ఆ పంచాయితీ సర్పంచ్ పూజారి కోములు ఆహ్వానం మేరకు ఆ గ్రామంలో సందర్శించిన ఆయనకు గ్రామ ప్రజలు ఆత్మీయంగా స్వాగతించి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలో నెలకొన్న సమస్యలపై రహదారి బీ.టి. రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ లేమి, తాగునీటి కొరత విద్యుత్, శాశ్వత బ్రిడ్జి వంటి సమస్యలను పరిష్కరించాలని ఎస్టీ కమిషన్ సభ్యుని దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, గిరిపుత్రుల గ్రామాల అభివృద్ధి పట్ల ట్రైబల్ కమిషన్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. కార్యక్రమంలో అరకు లోయ టీడీపీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వంతలపూర్ణ, లక్ష్మీపతి, మోహన్‌దాస్ పాల్గొన్నారు.

## డౌనూరు ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎటిడబ్ల్యుఓ క్రాంతికుమార్

**కొయ్యూరు డిసెంబర్ 15 ప్రభాతవార్త**



మండలంలోని డౌనూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సోమవారం ఏటిడబ్ల్యూఓ క్రాంతి కుమార్ సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు మిడిలైన్ టెస్ట్ నిర్వహించి, పదో తరగతి వందరోజుల యాక్షన్ ప్లాన్ ను సమీక్షించారు. అటుపై విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాల పరిస్థితులను ఆరా తీశారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, తాగునీరు పై ప్రత్యేక దృష్టి సారించాలని, పాఠశాలలోని పరిసరాలన్నీ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, హెచ్ డబ్ల్యు ఓ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంధన పొదుపు వారోత్సవాలను ప్రారంభించిన కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



ఇంధన పొదుపు వారోత్సవాలు సందర్భంగా అల్లూరు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ కలక్టరేట్‌లో జెండా ఊపి వారోత్సవాలను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ స్టార్ రేటింగ్ ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలు మాత్రమే వాడాలి. అంతేకాకుండా ఎలక్ట్రికల్ పరికరాలు అయినా బల్బులు, ఫ్యాన్లు, టీవీలు ఫ్రిజ్లు, ఏసీలు అవసరం ఉన్నప్పుడు మాత్రమే వినియోగించాలనీ కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఇంధనం పొదుపు గురించి వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలని విద్యుత్ సిబ్బందికి కలెక్టర్ తెలియజేసారు. కలెక్టర్ కార్యాలయం నుండి ప్రారంభం అయిన ఈ ర్యాలీ సినిమాలు సెంటర్ మీదుగా అంబేద్కర్ జంక్షన్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ జీఎస్. ప్రసాద్, ఈఈ/టెక్ ఎల్ .సిహెచ్. పాత్రుడు, పాడేరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్.వేణుగోపాల్, సర్కిల్ ఆఫీస్ కమర్షియల్ ఏడీఈ డి. భాస్కరరావు, సర్కిల్ ఆఫీస్ ఏఓ స్యమాలరావు, పీ.ఓ కిరణ్ కుమార్, అపరేసన్, ఏడీఈ పాడేరు ప్రసాద్, చింతపల్లి ఏడీఈ రాంబాబు, అరకు ఏడీఈ.శ్రీనివాస్, సర్కిల్, డివిజన్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాఫీ కొనుగోలు లక్ష్యంపై స్పష్టమైన ఆదేశాలు

- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఛైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ చింతపల్లి మండలంలో సోమవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఛైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జిసిసి సంస్థకు చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. గిరిజన రైతుల శ్రేయస్సే లక్ష్యంగా కాఫీ కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు ఛైర్మన్ సూచించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీసీసీ కాఫీ కొనుగోలు ధరలను ప్రకటిస్తూ, ఇవి గిరిజన కుటుంబాలకు పెద్ద ఊరటనిచ్చే నిర్ణయమని అయన అన్నారు. అలాగే మధ్యవర్తుల దోపిడీని పూర్తిగా అరికట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఛైర్మన్ స్పష్టం చేశారు. 2025-26 జీసీసీ కాఫీ కొనుగోలు ధరలు: అరబికా పార్చ్‌మెంట్ -..450/ కిలోకు అరబికా చెర్రీ -..270/ కిలోకు రోబస్టా చెర్రీ -..170/ కిలోకు అదే విధంగా కాఫీ 1175 మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యంగా పనిచేయాలని, లక్ష్యసాధనలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని జిసిసి అధికారులను శ్రావణ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, జీసీసీ హెడ్ ఆఫీస్ అధికారి శ్రీనివాస్, చింతపల్లి డివిజన్ మేనేజర్ డి. సింహాచలం, జీసీసీ మేనేజర్ సుగుణదం, టీడీపీ సీనియర్ నాయకులు పాండురంగ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో తీరుపై ఆగ్రహించిన సచివాలయ సిబ్బంది

**డుంబ్రిగూడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

విధి నిర్వహణలో సచివాలయ సిబ్బందిపై స్థానిక ఎంపీడీవో ప్రేమ సాగర్ తీరుపై మండలంలోని సచివాలయ సిబ్బంది ఆగ్రహించి స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా ఆ శిబిరంలో మండలంలోని 18 పంచాయితీల సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అక్కడ విధులు నిర్వహించిన సచివాలయ సిబ్బందిపై స్థానిక ఎంపీడీవో ప్రేమ్ సాగర్ ఆగ్రహించి దురుసుగా ప్రవర్తించినట్లు సమాచారం. దీంతో విధులు సక్రమంగా నిర్వహించిన ఎంపీడీవో తమపై దురుసుగా ప్రవర్తించడం సరికాదని, తక్షణమే తన వైఖరి మార్చుకొని సచివాలయ సిబ్బందికి క్షమాపణ చెప్పాలంటూ ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించగా కొంతమంది మండలస్థాయి అధికారులు వారిని నచ్చజెప్పడంతో శాంతించినట్లుగా తెలుస్తుంది.ఓ మండల అభివృద్ధి అధికారి మండల అభివృద్ధికి పాటుపడుతున్న సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని పని చేయించుకోవాలి తప్ప విధినిర్వహణలో ఉన్న సిబ్బందికి దురుసుగా వ్యవహరించి అవమానించడం సరికాదని సచివాలయం సిబ్బంది ఆవేదన వ్యక్తంచేసినట్లు తెలుస్తుంది.

## మర్రిపాలెం డిగ్రీ కళాశాలలో పొట్టి శ్రీరాములు స్మారక కార్యక్రమం

**కొయ్యూరు డిసెంబర్ 15 ప్రభాతవార్త**



భాషారాష్ట్రాల ఆవిర్భావానికి మార్గదర్శకుడైన అమరవీరుడు పొట్టి శ్రీరాములు స్మారకార్థంగా మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ డా. కె. సుధా ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి చరిత్ర విభాగ అధ్యాపకురాలు జె. భువనేశ్వరి దేవి సమన్వయ కర్తగా వ్యవహరించారు, ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మహానీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజకీయ శాస్త్ర విభాగ అధ్యాపకులు ఎస్. వెంకట రమణ మాట్లాడుతూపొట్టి శ్రీరాములు చేపట్టిన నిరాహార దీక్ష భారత రాజకీయ చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచిందన్నారు. ఆయన త్యాగం వల్లే భాషా రాష్ట్రాల ఏర్పాటు సాధ్యమైందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో శాంతియుత ఉద్యమాల ప్రాధాన్యతను యువత అవగాహన చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులకు పాల్గొని విజయవంతం చేశారు

## అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- మినీ అంగన్వాడి కేంద్రాల స్థాయిలు పెంచిన ప్రభుత్వం

**రంపచోడవరం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



అంగన్వాడీ కేంద్రాల్లో అందించే సేవలను మరింత పటిష్ఠంగా అమలుచేసే విధంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని రంపచోడవరం ఎమ్మెల్యే,రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి ఛైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. రంపచోడవరం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ సమావేశ మందిరంలో సోమవారం అంగన్వాడీ కార్యకర్తలకు చరవాణి లు పంపిణీ కార్యక్రమం ఐటిడిఎ పథక నిర్వహణ అధికారి బచ్చు స్మరణరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో అందించే సేవలను కూటమి ప్రభుత్వం పటిష్ఠంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు సౌలభ్యం రీత్యా వారికి అందించే ఆహారం, పూర్వ ప్రాథమిక విద్య విధానాలు సులభంగా అందించేందుకు విస్తృత స్థాయిలో కార్యకర్త లకు మరింత నైపుణ్యం కల్పిస్తుందన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో చింతూరు డివిజన్ లోని 93 మినీ అంగన్వాడీ కేంద్రాలను అంగన్వాడీ కేంద్రాలుగా, రంపచోడవరం డివిజన్ లోని 91 మినీ అంగన్వాడీ కేంద్రాలను అంగన్వాడీ కేంద్రాలుగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు మంజూరు చేసిన్నట్లు తెలిపారు. కార్యకర్తల కొరకు కేంద్రాల్లో అందించే సేవలపై ప్రతీ రోజు సంబధిత ఉన్నత అధికారులకు అంతర్జాలంలో అందించే విధంగా చింతూరు డివిజన్ లోని 432మంది కార్యకర్తలకు,రంపచోడవరం డివిజన్‌లోని 582మంది కార్యకర్తలకు శాంసంగ్ 5జిచర వాణీలు అందజేశారు.కార్యక్రమంలోసిడిపిఓలు కె.ఉమ,సుజాత,పి క్రాంతికుమారి,సుచరిత ఆదిలక్ష్మి,శాంతి పాల్గొన్నారు.

## అమలు కాని ఉపాధిహామీ ఐదు నెలలుగా ఆకలి ఆర్తనాదం

**రాజవొమ్మంగి, డిసెంబరు 15, ప్రభాతవార్త**



ఉపాధిహామీలో పని చేస్తున్న వారికి ఐదు నెలలుగా పని చేసిన కూలి వేతనాలు చెల్లించటం లేదు. సొమ్ములు అందక వారి ఆకలి ఆర్తనాదం అరణ్య రోదనగా మిగిలింది. పని చేస్తే గాని పూట గడవని కుటుంబాలు కోకొల్లలు. వలసలు నివారణకు ప్రవేశ పెట్టిన ఉపాధి హామీ పథకంలో సొమ్ములు అందక బ్రతుకు దెరువుకు వలస బాట పట్టాల్సిన పరిస్థితి కళ్లేదుట కన్పిస్తోంది. గ్రామాల్లో వరికోతలకు నూర్పిడి యంత్రాలు రావడంతో రైతులు ఆపద్దతికి మొగ్గు చూపుతున్నారు. గ్రామాల్లో రహదారులు, ఇళ్ళు నిర్మాణ పనులు, ఏ ఒక్క పని కనుచూపు మేరలో కన్పించడం లేదు. జూలై నెల నుండి ఇప్పటి వరకూ రాజవొమ్మంగి మండలంలో ఉపాధి హామీ పథకంలో ఐదు నెలలుగా పని చేసినందుకు సొమ్ములు నేటికీ అందలేదు.ఈ విషయంపై ఏ.పి.ఓ శ్రీనివాస్‌ను ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా 6 వేల మందికి రూ. 1 కోటి 41 లక్షలు రావాల్సి ఉందన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**ఏటపాక, డిసెంబర్ 14, ప్రభాతవార్త**

మండల పరిధిలోని 33/11 కే.వి బుట్టాయి గూడెం సబ్ స్టేషన్ నందు గల ఒక పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తు చేయుట నిమిత్తం 11 కే .వి.తోటపల్లి ఫీడర్ కు సంబందించిన వ్యవసాయ రైతులకు మూడు గంటల సరఫరా ఉదయం ఐదు గంటలు నుంచి తొమ్మిది గంటలు వరకు అలాగే సాయంత్రం నాలుగు గంటలు నుంచి 6 గంటలు వరకు అలాగే 11 కే. వి.వెంకట రెడ్డిపేట 11 కేవి.లక్ష్మీపురం ఫీడర్ కు సంబందించిన రైతులకు ఉదయం తొమ్మిది గంటలు నుంచి సాయంత్రం 4గంటలు వరకు మూడు గంటల సరఫరా ఇవ్వబడునని ఇ .ఇ .బి వెంకట రమణ ఓ ప్రకటనలో తెలిపారు.

## కార్మిక హక్కులు రక్షణకై ఉద్యమించాలి సిఐటియు పిలుపు

**అరకులోయ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు, చట్టాలు రక్షణకై పెద్ద ఎత్తున ఉద్యమించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఈ మేరకు సోమవారం అరకులోయ కేంద్రం లో సిఐటియు పథకావిష్కరణ చేశారు. విశాఖపట్నంలో జరిగే సి ఐటియు 18వ అఖిల భారత మహాసభలు సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వాడ వాడలా జెండా ఆవిష్కరణ పిలుపు మేరకు మండలంలో పద్మాపురం, గిరిజన మ్యూజియం, జిసిసి సోప్ యూనిట్, ఇతర చోట్ల జెండావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై పెద్ద ఎత్తున ఉద్యమించాలని, అందుకు కేంద్రం తీర్పు నిరసనగా డిసెంబరు 31 నుండి జనవరి 4న వరకు జరిగే మహాసభలో చర్చించి ఉద్యమ ప్రణాళికలు రూపొందిస్తారని తెలిపారు. లేబర్ కోడ్స్ రద్దు కై కార్మిక వర్గం రైతు ఉద్యమం స్ఫూర్తితో ఉద్యమించాలని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎనిమిది గంటలు పని దినాన్ని 12 గంటలు పెంచుతూ క్యాబినెట్ నిర్ణయం చేసిందని, వేతనాలు పెంచమంటే పెంచలేని ప్రభుత్వాలు కార్మిక వర్గంపై పనిఒత్తిడిని పెంచి పెట్టుబడుదారులకి లాభాలు తెస్తున్నారని అన్నారు. ఇటువంటి పాలకుల్ని భవిష్యత్తులో అధికారుల నుండి దూరం చేయాలని తెలిపారు. జనవరి 4న విశాఖపట్నం భారీ ర్యాలీ బహిరంగ సభ కు కార్మిక వర్గం తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీను, ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాజు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మగ్గన్న, సీతారం, జగ్గారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఇ.కె.వై.సి అప్డేట్ చేయండి: ఎంపిడిఓ

**రాజవొమ్మంగి, డిసెంబరు 15, ప్రభాతవార్త**



చిన్నారులు, సిటీజన్ ల ఇ. కె. వై. సి అప్డేట్ పూర్తి చేయాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్ర భవనాలకు చిన్న మరమ్మతులు ఉంటే 15 ఫైనాన్స్ నిధులతో చేయడానికి ప్రతిపాదనలను తయారు చేయాలన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో రైతులకు అవసరమగు ఉపాధి హామీ పనులను గుర్తించాలని ఏ. పి. ఓ శ్రీనివాస్ అన్నారు. నిరుద్యోగ యూత్ క్లబ్ ఏర్పాటుకు జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఉపాధి హామీ ఏ. పి. ఓ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శులు శ్యామ్, శ్రీనివాస్, సంధ్యారాణి, శివ, విజయలక్ష్మి, శిరీష, బాలురెడ్డి పాల్గొన్నారు.

## సర వేగంగా ఎల్లవరం రోడ్డు నిర్మాణపనులు

- పరిశీలించిన జనసేన నేత కూడా మధుకుమార్

**గూడెం కొత్తవీధి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



మండలంలోని వంచుల పంచాయితీ ఎల్లవరం, కట్టువీధి గ్రామాల ప్రజల సౌకర్యం కోసం చేపడుతున్న తారు రోడ్డు నిర్మాణ పనులు సరా వేగంగా జరుగుతున్నాయి. మారుమూల గ్రామాల్లో ప్రజల కష్టాలు తీరానున్నాయని జనసేన పార్టీ వంచుల పంచాయితీ కమిటీ అధ్యక్షులు కూడా మధు కుమార్ అన్నారు.ఈ సందర్భంగా రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాంగి చిట్టిబాబు, వెంకట్రావు రోడ్ కాంట్రాక్ట్ సూపర్వైజర పాంగిరాము, పాంగి లక్ష్మణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**డుంబ్రిగుడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**




సమాజంలో రక్తదానంతో పది మందికి ప్రాణధారంగా నిలవడానికి దోహదపడుతుందని తహసీల్దార్ త్రివేణి అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా బ్రాంచి ఆధ్వర్యాన జిల్లా కలెక్టర్ దినేష్కుమార్ ఆదేశాల మేరకు మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం రక్తదాన శిబిరం జరిగింది. రక్తదాన శిబిరాన్ని అధికార యంత్రాంగంతోపాటు ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. గిరిజన ప్రజల భాగస్వామ్యం, యువతి యువకులు రక్తదానాన్నించి పది మందికి స్ఫూర్తిగా నివాలని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ గంగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగరాజు అన్నారు. శిబిరంలో పది యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ టి డబ్ల్యూ ఓ వెంకటరమణ,రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి సూర్యరావు, ఎంపీడీవో ప్రేమ్సాగర్, డాక్టర్ నాగవేంద్ర, కార్యవర్గ సభ్యుడు ప్రసాద్నాయుడు, రాష్ట్ర కనీస సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, టీఎన్ఐయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

**హుకుంపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని క్రీస్తు ప్రేమ సువార్తిక సహవాసము (సీఎల్ఈఎఫ్) చర్చిలో క్రిస్మస్ వేడుకలు సోమవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సీఎల్ఈఎఫ్ చర్చి వ్యవస్థాపకులు పాస్టర్ కె. నెహెమ్యా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు విశ్వాసుల హృదయాల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, వైజాగ్ నుంచి విచ్చేసిన రెవరెండ్ వై. ఎలీషారాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి తీపిని పంచుకొని పరస్పరం క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. చర్చ్ ప్రాంగణం అంతా కీర్తనలు, ప్రార్థనలు, ఆనందోత్సాహాలతో మార్మోగింది. అనంతరం రెవరెండ్ ఎలీషారాజు దేవుని వర్తమానం అందిస్తూ మాట్లాడుతూ క్రిస్మస్ అనేది కేవలం పండుగ మాత్రమే కాదని, క్రీస్తును పోలి జీవించడమే నిజమైన క్రిస్మస్ అని అన్నారు. యేసు క్రీస్తు ప్రేమ, క్షమ, త్యాగం, దయలకు ప్రతీక అని వివరించారు. సమాజంలో ఉన్న ద్వేషాలు, విభేదాలను విడిచిపెట్టి శాంతి, సౌభ్రాతృత్వంతో జీవించాలన్నారు. పేదలు, బాధితులు, ఒంటరిగా ఉన్నవారికి అండగా నిలవడమే క్రీస్తు జన్మ సందేశమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ కె. నెహెమ్యా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్మస్ పండుగను సంఘ మందిరంలో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని తెలిపారు. ఈ సంవత్సరం కూడా ముందుగానే క్రిస్మస్ వేడుకలను ప్రారంభించామని, క్రీస్తు ప్రేమను సమాజమంతా పంచాలనే లక్ష్యంతో కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. సుమారు 300 మందికి పైగా విశ్వాసులు, గ్రామస్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు లకే. చిట్టమ్మ, తాటికొండ పౌలు, ఐ. జోసెఫ్ రాజు, వివిధ చర్చిల పాస్టర్లు, విశ్వాసులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకల ముగింపులో దేశానికి శాంతి, ప్రజలకు సమృద్ధి, కుటుంబాలకు ఐక్యత కలగాలని ప్రార్థనలు నిర్వహించగా, క్రీస్తు ప్రేమ సందేశాన్ని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని పిలుపునిస్తూ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.